ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 220 పేజీలు : 10+4 వెల : 6.50

అయిదు సీట్లివ్వండి: కాంగ్రెస్‌తో సిపిఐ చర్చలు 2లో
చంద్రునిపై ఎకరం స్థలం రూ.10 వేలు 5లో




## నేడు రానున్న బైడెన్, సునాక్, ట్రూడో, హసీనా

### జి-20 దేశాధినేతల కోసం కనీవినీ ఎరుగని ఏర్పాట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** జి20 సమావేశాలకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఢిల్లీలో ఈ సమావేశాలను ఈ నెల 9, 10 తేదీల్లో జరగనున్నాయి. జి20 సమ్మిట్ కోసం కనీవినీ ఎరుగని ఏర్పాట్లు జరుగుతున్నాయి. జి20 దేశాధినేతలకు, వారి సిబ్బందికి పలు చోట్ల ≫2

# ఊరిస్తున్న 'సీట్లు'!



గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'భారత్ జోడో' యాత్రలో పిసిసి చీఫ్ రేవంత్, ఠాక్రే, విహెచ్, జగ్గారెడ్డి తదితరులు -7లో

### కాంగ్రెస్ జాబితాపై నెలాఖరు దాకా సస్పెన్స్

### 35 చోట్ల ఒక్కొక్క పేరుకే ప్రాధాన్యత!

### ఇంకా పరిశీలనలోనే 83 సెగ్మెంట్లు

**హైదరాబాద్, సెప్టెంబర్7 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అభ్యర్థుల తొలిజాబితాపై సెప్టెంబర్ చివరి వరకు స్పష్టత వచ్చే అవకాశం వుంది. ఈనెల 16,17 తేదిల్లో జరిగే సిడబ్ల్యుసి సమావేశంలో ఇతర పార్టీల నుంచి వచ్చే బలమైన నాయకుల కోసం కూడా జాబితా విషయంలో అదిష్ఠానం తాత్సారం చేస్తున్నట్లు తెలిసింది. స్క్రీనింగ్ కమిటి బుధవారం వరకు అభ్యర్థుల ఎంపిక కోసం పిఈసి,జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రులు, ఎంపిలు ఇతర అనుబంధ సంస్థల నాయకులతో సమావేశమై వారి అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకొంది. స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ మురళీధరన్ ఓపికగా అందరి అభిప్రాయం తీసుకొని హైకమాండ్‌కు నివేదించేందుకు ఢిల్లీకి వెళ్ళిపోయారు. తెలంగాణలోని 119 ≫2

17న తుక్కుగూడలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ 7లో



గురువారం జకార్తాలో జరిగిన 'ఆసియాన్-ఇండియా' సదస్సులో దేశాధినేతలతో ప్రధాని మోదీ

## ఇది ఆసియా శకం

### ఆసియాన్-ఇండియా సదస్సులో ప్రధాని నరేంద్రమోడీ

### పరస్పర సహకారానికి పన్నెండు సూత్రాలు

**జకార్తా, సెప్టెంబరు 7:** ఈ శతాబ్దం ఆసియా శకమని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. నియమాల ఆధారిత కొవిడ్ అనంతర ప్రపంచ క్రమాన్ని నిర్మించాలని పిలుపునిస్తూ స్వేచ్ఛాయుత ఇండో , పసిఫిక్ పురోగతి, గ్లోబల్ సౌత్ గొంతుకను పెంచడం అందరి ఉమ్మడి ప్రయోజనాల కోసమేనని వ్యాఖ్యానించారు. ఇండోనేషియా రాజధాని జకార్తాలో నిర్వహించిన ఆసియాన్, భారత్ సదస్సుతోపాటు తూర్పు ఆసియా సదస్సులో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు. ఆసియాన్ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నందున 10 దేశాల ఆసియాన్ కూటమిని వృద్ధికి కేంద్రంగా అభివర్ణించారు. భారత్ ఇండో పసిఫిక్ ఇనిషియేటివ్‌లో ఆసియాన్ ప్రముఖ స్థానాన్ని కలిగి ఉందన్నారు. భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీకి మూల స్తంభంగా పేర్కొన్నారు. ఆసియాన్ కేంద్రీయతకు, ఇండో పసిఫిక్‌పై దాని వైఖరికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు పునరుద్ఘాటించారు. డిజిటల్‌పరివర్తనం, ≫2



## భద్రతా వలయంలోకి దేశ రాజధాని

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** అత్యంతప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జి20 శిఖరాగ్రసదస్సుకు దేశరాజధాని నగరం భద్రతా వలయంలోకి వెళ్లింది. 9,10 తేదీల్లో జరిగే ఈ సదస్సుకు ప్రపంచదేశాలనుంచి మొత్తం 40మందికిపైగా అధినేతలు, అత్యంతప్రముఖులు, ప్రతినిధులు హాజరవుతున్నారు. ఢిల్లీలోని ప్రగతిమైదాన్ భారత మండపంలో ఈ సదస్సు జరుగుతుంది. అమెరికా అధ్యక్షుడు బైడెన్, బ్రిటన్ ప్రధాని రిషిసునక్‌తో పాటు ఫ్రాన్స్, సౌదీ యువరాజు వంటి ≫2

## ఏరీ సీనియర్ నేతలు!

### బిజెపి టికెట్ కోసం జూనియర్ల పోటీ

### ఇప్పటి దాకా 999 దరఖాస్తులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్7:** తెలంగాణలో ఎన్నికల కోలహలం వేగంగా సాగుతోంది. దీనికి అన్ని పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. అధికారమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నాయి. ఎన్నికల్లో ముఖ్య ఘట్టమైన అభ్యర్థుల ఎంపికలో కసరత్తును ముమ్మరం చేశాయి. ఇప్పటికే అధికార బిఆర్‌ఎస్ దూకుడు పెంచింది. తొలి జాబితాను కూడా విడుదల చేసింది. బిజెపి ఇంకా దరఖాస్తుల స్వీకరణలో ఉండగా, కాంగ్రెస్ దరఖాస్తుల స్వీకరణ పూర్తి చేసుకుని అభ్యర్థుల జాబితాను సిద్ధం చేస్తోంది. నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నాలుగో రోజు(గురువారం) ఎమ్మెల్యే టికెట్ కోసం ఆశావాహుల నుంచి దరఖాస్తులు వచ్చాయి. దాదాపు 333 దరఖాస్తులు వచ్చినట్లు బిజెపి తెలిపింది. అయితే ఇప్పటి వరకు 999 దరఖాస్తులు వచ్చినట్లు బిజెపి నేతలు తెలిపారు. ఇక,రాష్ట్ర కార్యాలయంలో ఆశావాహుల దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పరిశీలించారు. ఆశావాహుల నుంచి వస్తున్న స్పందననుఉన అడిగి తెలుసుకున్నారు. అయితే ఒక్కో వ్యక్తి నాలుగు,ఐదు స్థానాలకు దరఖాస్తులు ≫2

## సిఎం కెసిఆర్‌తో మేఘాలయ సిఎం సంగ్మా భేటీ



గురువారం హైదరాబాద్‌లో సిఎం కెసిఆర్‌తో భేటీ అయిన మేఘాలయ సిఎం సంగ్మా

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్7:** మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ కె.సంగ్మా గురువారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ప్రగతి భవన్ చేరుకున్న సిఎం సంగ్మాను ముఖ్యమంత్రి కెసిఆర్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం తేనేటి విందు ఆతిథ్యం ఇచ్చారు. కాసేపు ఇరువురు సిఎంలు ఇష్టాగోష్టి నిర్వహించారు. అనంతరం సిఎం సంగ్మాను శాలువాతో సిఎం కెసిఆర్ సత్కరించి,మెమొంటో బహుకరించారు.అనంతరం తిరుగు ప్రయాణమైన మేఘాలయ సిఎంకు సిఎం కెసిఆర్ వీడ్కోలు పలికారు. ఈ ≫2




గురువారం అంతర్రాష్ట్రసరిహద్దు పోలీసు అధికారుల సమావేశం దృశ్యం

## అంతర్రాష్ట్ర పోలీసు అధికారుల భేటీ

### రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తనిఖీలు జరపడంపై చర్చలు

**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే శాసన సభ ఎన్నికల సందర్భంగా గురువారం జిల్లా ఎస్పి కె.అపూర్వరావు అంతరాష్ట్రసరిహద్దు పోలీసు అధికారులతో వాడపల్లి ఇండియన్ సిమెంట్ ఫ్యాక్టరీ కాన్ఫరెన్స్ హాల్ నందు సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈసమావేశం నందు సూర్యాపేట జిల్లా ఎస్‌పి యస్.రాజేంద్రప్రసాద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పలనాడు జిల్లా వై.రవిశంకర్‌రెడ్డి, మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి,కోదాడ డిఎస్‌పి ప్రకాష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తనపల్లి డిఎస్‌పి ఆధినారాయణ, గురజాల డిఎస్‌పి పల్లపురాజు, సంబందిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యస్‌ఐలు మొత్తం 32 మంది అధికారులతో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఎన్నికల నియమావళి పరిరక్షణ ధ్యేయంగా బార్డర్ పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలియజేసిన జిల్లా ఎస్పి ఈ సమావేశం నందు అంతరాష్ట్ర,అంతర్‌జిల్లా పోలీస్ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎలక్షన్‌ల యందు ఆ సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యలు గురించి గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల రవాణా నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, పాత దొంగలు,నేరస్తులు సంచారం కట్టడి ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం ఎజెండాకు కావాలసిన ప్రణాళికను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అసాంఘీక చర్యలు అసాంఘీక కార్యకలాపాలు అక్రమరవాణా,ప్రలోబాలను నిరోదిస్తూ ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు వేయడం కోసం స్వేచ్ఛను కల్పించడానికి రక్షణకల్పించడం కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని సూచించారు. దీనికోసం సరిహద్దుల్లో పటిష్ట నిఘా ఉంచడం సరిహద్దు అధికారులు ఒకరికొకరు పరస్పరం సమాచారాన్ని చేరవేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపినారు.

## బెజవాడలో నకిలీ మందులు భారీగా స్వాధీనం

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** బెజవాడలో నకిలీ మందులను విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు డ్రగ్ కంట్రోల్ అధికారులు ఒన్‌టౌన్,గొల్లపూడి లోని హోల్‌సేల్ మందుల దుకాణాల్లో గురువారం తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల్లో లక్షల విలువ చేసే నకిలీ మందులను స్వాధీనం చేసుకున్నారు. హోల్‌సేల్ వ్యాపారులు బిల్లులు లేకుండా హైదరాబాద్ నుండి ఈ ఔషధాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి బెజవాడలో విక్రయిస్తున్నట్లు అధికారుల దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం బ్రాండెడ్ పేరుతో నకిలీ మందులను విక్రయిస్తున్నారనే సమాచారం మేరకే అధికారులు ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలియవచ్చింది. వీటిలో గుండెకు సంబంధించిన వ్యాధులకు వినియోగించే ఔషధాలు సైతం అధికారుల తనిఖీల్లో వెల్లడయ్యాయి. ఔషధాల సాంపిల్స్‌ను పరీక్షల నిమిత్తం అధికారులు ల్యాబ్‌కు పంపారు. ఫలితాలు వచ్చిన తర్వాత సంబంధీకులపై చర్యలకు ఉపక్రమిస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

## 16న పాలమూరు కల సాకారం

### అద్భుత పర్యాటక ప్రాంతాలు కానున్న కొల్లాపూర్, అచ్చంపేట

### రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి శ్రీనివాస్‌గౌడ్



గురువారం కొల్లాపూర్‌లో కార్మికులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పాలమూరు ప్రజల కలలు సెప్టెంబర్ 16న సాకారం కాబోతున్నాయని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సెప్టెంబర్ 16న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును నార్లపూర్ ఇంటెక్ దగ్గర ప్రారంభోత్సవం చేయడంతో పాటు బహిరంగ సభ ఏర్పాటుకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించడానికి గురువారం రాష్ట్ర మంత్రి, కొల్లాపూర్ శాసనసభ్యులు భీరం హర్షవర్ధన్‌రెడ్డి, ప్రభుత్వ విఫ్, అచ్చంపేట గువ్వల బాలరాజు, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌తో కలిసి కొల్లాపూర్, నార్లపూర్ వద్ద ఏర్పాట్లను రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కృష్ణనదీ పాలమూరు గుండా ప్రవహిస్తున్నప్పటికి తాగడానికి గుక్కెడు నీళ్లు కరువయ్యేదన్నారు. అప్పటి పాలకులను అడిగితే నది ఏమో కిందికి ఉంటే మీ పాలమూరు గడ్డమీద ఉన్నది, నీళ్లు ఎలా వస్తాయి అని హేళన చేసేవారన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్యమ సమయంలో అలంపూర్ వద్ద పాలమూరు గోస చూసి కన్నీరు పెట్టుకున్నారని గుర్తు చేశారు. అనాడు ఉద్యమంలో ఉన్న మేము నేడు ప్రభుత్వంలో ఉన్నాము. మరి ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచంలోనే అత్యంత పెద్ద మోటార్లు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు ఏర్పాటు చేసి నీళ్లను ఎత్తి పోసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 16న నార్లపూర్ కంట్రోల్ రూం వద్ద స్విచ్ ఆన్ చేసి ఇంటెక్ వద్ద కృష్ణమ్మకు పూలు చల్లనున్నారని వెల్లడించారు. ఆ రోజున ఉమ్మడి పాలమూరు నుంచి ప్రతి తాండా, ప్రతి గ్రామం నుంచి ప్రజలు కళశాలతో వచ్చి కృష్ణా నదీ నీళ్లు తీసుకొని వెళ్లి అన్ని దేవాలయాల్లోని దేవతల పాదాలు కడిగేందుకు వస్తున్నారని తెలియజేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుతో ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో సస్యశ్యామలం కాబోతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టును ఆపేందుకు ఎన్ని కుట్రలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నింటిని పటాపంచెలు చేసి పర్యావరణ అనుమతులు సాధించడంతో పాటు అన్ని అనుమతులు మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, తాండాలు రాబోవు రోజుల్లో పాలమూరు జిల్లాను సస్యశ్యామలం కాబోతుందని తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామని చెప్పారు. అదే విధంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కే.తారాక రామారావు అనేక పరిశ్రమలు తెస్తున్నారని, అందువల్ల పాలమూరు జిల్లా ఒకప్పటి వలసల జిల్లా కాకుండా ఎవరైన బతకాలంటే వేరే ప్రాంతం వాళ్లు పాలమూరు జిల్లాకు రావాల్సి ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నార్లపూర్ కంట్రోల్ రూం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, జిల్లా ఎస్పీ కె.మనోహర్, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.



గురువారం తిరుమలలో మరో చిరుతను పట్టుకున్న దృశ్యం

## శేషాచలం నడకమార్గంలో మరో చిరుత బందీ

**తిరుమల,సెప్టెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అటవీప్రాంతంలో కాలినడకమార్గంలో భక్తులను భయపెడుతున్న చిరుతపులుల పట్టివేతకు మొదలుపెట్టిన ఆపరేషన్ చిరుత కొనసాగుతోంది. కాలి నడక మార్గాలతోబాటు ఘాట్‌రోడ్డు ఆనుకుని ఉన్న అటవీప్రాంతంలో సంచరిస్తున్న చిరుతలను గుర్తించి పట్టివేయడానికి 300కుపైగా ట్రాఫ్ కెమెరాలు, 30వరకు బోనులు ఏర్పాటుచేసిన విషయం విదితమే. ఈ ఆపరేషన్ చిరుతలో తాజాగా బుధవారం అర్ధరాత్రి ఏడవమైలు దాటిన తరువాత ఏనుగుల ఆర్చిమధ్య అడవిలో ఏర్పాటుచేసిన బోనులో మగచిరుత బందీ అయ్యింది. దీన్ని గురువారం ఉదయం తిరుపతి ఎస్వీజంతుప్రదర్శనశాలలోని క్వారంటైన్‌కు అటవీఅధికారులు తరలించారు. ఇప్పటికే నెలరోజుల వ్యవధిలో ఐదుచిరుతలు బంధీ

### జూపార్కుకు తరలింపు

కావడంతో వీటి కదలికలపై టిటిడి,అటవీశాఖ, పోలీసు, విజిలెన్స్‌వర్గాలు నిరంతరం నిఘా ఉంచారు. ట్రాఫ్ కెమెరాల ద్వారా వీటి సంచారం గమనిస్తూ భద్రత సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. శేషాచలంలో వందకుపైగా చిరుతలు ఉన్నట్లు అటవీవర్గాల గణాంకాలు. అయితే కాలినడక మార్గాల్లో సంపర్కం కోసం సెప్టెంబర్ నెలాఖరు వరకు ఇవి సంచరిస్తున్నట్లు కూడా అటవీవర్గాల సమాచారం. ఈ నేపధ్యంలో భక్తులపై దాడి చేయకుండా ఉండేందుకు గట్టి చర్యలు తీసుకున్నారు. నడచివచ్చే భక్తులకు ఊతకర్ర కూడా అందించి రక్షణగా ఆత్మస్థైర్యం కల్పిస్తున్నారు. నడకమార్గంలో చిరుతలు, ఎలుగుబంట్లు కదలికల భయంతో నడచివచ్చే భక్తుల సంఖ్య కూడా తగ్గింది. దీనికి తోడు ప్రతిరోజూ ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకే 12 ఏళ్ళలోపు పిల్లలను అనుమతించడం, ఆ తరువాత వందమంది భక్తులను గుంపుగా పంపుతుండటం చేస్తున్నారు. నడకమార్గాల్లో చిరుతలను పట్టివేయడానికి టిటిడి కృతనిశ్చయంతో ఉంది. ఈ విషయంగా ఇప్పటికే టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, సిసిఎఫ్ నాగేశ్వరరావు, డిఎఫ్ఒ సతీశ్‌రెడ్డి, టిటిడి డిఎఫ్ఓ శ్రీనివాసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అటవీప్రాంతంలో క్రూరమృగాల కదలికలను గమనించేలా అధునాతన సాంకేతికత వినియోగిస్తున్నట్లు డిఎఫ్ఒ సతీశ్‌రెడ్డి తెలిపారు. ఎలుగుబంటి కదలికలు గత పదిరోజులుగా లేదని చెప్పారు. అలిపిరి నడకమార్గంలో ప్రస్తుతం క్రూరమృగాల సంచారం పెద్దగా లేదని ,తిరుమలలోని స్పెషల్‌టప్ కాటేజీల ప్రాంతం, ఏడవమైలు వద్ద రెండు చిరుతలు సంచరిస్తున్నట్లు ట్రాఫ్ కెమెరాల ద్వారా కనుగొన్నామన్నారు. వాటి సంచారంపై బోనులు ఏర్పాటుచేయడం జరిగిందని, వాటిని త్వరలోనే పట్టుకుంటామన్నారు.

అయితే గతనెలలో నెల్లూరుజిల్లాకు చెందిన చిన్నారి లక్షితపై దాడిచేసి చంపితినిన చిరుత నమూనాలు నివేదిక వచ్చిన తరువాత గుర్తించి మిగిలిన వాటిని జూ పార్కులోనే ఉంచాలా.లేక అడవిలో వదలిపెట్టాలా అనేది నిర్ణయిస్తామని అటవీశాఖ వర్గాల వివరణ. గురువారం ఉదయం చిరుత బంధీ అయిన ప్రాంతాన్ని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం,డిఎఫ్ఒ సతీశ్‌రెడ్డి పరిశీలించారు. భక్తుల భద్రత విషయంలో టిటిడి పటిష్టమైన చర్యలు తీసుకుందని తెలిపారు. అటవీశాఖ వర్గాలు అనుక్షణం ఆపరేషన్ చిరుత కొనసాగిస్తోందని చెప్పారు.

# అయిదు సీట్లివ్వండి..

## కాంగ్రెస్‌తో సిపిఐ నేతల చర్చలు

**హైదరాబాద్, సెప్టెంబరు 07, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సీపీఐ నేతలు మరోసారి కాంగ్రెస్ నేతలతో సమావేశమైనట్టు తెలుస్తోంది. వారం రోజుల క్రితం ఒకసారి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కొందరు సీపీఐ నాయకులతో సమావేశమయ్యారు. మరోసారి బుధవారం రాత్రి కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్‌తో సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ మరికొందరు సీపీఐ నేతలు సమావేశమైనట్టు తెలిసింది. సమావేశంలో సీపీఐ 5 సీట్లను కోరినట్టు తెలిసింది. ఖమ్మంలోని కొత్తగూడెం, వైరా అసెంబ్లీ స్థానాలతోపాటు నల్లగొండలోని మునుగోడు, ఆదిలాబాద్ జిల్లాలో బెల్లంపల్లి, కరీంనగర్ జిల్లాలో హుస్నాబాద్ అసెంబ్లీ స్థానాలను కోరినట్టు తెలుస్తోంది. అయితే ఖమ్మంలో రెండు సీట్లను ఇవ్వలేమని కాంగ్రెస్ నేతలు చెప్పినట్టు తెలిసిందే. ఒక్క సీటు మాత్రమే ఖమ్మం సీపీఐకి కేటాయిస్తామని చెప్పినట్టు తెలుస్తోంది. నల్లగొండలో మునుగోడు సీటును కూడా ఇవ్వడానికి కాంగ్రెస్ సుముఖంగా ఉన్నట్టు తెలిసింది. అయితే హుస్నాబాద్ సీటును కూడా ఇవ్వాలని సీపీఐ పట్టుబడుతున్నట్టు తెలిసింది. కాంగ్రెస్‌తో చర్చల సందర్భంగా జరిగిన సీట్ల విషయంపై చర్చించడానికి సీపీఐ అత్యవసర సమావేశాన్ని గురువారం నిర్వహించినట్టు తెలిసింది. అయితే సమావేశంలో ఏ నిర్ణయం తీసుకున్నారనేది తెలియాల్సి ఉంది. సీపీఎంతో కూడా కాంగ్రెస్ చర్చలు జరపడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఒకటి, రెండు రోజుల్లో రెండు పార్టీలతో కాంగ్రెస్ చర్చలు కొలిక్కి వచ్చే అవకాశం ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కమ్యూనిస్టులు కోరినన్ని సీట్లు ఇవ్వకపోయినప్పటికీ వారికి నష్టం జరగకుండా తగినవిధంగా కాంగ్రెస్ చర్చలు జరుగుతాయని వారంటున్నారు.

## సిఎం సంగ్మా భేటీ

≫ సందర్భంగా మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మధుసూదనాచారి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, బిఆర్‌ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కె.వంశీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



గురువారం ఇండోనేసియా రాజధాని జకార్తాలో ప్రవాస భారతీయులతో ప్రధాని మోడీ

# ఇది ఆసియా శకం

≫ వాణిజ్యం, ఆర్థిక ఒప్పందాలపరంగా ప్రధానిమోడీ ఆసియాన్‌దేశాలకూటమికి 12 సూత్రాలప్రతిపాదనను అందించారు. వీటితోపాటే ఆసియా దేశాల్లో విస్తరిస్తున్న ఉగ్రవాదం నిర్మూలన, వ్యూహాత్మక భాగస్వామ్యాలను పెంపొందించుకునే అంశాలపై దృష్టిసారించాలనికోరారు. కూటమి సెక్రటరీ జనరల్ డా.కావోకిమ్ హోర్న్ ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు. జలవనరులపై సహకారం, ఆహారభద్రత వంటి వాటిపై సదస్సులో ఏకగ్రీవ తీర్మానాలుచేసారు. ఆసియాన్ భాగస్వామ్య ప్రతినిధులతో ప్రధానిమోడీ విస్తృత చర్చలుజరిపారు. ఆసియాపసిఫిక్ ప్రాంతం భద్రత, రక్షణ వాతావరణానికి ఆసియాన్‌దేశాలు తమ ప్రాధాన్యతలను పెంచుకోవాలని, అలాగే ఆగ్నేయాసియా దేశాలతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని నిర్దిష్ట క్రమంలో పూర్తిచేసుకోవాలనికూడా సూచించారు. ఆసియా దేశాల్లో సహకారం, కనెక్టివిటి, డిజిటల్ పరివర్తం, వాణిజ్యం, ఆర్థిక ఒప్పందాలు, ఎదురవుతున్న సవాళ్లు, ప్రజలతో అనుసంధానం, వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాలు మరింతగాపెంపొందించుకోవాలంటూ మొత్తం 12సూత్రాలను ప్రధాని ఆసియాన్‌సదస్సులో వివరించారు. ఇందుకు సంబంధించి పశ్చిమాసియా యూరోప్; ఆగ్నేయాసియా ఇండియాలమధ్య ఆర్థిక కారిడార్ ఒకటి అత్యవసరమని, అన్ని దేశాలతో కనెక్టివిటీ పెంచుకోవాలనిసూచించారు. ఇందుకోసం భారత్ అమలుచేస్తున్నడిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆసియాన్ భాగస్వాములకు అందిస్తామని ప్రకటించారు. డిజిటల్‌భవిష్యత్తుకోసం ప్రధానిమోడీ ఆసియాన్ ఇండియా ఫండ్‌ను ప్రకటించారు. డిజిటల్‌పరివర్తనం పరంగా పరస్పర సహకారం, ఆర్థిక కనెక్టివిటీని పెంచుకోవాలనిసూచించారు. 12 సూత్రాల ప్రతిపాదనల్లో ప్రధాని ఉగ్రవాదంపై ఉమ్మడిగా పోరాటంచేయాలని, ఉగ్రవాదులు, సంస్థలకు సాయం అరికట్టడం, సైబర్ దాడులు వంటి వాటికి సమాచార లోపంలేకుండా సహకరించుకోవాలనిసూచించారు. ఇందుకోసం ఆసియాన్ తూర్పు ఆసియా ఆర్థిక పరిశోధన సంస్థను పునరుద్ధరించాలని, దక్షిణాదిప్రపంచం అంతర్జాతీయపరంగా ఎదురవుతున్న సమస్యలను సమిష్టిగా చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. భారత్‌లోప్రపంచ ఆరోగ్యసంస్థ స్థాపించిన సాంప్రదాయ వైద్య అంతర్జాతీయ కేంద్రంలో ఆగ్నేయాసియా దేశాలు పాలుపంచుకోవాలని సూచించారు. అలాగే భారత్ అందుబాటుధరల్లో నాణ్యత కలిగిన మందులను ఔషధాలను జనౌషధి కేంద్రాలద్వారా ఎలా అందిస్తున్నదీ వివరించారు. ఉపద్రవ నివారణకోసం ఆగ్నేయాసియా దేశాల కూటమి సమిష్టిగా ముందుకువెళ్లాలని, జలవనరులపైభద్రత, రక్షణ, ఈపరీవాహకప్రాంతంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలనిసూచించారు. ఆగ్నేయాసియా దేశాలతోపాటు ఈసారి టిమోర్ లెస్టే దేవం కూడా పరిశీలక హోదాలో హాజరయింది. వచ్చే ఐదేళ్లకాలంలో ఆసియాన్ కూటమి దేశాల్లో శాంతి, ప్రగతి, సామరస్యవాతావరణం పెంపొందించుకునేందుకు కార్యాచరణను సమీక్షించుకోవాలనిమోడీసూచించారు.

# కిలో టామాటా రెండున్నర!

## కర్నూలు మార్కెట్లో ధరలు భారీగా పతనం

### గిట్టుబాటు కాకపోవడంతో రోడ్డుపై పారబోస్తున్న రైతులు



**ప్యాపిలి సెప్టెంబరు7(ప్రభాతవార్త):** మొన్నటి వరకు ధరల మోతను మోగించిన టమాటా ప్రస్తుతం రైతులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. పంట దిగుబడి సరిగ్గా లేనప్పుడు కిలో రెండు వందల రూపాయలు దాటిన టమాటా ప్రస్తుతం విస్తారంగా పండిన పంట చేతికి వచ్చే సమయంలో ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. కనీసం పంట కోత ఖర్చులు కూడా రాని పరిస్థితి నెలకొంది. కర్నూలు జిల్లాలోని పలు హోల్‌సేల్ మార్కెట్లలలో టమోటాను కొనేవారే కరవయ్యారు. దీనితో 30 కేజీల బస్తా 80 రూపాయలు పలికింది. కనీసం తమకు రవాణా ఖర్చులు కూడా రావడం లేదని రైతులు వాపోయారు. ప్యాపిలి వద్ద టమోటాలను రోడ్డు పక్కన పడేసి వెళ్లిపోయారు. పత్తికొండ మార్కెట్‌లో కొనేవారు లేక బస్తాలు అలాగే వదిలివేశారు. మొన్నటి వరకు సెక్యూరిటీతో టమోటాల రవాణా జరగ్గా ప్రస్తుతం పట్టించుకునే వారు లేకుండా పోయారు. కర్నూలులో పత్తికొండ, డోన్, ప్యాపిలిలో టమోటాలు అధికంగా విక్రయాలు జరుగుతాయి. అదేవిధంగా కడప జిల్లా మదనపల్లిలో కూడా అతిపెద్ద హోల్‌సేల్ మార్కెట్ ఉంది. సుమారు ఆరేడు నెలల క్రితం వర్షాభావ పరిస్థితుల వల్ల టమోటా పంట దిగుబడి లేకుండా పోయింది. డిమాండ్‌కు సరిపడా టమాటా ఉత్పత్తి కాకపోవడంతో ధరలు ఆకాశాన్నంటాయి. రికార్డు స్థాయిలో 250 రూపాయలకు వరకు కిలో టమాటాను విక్రయించారు. లారీలకు సెక్యూరిటీలను ఏర్పాటుచేయాల్సి వచ్చింది. అదేవిధంగా పంటచేల వద్ద రైతులు గస్తీ తిరుగుతూ టమాటాలు చోరీకి గురికాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. టమాటా పంట వేసిన చాలా మంది రైతులు లక్షాధికారులు అయ్యారు. మదనపల్లెలో ఒక రైతు సుమారు కోటి రూపాయల లాభాన్ని ఆర్జించాడు. దీనితో రాష్ట్రవ్యాప్తంగా టమాటాను సాగుచేయడం ప్రారంభించారు. వర్షాలు విస్తారంగా కురియడంతో ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో టమాటా ఉత్పత్తి జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని మార్కెట్‌లకు పెద్ద సంఖ్యలో టమాటా లోడ్‌లు వచ్చి చేరుతున్నాయి. అయితే ఉత్పత్తి పెరగడంతో ఒక్కసారిగా ధర పడిపోయింది. ఎంతగా పడిపోయిందంటే కనీసం కోత ఖర్చులు కూడా రైతులకు రావడం లేదు. వారం క్రితం వరకు కిలో టమాటా కనీసం 25 నుంచి 30 రూపాయలు పలికింది. అయితే బుధ, గురువారాల్లో ఒక్కసారిగా ధరలు పడిపోయాయి. ఇవి మరింతగా పడిపోయే అవకాశం ఉందని మార్కెట్‌లో వర్తకులు చెబుతున్నారు. రైతు వద్ద సుమారు రెండున్నర రూపాయలు పలుకుతున్న టమాటాను నగరాల్లో మాత్రం ఇంకా 20 నుంచి 25 రూపాయలకు విక్రయిస్తున్నారు. ధరలు పెరిగినప్పుడు వినియోగదారులు, తగ్గినప్పుడు రైతులు నష్టపోవడం పరిపాటిగా మారింది. మధ్యదళారులు మాత్రం తెలివిగా వ్యవహరిస్తూ ఎటువంటి పరిస్థితులు ఎదురైనా సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు రైతుల పరిస్థితి అర్థం చేసుకుని పంట చేల నుంచి నేరుగా మార్కెట్‌కు సరుకును తరలించి విక్రయిస్తే కొంత ప్రయోజనం ఉంటుందని రైతులు కోరుతున్నారు.



జి-20 సదస్సుకోసం న్యూఢిల్లీలో సిద్ధమైన ప్రగతిమైదాన్ ప్రాంగణం

# భద్రతా వలయంలోకి దేశ రాజధాని

≫ అగ్రనేతలందరూ ఈ సదస్సులో పాల్గొంటున్నారు. మొత్తం 1.40 లక్షలమందిని బందోబస్తుకు వినియోగిస్తే కేవలం ప్రగతి మైదాన్ పరిసరాల్లోనే 40 వేలమంది సిబ్బంది రక్షణవలయంగా ఉంటారు. కర్తవ్యపథ్, ఇండియాగేట్ లాంటి కీలకప్రాంతాల్లోరాకపోకలన్నీ నిషేధించారు. మెట్రోరైళ్లు, విమానాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వప్రైవేటు కార్యాలయాలు, స్విగ్గీ, జొమాటో వంటి సరఫరాసేవలపైనా ఆంక్షలు ప్రకటించారు. ఒకవిధంగా అప్రకటిత అత్యవసర స్థితిగా నెలకొంది. వచ్చే మూడురోజుల్లో ఢిల్లీ విమానాశ్రయం నుంచి 160 దేశీయ విమానసర్వీసులు రద్దవుతున్నాయి. ఛార్టర్ విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌లకు అనుమతి నిరాకరించారు. నిబంధనల దృష్ట్యా ప్రయాణీకులు తొందరగా విమానాశ్రయానికి చేరుకోవాలని చెక్‌ఇన్‌కౌంటర్లు గంటముందే మూసివేస్తామని స్పైస్‌జెట్ వివరించింది. మూడురోజులపాటు మొత్తం 207 రైళ్లనురద్దుచేస్తున్నట్లు ఉత్తర రైల్వే ప్రకటించింది. మరో 36 రైళ్ల మార్గాన్ని బదలాయించారు. సుప్రీంకోర్టు, పటేల్‌చౌక్, ఆర్కే ఆశ్రమ్‌మార్గ్ మెట్రోస్టేషన్లలో 8వ తేదీ ఉదయం నాలుగునుంచి 11వ తేదీ మధ్యాహ్నం వరకూ పార్కింగ్‌లు నిషేధించారు. బస్సు, క్యాబ్‌ప్రయాణాలపైనా ఆంక్షలున్నాయి. ప్రజలు ఉద్యోగులు మెట్రోరైళ్లనే వినియోగించుకోవాలనిసూచించారు. 8 నుంచి 10వ తేదీవరకూ దేశరాజధాని అన్ని విద్యాసంస్థలు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రకటించారు. ప్రైవేటు కార్యాలయాలకు వర్క్‌ఫ్రంహోం చేసుకోవాలనిసూచించారు. విదేశీ అతిథులకు ఎలాంటి ఆరోగ్య పరిస్థితి తలెత్తినా తక్షణసేవలకోసం వివిఐపిల కాన్వాయ్‌ల వెంట 130 అంబులెన్సులు, 80 వైద్యబృందాలు వెళ్లేలా ఏర్పాట్లుచేసారు. వివిఐపి కాన్వాయ్‌ల వెంట 130 అంబులెన్సులు 80 వైద్యబృందాలు వెళ్లేలా ఏర్పాట్లుచేసారు. ఢిల్లీలోని ముఖ్యకూడళ్లలో 35 అగ్నిమాపక వాహనాలతోపాటు 500 మంది సిబ్బందిని మొహరించారు.

జి-20 శిఖరాగ్ర సదస్సు వేదిక ముందు దేశ సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే 28 అడుగు ఎత్తయిననటరాజ విగ్రహం ఏర్పాటుచేసారు. ప్రపంచ మంతా భారత్‌కు వస్తున్న వేళ మన దేశ కృతఆత్మకత, సాంప్రదాయాలకు ఇది నిదర్శనం అని ప్రధాన ఇమోడీ స్వయంగా చెప్పారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అష్టధాతు విగ్రహాలను తయారుచేసిన పద్దతిలో రూపొందించారు. వెండి, బంగారం, జింకు రాగి, సీసం, తగరం, పాదరసం, ఇనుము మిశ్రమంతో తయారయిన విగ్రహాలను అష్టదాతు విగ్రహాలుగా పిలుస్తారు. చోజళుల కాలంనుంచి నాటిమైనపు కాస్టింగ్ అనే శిల్పపద్దతిని ఉపయోగించి దీన్ని నిర్మించారు. అంటే ఎక్కడాకూడా అతుకులులేని విగ్రహంగా నటరాజ విగ్రహాన్ని రూపొందించారు.

# ఊరిస్తున్న 'సీట్లు'!

≫ నియోజకవర్గాలలో 1006 మంది టికెట్లు ఆశిస్తూ దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారి గురించి స్క్రీనింగ్ కమిటీ ఆరా తీయగా 35 నియోజకవర్గాల్లో మాత్రం ఒకే అభ్యర్థి పేరును ప్రతిపాదించి మిగితా పేర్లను పరిగణలోకి తీసుకోవద్దని తెలంగాణ పిఈసి, జిల్లా కాంగ్రెస్‌అధ్యక్షులు, మాజీ మంత్రులు, ఎంపిలు, అనుబంధ సంఘాల జిల్లా నాయకులు, ఇతర సీనియర్ నాయకులు ముక్తకంఠంతో తెలిపినట్లు సమాచారం. 84 నియోజకవర్గాలో 63 నియోజకవర్గాల్లో ముగ్గురు, నలుగురు కంటే ఎక్కువ మంది పేర్లు తెరపైకి రావడం జరిగింది. ఇక్కడే అభ్యర్థి ఎంపిక అనేది చిక్కుప్రశ్నగా మారింది. రెండు నుంచి నాలుగు పేర్లు తెరపైకి వచ్చిన నియోజకవర్గాల్లో అభ్యర్థులకు క్షేత్రస్థాయిలో ప్రజాబలం కూడా పరిగణలోకి తీసుకోవాల్సి వుంటుంది. అంతేకాకుండా వారి సామాజిక నేపథ్యంకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సి వుంటుంది. అంతర్గ సర్వేలు చేయించి బలమైన అభ్యర్థికి గెలిచే అవకాశం వుంటేనే ఇవ్వాలని కొత్తగా వచ్చి చేరినవారికి టికెట్లు ఇస్తే పార్టీకి నష్టం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చాలా మంది ఖరాఖండిగా మురళీధరన్ వద్ద తమ అభిప్రాయం కుండబద్దలు కొట్టి చెప్పారని సమాచారం. గత తొమ్మిదేళ్ళుగా ప్రతికూల పరిస్థితులను అధిగమించి కాంగ్రెస్‌ను సంస్థాగతంగా బలోపేతం చేసిన నాయకులను విస్మరించకూడదని వారు మురళీధరన్‌ను అభ్యర్థించారని తెలిసింది. స్క్రీనింగ్ కమిటి అందరి అభిప్రాయంను లెక్కలోనికి తీసుకొని ఒక్కొకో నియోజకవర్గానికి ముగ్గురి చొప్పున పేర్లు ఖరారు చేయాలనే నిర్ణయంతో వుంది. దీనికి గాను మరోమారు స్క్రీనింగ్ కమిటి సమావేశం కాబోతుంది. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ మాణ్యిరావ్ ఠాక్రే చెప్పినట్లుగానే స్క్రీనింగ్ కమిటి మరోమారు సమావేశమై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మంత్రులు, సీనియర్ నేతలు ప్రతిపాదించిన అనేక కీలక అంశాలను చర్చించి వాటికి అనుగుణంగా జాబితా రూపొందించి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటికి నివేదిస్తారు. పార్లమెంటు సమావేశాలు వుండటంతో సెప్టెంబర్ నెలాఖరుకల్లా తొలిజాబితా ప్రకటించడం జరుగుతుందని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ఖరారుచేస్తుందని ఉత్కంఠతగా కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీచైర్మన్ మురళీధరన్ పై కాంగ్రెస్ శ్రేణులు ఆశగా ఎదురు చూసినా సుమారు 63 శాసనసభ నియోజకవర్గాల్లో ఔత్సాహిక అభ్యర్థుల సంఖ్య అధికంగా వుండటంతో సామాజిక సమీకరణాలో సమన్వయం సాధించడంలో కలిగే ఇబ్బందులను లోతుగా చర్చించాలని స్క్రీనింగ్ కమిటీ ఎటూ తేల్చకుండా తొలి సమావేశంను సీల్డు కవర్‌లో దాచివేసింది.

## వారం - వర్జ్యం

**8-9-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ
నవమి రా.07-42; మృగశిర మ.03-34
వర్జ్యం రా.12-26 ల 02-07
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**వృషభం:** రుణాలు తీరుస్తారు. భూ, గృహ వసతి ఏర్పాటు చేసుకుంటారు.

**మిథునం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు.

**సింహం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. వ్యాపారులకు లాభాలుంటాయి.

**కన్య:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. విద్యార్థులకు విజయం లభిస్తుంది.

**తుల:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. ప్రశాంతత కరువవుతుంది. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** బంధువులతో మనస్పర్థలు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు ఉత్సాహంగా గడుస్తుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మకరం:** వృత్తి ఉద్యోగులకు ఆశాజనకం. భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. ప్రయాణ సూచన.

**మీనం:** వ్యాపారులకు సామాన్యం. ముఖ్యమైన చర్చలు ఫలిస్తాయి.

**- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్**

## నేడు రానున్న బైడెన్, సునాక్, ట్రూడో, వాసీనా

≫ వసతి ఏర్పాట్లను చేశారు. ఎవరెవరికి ఎక్కడెక్కడ వసతి ఏర్పాటు చేశారంటే.. అమెరికా అధ్యక్షుడుజో బైడెన్ సమావేశాలకు ఒకరోజు ముందుగానే భారత్ వస్తున్నారు. ప్రధాని మోడీతో ఆయన రేపు ప్రత్యేకంగా సమావేశమై చర్చలు జరపనున్నారు. హోటల్ మౌర్యలో బైడెన్‌కు వసతి కల్పించారు. భారత్ మూలాలు కలిగిన రుషి సునాక్ ప్రధాని హోదాలో తొలిసారి ఇండియాకు వస్తున్నారు. 43 ఏళ్ల రుషి షాంగ్రిలా హోటల్‌లో బస చేయనున్నారు. కెనడా ప్రైమ్ మినిస్టర్ జస్టిన్ ట్రూడో ప్రస్తుతం ఇండోనేషియాలో ఉన్నారు. అక్కడ జరుగుతున్న ఏసియన్ సమ్మిట్‌లో ఆయన పాల్గొంటున్నారు. ఇక్కడి నుంచి ఆయన నేరుగా ఢిల్లీకి చేరుకుని ది లలిత్ హోటల్‌లో స్టే చేస్తారు. ఇండోనేషియా పర్యటను ముగించుకుని భారత్‌కు వస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ ఢిల్లీలోని ఇంపీరియల్ హోటల్‌లో బస చేస్తారు. ఈ సమావేశాలకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరు కావడంలేదు. జి20 సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచిఈ సమ్మిట్‌కు చైనా అధ్యక్షుడు గైర్హాజరు కానుండటం ఇదే తొలిసారి. లి కియాంగ్ నేతృత్వంలో చైనా బృందం సమావేశాలకు హాజరుకానుంది. తాజ్ హోటల్‌లో వీరికి వసతి ఏర్పాట్లు చేశారు.

## ఏరీ సీనియర్ నేతలు

≫ పెట్టుకుంటున్నారు. ఇదిలా ఉంటే, బిజెపి ముఖ్యనేతలు, సీనియర్ల తీరులో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదు. నాలుగో రోజు కూడా ఎమ్మెల్యే టికెట్ కోసం ముఖ్యనేతలు ఎవ్వరూ అప్లికేషన్ చేసుకోలేదు. దరఖాస్తు విధానాన్ని బిజెపి సీనియర్ నాయకులు అస్సలు పట్టించుకోవడం లేదు. ఎందుకిలా అని అడిగితే... మంచి రోజు కోసం వెయిట్ చేస్తున్నామని వారు సమాధానాలు చెబుతున్నారు. కాగా, ఎమ్మెల్యే టికెట్ కోసం ఆశావాహుల నుంచి వస్తున్న దరఖాస్తులపై బిజెపి ఎన్నికల ఇన్‌చార్జ్ ప్రకాశ్ జవదేకర్ ఆరా తీశారు. ప్రకాశ్ జవదేకర్ మాట్లాడుతూ... ముఖ్యనేతలు ఎవరూ దరఖాస్తు చేసుకోకపోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎంత పెద్ద నాయకులు అయినా టికెట్ కోసం అప్లికేషన్ పెట్టుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. దరఖాస్తు చేసుకోకపోతే టికెట్ ఇవ్వరా అంటూ సీనియర్ వాపోతున్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ఆశావాహుల నుంచి అప్లికేషన్లు తీసుకుంటుంది. ఈనెల 10వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగనుంది. దరఖాస్తుల పరిశీలనకోసం పార్టీ పెద్దలు స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఆశావాహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ పూర్తయ్యాక అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించేందుకు ప్లాన్ చేస్తుంది. ఈనెల 17 తర్వాత అభ్యర్థుల తొలి జాబితాను బిజెపి ప్రకటించే అవకాశం ఉంది.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:07/09/23

DAY - SINGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 645773
2nd Prize Rs.7000/- 29023
3rd Prize Rs.3500/-
13585 13795 22242 51882 55824
67199 68693 81041 89527 91628
4th Prize Rs.200/-
2187 2568 2916 3201 3671 4045 5190
7296 7897 8313
5th Prize Rs.100/-
0626 0989 1894 2609 3405 3409 3717
6295 8089 9282
6th Prize Rs.50/-
0340 2278 3929 5165 6514 7424 9357
0617 2349 3944 5167 6529 7481 9362
0740 2378 4022 5269 6584 7547 9544
0789 2660 4034 5296 6627 7864 9649
0852 2707 4327 5477 6651 7909 9655
1497 2711 4364 5652 6762 7923 9660
1843 2792 4389 5734 6786 7981 9711
1883 2816 4430 5916 6844 8150 9837
1939 2964 4518 5985 6941 8368 9911
1953 3114 4688 6038 7026 8397 9934
2074 3395 4862 6165 7037 8628
2122 3421 4868 6328 7156 8730
2145 3442 5016 6332 7317 8960
2191 3739 5052 6339 7357 9049
2213 3797 5076 6373 7404 9280

DAY - KUIL SERIES Dr No:203
1st Prize Rs.100000/- 719928
2nd Prize Rs.7000/- 35128
3rd Prize Rs.3500/-
06199 11905 18273 20076 60038
65231 71936 83984 84653 86093
4th Prize Rs.200/-
0890 1120 1585 3022 3351 6407 7381
7547 8027 8835
5th Prize Rs.100/-
0437 1204 2038 2094 3924 4453 6577
6730 8577 9687
6th Prize Rs.50/-
0010 2035 3435 5076 6454 7436 9107
0022 2316 3601 5082 6531 7502 9494
0061 2325 3860 5172 6589 7692 9526
0144 2335 3935 5296 6614 7767 9545
0227 2368 3965 5356 6778 7917 9604
0432 2645 4121 5370 6840 7958 9660
0456 2706 4163 5534 6848 7983 9768
0638 2759 4348 5597 6874 8025 9807
0736 2815 4523 5933 6993 8142 9883
1327 2825 4587 5995 7155 8197 9891
1422 2965 4631 6166 7178 8274
1483 3094 4722 6168 7183 8294
1657 3260 4920 6220 7185 8336
1706 3333 4945 6240 7212 8581
1941 3363 4986 6392 7239 8833

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:07/09/23

DAY - ROSA SERIES Dr No:203
1st Prize Rs.100000/- 961497
2nd Prize Rs.7000/- 86512
3rd Prize Rs.3500/-
10857 16266 20422 27018 45141
59352 68305 68951 69299 82859
4th Prize Rs.200/-
0107 0875 1861 2129 2497 4483 6982
7910 8651 9490
5th Prize Rs.100/-
0997 1539 1573 2937 4098 6300 8243
8354 8489 8617
6th Prize Rs.50/-
0018 1087 2163 3790 5917 6823 8937
0150 1111 2175 3900 6035 6914 9033
0213 1221 2286 4135 6138 7075 9087
0275 1439 2335 4555 6143 7160 9120
0302 1446 2544 4613 6275 7311 9188
0305 1547 2768 4663 6277 7485 9190
0340 1594 2863 4699 6282 7532 9247
0432 1733 3005 4781 6308 7731 9353
0446 1750 3019 4983 6482 7943 9466
0463 1795 3116 5211 6499 8204 9685
0507 1798 3134 5248 6511 8375
0532 1839 3250 5266 6643 8550
0761 1857 3531 5328 6680 8657
0878 1981 3622 5597 6681 8663
0936 2030 3780 5643 6798 8772

DAY - DEAR SERIES Dr No:203
1st Prize Rs.100000/- 257108
2nd Prize Rs.7000/- 76593
3rd Prize Rs.3500/-
11891 12268 17918 19678 21043
29604 44174 68201 73449 77825
4th Prize Rs.200/-
1536 1702 1923 2253 2361 3653 5565
6095 7361 9967
5th Prize Rs.100/-
0200 1035 1064 1156 3940 6395 8984
9244 9698 9996
6th Prize Rs.50/-
0065 1465 3015 3939 5344 7705 9548
0079 1554 3107 4055 5384 7801 9580
0315 1718 3128 4172 5515 8081 9622
0490 1848 3222 4173 5528 8132 9653
0515 1930 3228 4393 5567 8255 9671
0525 1991 3234 4499 6039 8500 9697
0687 2166 3239 4569 6210 8518 9726
0823 2356 3399 4655 6689 8577 9747
0863 2371 3430 4717 7085 8850 9802
0953 2424 3464 4800 7258 8880 9986
1087 2486 3501 4830 7358 8990
1088 2528 3639 4891 7461 9096
1241 2557 3711 4939 7487 9337
1335 2697 3790 5078 7623 9417
1443 2968 3821 5277 7627 9451

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:07/09/23

DAY - THANGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 186400
2nd Prize Rs.7000/- 45704
3rd Prize Rs.3500/-
10013 13912 18255 20480 60457
60577 67328 67343 85667 96577
4th Prize Rs.200/-
1566 1978 2330 2386 4190 4315 6775
7678 8537 9484
5th Prize Rs.100/-
0117 0316 1508 1517 2007 2987 3295
6015 6229 7731
6th Prize Rs.50/-
0045 1641 2699 3620 5076 6847 8528
0077 1741 2727 3743 5197 7113 8764
0197 1751 2749 3812 5199 7205 8835
0257 1808 2765 3874 5234 7216 8873
0278 1844 2946 3999 5238 7422 9060
0412 1957 2968 4012 5429 7703 9458
0606 1982 3030 4149 5476 7778 9673
0651 2019 3089 4171 5602 7867 9756
0670 2057 3117 4242 5824 7970 9901
0758 2141 3136 4284 5943 8034 9917
0765 2263 3412 4399 6008 8075
0871 2301 3431 4482 6200 8281
0930 2312 3441 4606 6232 8284
1193 2347 3445 4675 6610 8334
1549 2606 3491 4917 6774 8364

DAY - VAIRAM SERIES Dr No:62
1st Prize Rs.50000/- 681235
2nd Prize Rs.7000/- 08537
3rd Prize Rs.3500/-
01486 02122 13775 17517 21366
47856 53896 60621 66887 93123
4th Prize Rs.200/-
1357 1935 2267 3106 3139 4047 4845
5033 5986 9253
5th Prize Rs.100/-
1452 2666 4740 4829 7023 8362 8496
8844 9141 9883
6th Prize Rs.50/-
0024 2097 3468 5095 6436 8160 9139
0108 2214 3500 5097 6444 8174 9274
0248 2356 3510 5157 6628 8227 9421
0579 2458 3589 5238 6642 8304 9437
0657 2514 3692 5284 6724 8426 9444
0814 2536 3811 5300 6934 8452 9512
1096 2544 3822 5409 7511 8495 9642
1101 2589 4020 5590 7615 8540 9814
1106 2655 4208 5614 7627 8670 9943
1298 2710 4437 5662 7726 8842 9977
1392 2795 4488 5820 7783 8856
1520 2883 4585 5863 7915 8998
1793 2894 4616 5893 7937 9070
1825 2910 4834 6167 8044 9074
1872 3201 5022 6234 8074 9117

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:07/09/23

DAY - NALLANERAM SERIES Dr No:203
1st Prize Rs.50000/- 326914
2nd Prize Rs.7000/- 99564
3rd Prize Rs.3500/-
02902 32167 33108 33554 77743
79944 80181 84164 91476 91933
4th Prize Rs.200/-
2347 5022 5509 5916 6508 6893 7451
7906 9383 9450
5th Prize Rs.100/-
0270 1816 4193 7926 8228 8379 8467
8661 8847 9047
6th Prize Rs.50/-
0054 1694 3202 4132 5498 7141 8281
0148 1959 3230 4232 5552 7155 8490
0208 1993 3258 4303 5672 7205 8535
0485 2053 3362 4463 5762 7318 8834
0535 2172 3392 4650 5875 7393 8971
0675 2335 3553 4760 5921 7397 9087
0750 2358 3673 5098 6022 7471 9416
0833 2405 3681 5151 6475 7499 9419
0910 2474 3701 5165 6563 7506 9876
0999 2545 3774 5168 6630 7507 9972
1136 2684 3951 5258 6749 7759
1148 2766 3960 5296 6986 7946
1177 2872 4094 5415 7000 7947
1291 2880 4120 5447 7063 7979
1365 3017 4123 5464 7118 7991

DAY - MANI SERIES Dr No:62
1st Prize Rs.50000/- 276122
2nd Prize Rs.7000/- 08949
3rd Prize Rs.3500/-
07626 07670 23815 25493 28822
36438 36974 49336 67981 77856
4th Prize Rs.200/-
0884 2825 2923 3819 4766 5189 6601
6960 7656 9983
5th Prize Rs.100/-
0822 1875 3047 3415 4177 4704 4825
6485 7954 9440
6th Prize Rs.50/-
0090 1374 2278 3766 5204 6525 8164
0208 1406 2282 3820 5237 6641 8700
0263 1502 2461 3844 5364 6690 8944
0639 1504 2550 3865 5379 6811 9064
0787 1520 2575 4097 5647 6973 9310
0812 1549 2621 4383 5709 7022 9631
0828 1579 2838 4462 5713 7039 9842
0843 1599 3023 4477 5886 7100 9855
0879 1871 3070 4509 5939 7216 9914
0889 1911 3117 4593 5996 7270 9965
0956 2145 3213 4817 6262 7484
0970 2152 3237 4944 6267 7529
0975 2162 3457 5008 6285 7567
1139 2207 3520 5022 6446 7721
1267 2256 3589 5148 6474 7784

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:07/09/23

DAY - KUMARAN SERIES Dr No:203
1st Prize Rs.50000/- 124447
2nd Prize Rs.7000/- 55721
3rd Prize Rs.3500/-
02378 05609 11750 22983 27459
30856 53825 68195 71735 88668
4th Prize Rs.200/-
0531 2632 3095 4117 5720 7075 7282
8320 9627 9981
5th Prize Rs.100/-
0413 0540 1205 3450 4095 4439 7412
7936 8046 9967
6th Prize Rs.50/-
0106 1259 2045 3846 5240 6882 8269
0322 1264 2357 3921 5292 6894 8597
0349 1322 2456 4168 5422 6962 8659
0728 1338 2522 4248 5662 6969 8823
0824 1349 2542 4293 5692 7062 8949
1013 1406 2657 4294 5756 7221 9115
1017 1447 2724 4297 5807 7285 9480
1028 1497 3104 4371 6239 7355 9567
1121 1549 3110 4411 6243 7509 9725
1154 1601 3251 4527 6291 7528 9946
1157 1622 3314 4570 6412 7625
1190 1766 3482 4571 6494 7628
1213 1918 3565 4693 6711 7767
1217 1931 3581 4706 6756 8091
1238 1947 3779 4764 6786 8111

DAY - VISHNU SERIES Dr No:203
1st Prize Rs.50000/- 145595
2nd Prize Rs.7000/- 36832
3rd Prize Rs.3500/-
01348 10599 32913 44465 45747
53377 56241 77312 83729 87388
4th Prize Rs.200/-
0065 2549 2677 4488 6807 7588 7802
8038 8889 9726
5th Prize Rs.100/-
0253 1088 1263 1840 2683 4543 4877
4923 5599 8660
6th Prize Rs.50/-
0038 2053 4406 5424 6558 7763 9155
0043 2254 4477 5570 6566 8124 9175
0237 2337 4512 5594 6578 8274 9225
0297 2664 4528 5676 6686 8370 9359
0699 2870 4574 5690 6726 8384 9520
0713 2957 4708 5698 6815 8438 9616
0809 3271 4709 5704 6997 8496 9651
0831 3274 4796 5708 7260 8548 9770
0910 3316 4859 5883 7278 8657 9812
0920 3666 4873 5963 7415 8702 9825
0957 3710 4914 6086 7437 8723
1162 3740 5030 6113 7500 8746
1253 4009 5095 6245 7503 8766
1574 4193 5188 6295 7551 8852
1602 4200 5291 6433 7678 8975

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:07/09/23

SWARNALAXMI SERIES Dr No:203
1st Prize Rs.50000/- 625262
2nd Prize Rs.7000/- 47261
3rd Prize Rs.3500/-
14237 25541 36313 47741 58707
69607 71105 71941 82830 93721
4th Prize Rs.200/-
0822 1075 3074 5015 5918 6734 7201
7819 8114 8309
5th Prize Rs.100/-
0033 0485 2178 2954 3692 3943 4500
5078 5771 8969
6th Prize Rs.50/-
0266 1761 3505 4542 5923 7710 8717
0302 1786 3560 4625 5938 7751 8742
0310 1938 3760 4641 6161 7797 8966
0317 2150 3804 4644 6360 7874 9022
0359 2498 3807 4724 6441 8004 9163
0769 2725 3997 4795 6580 8209 9237
0871 2789 4035 4824 6599 8244 9297
0924 2806 4084 5012 6666 8261 9322
1081 2923 4172 5097 6731 8336 9892
1106 2960 4178 5487 6794 8376 9988
1116 3038 4320 5579 7096 8479
1144 3100 4339 5605 7450 8520
1169 3192 4459 5700 7593 8603
1221 3251 4465 5818 7616 8613
1279 3325 4531 5836 7676 8703

DAY - LION SERIES Dr No:62
1st Prize Rs.50000/- 135965
2nd Prize Rs.7000/- 79502
3rd Prize Rs.3500/-
13628 24503 35467 46582 57143
57805 68251 68977 81236 81489
4th Prize Rs.200/-
0166 2451 3155 3513 4343 5468 6335
8414 8875 9419
5th Prize Rs.100/-
0867 1751 1788 2260 3684 4701 4818
7706 8426 9512
6th Prize Rs.50/-
0028 1642 2929 4549 6034 7099 9107
0274 1949 3001 4640 6165 7253 9149
0309 1950 3017 4806 6204 7293 9157
0404 2082 3048 4903 6239 7514 9243
0593 2169 3489 4931 6269 7582 9290
0676 2190 3534 4992 6382 7950 9528
0801 2203 3606 5064 6441 7957 9534
0815 2245 3659 5197 6525 8039 9584
0827 2498 3669 5335 6622 8224 9806
0926 2592 3984 5402 6714 8294 9988
0967 2609 4003 5521 6715 8528
0997 2792 4174 5615 6989 8651
1036 2841 4178 5673 7014 8732
1284 2907 4252 5794 7016 8903
1481 2921 4433 5925 7097 8910

## రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు వర్షాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం ఇంటీరియల్ ఒడిస్సాలోని మధ్య భాగాలు, పరిసరాల్లోని చత్తీస్‌ఘడ్ వద్ద కేంద్రీకృతమై ఉంది. ఇది గురువారం నాటికి సగటు సముద్ర మట్టం నుండి 7.6 కిలోమీటర్ల వరకూ వ్యాపించి ఎత్తుకు వెళ్లే కొలదీ నైరుతి దిశ వైపునకు వాలి ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలోనే తెలంగాణలో మూడు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే వీలుందని పేర్కొంది. గాలి వేగం గంటకు 30 నుండి 40 కిలో మీటర్ల వరకూ ఉండవచ్చని తెలియచేసింది. కాగా రాష్ట్రంలో గడచిన 24 గంటల్లో అక్కడక్కడా చెదురుమదురు వర్షాలు కురిశాయి. రాష్ట్ర సగటు సాధారణ వర్షపాతం 8.4 మిల్లీ మీటర్లకు గాను 13.2 మిల్లీ మీటర్లు నమోదైంది. రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో 22.5 మిల్లీ మీటర్లు, పెద్దపల్లిలో 26.2 మిల్లీ మీటర్లు, భూపాలపల్లిలో 27.5 మిల్లీ మీటర్లు, కొత్తగూడెంలో 32.6 మిల్లీ మీటర్లు, మహబూబాబాద్‌లో 17.4 మిల్లీ మీటర్లు, కరీంనగర్‌లో 22.3 మిల్లీ మీటర్లు, సిరిసిల్లాలో 20.4 మిల్లీ మీటర్లు, కామారెడ్డిలో 19.8 మిల్లీ మీటర్లు, సంగారెడ్డిలో 18.9 మిల్లీ మీటర్లు, మల్కాజిగిరిలో 19.5 మిల్లీ మీటర్లు, హైదరాబాద్‌లో 22.3 మిల్లీ మీటర్లు, ములుగు జిల్లాలో 36.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

# హోంగార్డు వ్యవస్థలో శ్రమ దోపిడీ

### రవీందర్ ఆత్మహత్యాయత్నం ఘటనపై సమగ్ర దర్యాప్తు జరగాలి

### కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (సైదాబాద్), సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** గోషామహల్ పోలీసు గ్రౌండ్స్‌లోని హోంగార్డుల ప్రధాన కార్యాలయం వద్ద మంగళవారం ఆత్మ హత్యాయత్నం చేసి సంతోష్‌నగర్‌లోని డిఆర్‌డిఓ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హోంగార్డు రవీందర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి గురువారం ఆసుపత్రికి వచ్చారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. అనంతరం రవీందర్ కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ హోంగార్డు రవీందర్ ఆత్మహత్య సంఘటనపై సమగ్రమైన దర్యాప్తు జరగాలన్నారు. హోంగార్డు వ్యవస్థలో శ్రమ దోపిడీ జరుగుతున్నదని, కనీస హక్కులు కూడా అమలు కావడం లేదన్నారు. హోంగార్డులందరిని రెగ్యులరైజ్ చేస్తామని శాసనసభలో ముఖ్యమంత్రి చెప్పారని, అయిదున్నర సంవత్సరాలు గడుస్తున్నా నేటికి కూడా ఆ హామీ అమలుకు నోచుకోలేదన్నారు. వారిని రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

**ఆసుపత్రి వద్ద హోంగార్డుల ఆందోళన..**

అపోలో ఆసుపత్రి వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్న హోంగార్డులు ఆసుపత్రి వద్ద రోడ్డుపై బైఠాయించి న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగారు. హోంగార్డులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, రవీందర్ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేశారు. పలువురు హోంగార్డులు మాట్లాడుతూ న్యాయమైన హక్కుల సాధనకోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమను ఉద్యోగాలు పోతాయని అధికారులు బెదిరిస్తున్నారన్నారు. తమ కొడుకు ఆత్మహత్య చేసుకునేంత పరికివాడు కాదని హోంగార్డు రవీందర్ తల్లిదండ్రులు కృష్ణవేణి, పాపయ్య అన్నారు. ఆసుపత్రి వద్ద వారు మాట్లాడుతూ అసలు అక్కడ ఏం జరిగిందో ఎవరు కరెక్ట్‌గా చెప్పడం లేదన్నారు.

**నా భర్తను బతికించండి..**

హోంగార్డులందరి కోసం తన ప్రాణాలు త్యాగం చేయడానికి సిద్దపడిన తన భర్త రవీందర్‌ను బతికించాలని అతని భార్య సంధ్య విలపించారు. తన భర్తను ఎలాగైన బతికించాలని, తన కుటుంబానికి ప్రభుత్వం, అధికారులు న్యాయం చేయాలని ఆమె కోరారు. ధర్మరక్ష సంస్థ వ్యవస్థాపకుడు చీకోటి ప్రవీణ్‌కుమార్ అపోలో ఆసుపత్రి వద్దకు వచ్చి హోంగార్డు రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి తాము అండగా ఉంటామని, ధర్మరక్ష సంస్థ నుంచి లక్ష రూపాయలను బాధిత కుటుంబానికి అందజేస్తామని ప్రకటించారు.



హోంగార్డు రవీందర్ కుటుంబసభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

## కథలు కంచికి - కెసిఆర్ ఫాంహౌజ్‌కి..

### 'ఎక్స్' వేదికలో టిపిసిసి చీఫ్ రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికలో బిఆర్‌ఎస్ అధినేత, సిఎం కెసిఆర్‌ను విమర్శిస్తూ ట్వీట్ చేశారు. 24 గంటలు కరెంటు అన్నాడు లాగ్ బుక్ చూస్తే పట్టుమని పది గంటల కరెంటులేదు. రైతులకు ఎరువులు ఫ్రీ అన్నడు గంటల తరబడి క్యూలో నిలబెట్టాడు. "కథలు కంచికి -కెసిఆర్ ఫాం హౌజ్"కి అంటూ వ్యంగోక్తిగా ట్వీట్ చేశారు. రేవంత్‌రెడ్డి తన ట్వీట్‌ను అనగనగా ఒక కెసిఆర్ వరి వేస్తే ఉరి అన్నాడు. కానీ ఆయన తన 150 ఎకరాల్లో వరి పంట వేశాడు అంటూ ఎక్స్ వేదికపై ఆసక్తిగా చిన్నపిల్లలకు చెప్పే కథలా మొదలుపెట్టి అందరిలో ఆసక్తిని రేపారు.

# 15న 9 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో తరగతులు షురూ

### ప్రారంభించనున్న ముఖ్యమంత్రి కెసిఆర్

### తగిన ఏర్పాట్లు చేయాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 15న ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా 9 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో తరగతుల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను చేయాలని ఆయా కాలేజీల ప్రిన్సిపాల్స్‌ను, అధికారులను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. ఈ ఏడాది కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయశంకర్‌భూపాలపల్లి, కుమ్రుంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాంమెడికల్ కాలేజీల్లఓ చేరే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఉండేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేవించారు. ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయంలో గురువారం వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి హరీశ్‌రావు సమీక్ష నిర్వహించారు.

సమావేశంలో హెల్త్‌కేర్ ట్రస్ట్ ఛైర్మన్ సుధాకర్ రావు, హెల్త్ సెక్రటరీ రిజ్వీ, డీఎంఈ రమేష్‌రెడ్డి, హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు, వైద్య విధానపరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, కాళోజీ హెల్త్ వర్సిటీ వీసీ కరుణాకర్‌రెడ్డి, నిమ్స్ డైరక్టర్ బీరప్ప తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడంతోపాటు తెలంగాణ విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేసేందుకు సీఎం కేసీఆర్ జిల్లాకొక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి చెప్పారు. గతేడాది ఒకే వేదిక నుంచి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా 8 మెడికల్ కాలేజీల్లో తరగతులను ప్రారంభించినట్టుగా.. ఈ నెల 15న మరో 9 మెడికల్ కాలేజీల్లో తరగతులను ప్రారంభిస్తున్నట్టు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఇందుకు దటిన ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కాలేజీల ప్రిన్సిపాల్స్ అందుబాటులో ఉండి అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. శుక్రవారం మరోసారి సమావేశమై ఏర్పాట్లపై పర్యవేక్షించాలని కాళోజీ వర్సిటీ వీసీ, డీఎంఈలను మంత్రి ఆదేశించారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు తెలంగాణలో కేవలం 5 మెడికల్ కాలేజీలు ఉండగా.. తాజాగా ప్రారంభించే 9 మెడికల్ కాలేజీలను కలుపుకొని ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 26కి చేరిందని చెప్పారు. కొత్తగా 900 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చినట్టు మంత్రి తెలిపారు. 2014లో 850 మెడికల్ సీట్లు అందుబాటులో ఉంటే.. ప్రస్తుతం 3915 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

**12న మరో 100 ఆరోగ్య మహిళా కేంద్రాలు ప్రారంభం**

మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం సీఎం కేసీఆర్ ప్రారంభించిన ఆరోగ్య మహిళా కేంద్రాలను మరో 100 కేంద్రాలకు విస్తరించాలని నిర్ణయించినట్టు మంత్రి తెలిపారు. ఈ నెల 12న మరో 100 మహిళా ఆరోగ్య క్లినిక్‌లను ప్రారంభించాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న 272తోపాటు అదనంగా 100 కలిపి 372కి చేరనున్నాయని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు ఆరోగ్య మహిళ ద్వారా 2,78,317 మందికి స్క్రీనింగ్ నిర్వహించి.. అవసరం ఉన్న 13,673 మందిని ఆసుపత్రులకు తీసుకెళ్లినట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 5204 స్టాఫ్‌నర్స్ రిక్రూట్‌మెంట్ ఫలితాలు త్వరగా విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఎన్‌ఎంల పీఆర్‌సీ, ఏరియర్స్ వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో మంజూరు చేసిన డీఎంహెచ్‌వోల నియామకాలకు సంబంధించిన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు.



గురువారం ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

## అందుకే దేవాలయానికి వెళ్లలేదు..

### కర్ణాటక సిఎం సిద్ధరామయ్య వివాదాస్పద వ్యాఖ్యలు

**బెంగళూరు, సెప్టెంబరు 7:** సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు ఇండియా కూటమిని రాజకీయంగా విమర్శలకు గురిచేస్తున్న క్రమంలో కర్ణాటక సిఎం సిద్ధరామయ్య కూడా వివాదాస్పదంగా మాట్లా డారు. చొక్కా తీసే యాలని అడిగినందుకు కేరళలోని దేవాలయానికి తాను వెళ్లలేదని చెప్పారు.



ఒకానొకసారి కేరళలో ఓ దేవాలయానికి వెళ్లాను. ఆలయంలోకి ప్రవేశం చాలంటే తాను చొక్కా తీసేయాలని కోరారు. నేను దేవాలయంలోకి వెళ్లడమే మానేశాను. గుడి బయట నుంచే ప్రార్థించాలని వారు నాకు చెప్పారు. నన్న ఒక్కడినే చొక్కా తీసేయాలని కోరారు తప్పా అక్కడ ఉన్న ఎవ్వరినీ అడగలేదు. దేవుడి ముందు ఇది చాలా అమానవీయమైన పద్ధతి. భగవంతునికి అందరూ సమానవే' అని సిద్ధరామయ్య అన్నారు. రాష్ట్రంలో నిర్వమిస్తున్న నారాయణ గురు 169వ జన్మదిన ఉత్సవాల్లో ఆయన ఈ మేరకు మాట్లాడారు.

దక్షిణాది రాష్ట్రాల్లో దేవాలయంలోకి ప్రవేశించే ముందు చొక్కా తీసివేయడం ఆనవాయితీగా వస్తోంది. శరీరంపై చొక్కాకు బదులు భుజాల మీదుగా అంగవస్త్రాన్ని ధరిస్తారు. సాంప్రదాయంగా ఈ విధానం అమల్లో ఉంది. సనాతన ధర్మంపై డిఎంకె నాయకుడు ఉదయనిధి స్టాలిన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

సనాతన ధర్మాన్ని డెంగ్యూ మలేరియా, కరోనా వంటి రోగాలతో పోల్చారు. దానిని వ్యతిరేకించడం కాదు, పూర్తిగా నిర్మూలించాలని అన్నారు. ఈ పరిణామాల అనంతరం కర్ణాటక నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కుమారుడు ప్రియాంక ఖర్గే కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. దీనిపై సనాతనీయుల మారణహోమానికి పిలుపునిస్తున్నారని బిజెపి ఆరోపించడంతో దేశస్థాయిలో పెద్దఎత్తున రాజకీయ దుమారం రేగింది.

## అమెరికా మంత్రి ఉండగానే డ్రోన్ల దాడి

### ● ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి.. 17 మంది మృతి

**క్కీవ్, సెప్టెంబరు 7:** రష్యాపై యుద్ధానికిగాను ఉక్రెయిన్‌కు వందకోట్ల డాలర్ల కొత్త అమెరికా ఆర్థికసాయం ప్రకటించిన తరుణంలోనే రష్యా మూకుమ్మడిగా చేసిన క్షిపణి దాడిలో 17 మంది పౌరులు చనిపోయారు. డజన్లకొద్దీ పౌరులు తీవ్ర గాయాలపాలయ్యారు. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. వరుసగా నాలుగు సార్లు ఉక్రెయిన్‌లో అమెరికా విదే శాంగ మంత్రి పర్యటించారు. అయితే ఆసిరి కోస్టియాటినివ్కా నగరంలో రష్యా చేసిన దాడిని అమెరికా తీవ్రంగా పరిగణిస్తోంది. డోనెట్స్క్ ప్రాంతంలో ఉన్న ఈ నగరం మార్కెట్‌ప్లేస్‌గా ఉంటుంది. 18 నెలల రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో అత్యంత ప్రమాదకర బాంబింగ్ జరిగిన ప్రాంతం ఇదే. పౌరుల ప్రాంతాలపై దాడులు నిర్వహించకూడదన్న యుద్ధతంత్రాన్ని కూడా రష్యా విస్మరిస్తోందని అధ్యక్షుడు జెలెన్స్కీ మీడియా సమావేశంలో పాల్గొన్న సందర్భంగా అన్నారు. ఆ ప్రాంతాలకు సమీపంలో ఎక్కడా కూడా మిలిటరీ యూనిట్లు లేవు. రష్యా డ్రోన్ దాడుల్లో 32 మంది గాయపడ్డారని జెలెన్స్కీ చెప్పారు. రష్యా ఉక్రెయిన్‌పై చేస్తున్న దుర్మార్గపు దాడుల వల్లనే అమెరికా జోక్యం చేసుకోవాల్సి వస్తోందని, ఉక్రెయిన్ ప్రజలకు అమెరికా మద్దతుగా నిలుస్తుందని అన్నారు. మొత్తం 175 మిలియన్ డాలర్ల సాయం అందిస్తామని, ఆయుధ సామగ్రి పరంగానే ఈ సాయం ఉంటుందని అన్నారు. మరో 100 మిలియన్ డాలర్లు గ్రాంట్ల రూపంలో అందిస్తామని, ఉక్రెయిన్ అదనపు ఆయుధ సామగ్రిని కొనుగోలుకు ఈ సాయం అందుతుందని అమెరికా రక్షణ శాఖ వెల్లడించింది.



## పాక్ సరిహద్దు చెక్‌పోస్టులపై ఉగ్రవాదుల దాడి

### నలుగురు మృతి, ఏడుగురికి గాయాలు

**కరాచి, సెప్టెంబరు 7:** పాకిస్థాన్ వాయవ్య ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో నలుగురుసైనికులు చనిపోగా మరో ఏడుగురు ఇతరులు మృతిచెందారు. తాలిబన్ మిలిటెంట్లు రెండు సరిహద్దు చెక్‌పోస్టులపై దాడిచేసారు. ఖైబర్ ఫక్తూన్‌క్వాప్రాదేశికంలోని చిత్రాల్‌జిల్లాలో ఈసంఘటన జరిగినట్లు ఆర్మీ ప్రకటించింది. భారీ సంఖ్యలో ఉగ్రవాదులు అత్యాధునిక ఆయుధాలతో రెండుమిలిటరీ పోస్టులపై దాడికి తెగబడ్డారని, చిత్రాల్‌జిల్లాలోని ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లోనే ఈ దాడులు జరిగినట్లు వెల్లడించింది.దాడిలో నలుగురు సైనికులు సాహసోపేతంగాపోరాడారని, ముష్కరులు ముట్టడించి కాల్చివేసినట్లు తెలిపారు. అయితే సాయుధదళాలు ఆప్రాంతాన్ని మొత్తం గాలిస్తున్నాయని,మరికొందరు ఉగ్రవాదులు ఎవరైనా ఉన్నారేమోనన్న భావనతో ఎక్కడ నక్కిఉన్నా పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు. కాల్పుల్లో మొత్తం 12 మంది ఉగ్రవాదులు నరకానికి వెళ్లారని, మరికొందరు ఉగ్రవాదులు తీవ్రంగా గాయపడినట్లు ఆర్మీ పిఆర్ఓ వెల్లడించారు. నిషేధిత టిటిపి ఉగ్రవాదసంస్థ ఈ కాల్పులకు తెగబడిందని, ఓట్సాయ్ సెక్యూరిటీ చెక్‌పోస్టులో ఇద్దరు సైనికులు చనిపోగా మరో ఇద్దరు జంజీ రీత్ సెక్యూరిటీచెక్‌పోస్టులో చనిపోయారని, అక్కడే మరో నలుగురు తీవ్రంగా గాయపడినట్లు ఆర్మీ వెల్లడించింది. నాలుగు హెలికాప్టర్లు ఈ పరిస్థితిని కట్టడిచేసేందుకు అత్యవసరంగా చిత్రాల్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయ్యాయి. చిత్రాల్‌ప్రాంతంలో పౌరులు సైనికులకు సంపూర్ణ సహ కారం ఇస్తున్నారని అందువల్లనే ఉగ్రవాదులను కట్టడిచేయగలిగినట్లు ఆర్మీ పిఆర్ఓ చెప్పారు.

## పార్లమెంటరీ కామర్స్ కమిటీ సభ్యుడుగా నామా నాగేశ్వరరావు నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 7:** వాణిజ్య శాఖకు సంబంధించిన పార్లమెంటరీ స్టాండ్ కమిటీ సభ్యులుగా బిఆర్‌ఎస్ లోక్‌సభ పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాజ్యసభ సెక్రటేరియట్ నుంచి అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. నామాను పార్లమెంటరీ కామర్స్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అభినందనలు తెలిపారు. నామా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## భారతజాతి ఐక్యతకు బిజెపి ప్రమాదకారి

### సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క

### మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటన

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** భారతదేశం విచ్ఛిన్నం కావాలని బిజెపి చూస్తున్నది భారతజాతి ఐక్యతకు బిజెపి ప్రమాదకారిగా మారిందని సిల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. ఏఐసిసి అగ్రనేత రాహూల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర ఏడాది అయిన సందర్భంగా ప్రథమవార్షికోత్సవం పురస్కరించుకోని గురువారం మహేశ్వరం నియోజకవర్గం కొత్తపేటలో జరిగిన కార్యక్రమానికి భట్టీ విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ మతంపేరుతో ప్రజలను విడదీసి ఓట్లు పొంది అధికారంలోకి రావాలని బిజెపి చేస్తున్న కుట్రలు ప్రజలు తిప్పికొట్టాలని ఆయన కోరారు. బహుళజాతి సంస్థలకు కేంద్రం దోచిపెడుతుందని పేదలపై అనేక పన్ను భారం మోపి ధరలు పెంచి కనీసం నిత్యవసరాలు కూడా కొనలేని పరిస్థితికి చేర్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.దేశసంపదను ప్రజలందరికి సమానంగా పంచాలని కాని కొన్ని కార్పోరేటు సంస్థలకు దోచిపెడుతున్నది బిజెపి ప్రభుత్వం అని ఆయన ఆరోపించారు. దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తి భారతీయుడే అని జాతి నిర్మాణం కోసం అందరు పనిచేయాలనే సంకల్పంతో రాహూల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర చేశారని అన్నారు.

# ఏజెన్సీలో వైద్యం దయనీయం..జడ్డీనే అంబులెన్స్!



### అడవిబిడ్డల చెంతకు చేరని ప్రభుత్వ వైద్యం

### నిండుగర్భిణిని వాగు దాటించిన ఆదివాసీలు

**చర్ల, ప్రభాతవార్త:** ఆమె.. ఓ నిండు చూలాలు ఒక్కసారిగా పురిటినొప్పులు రావడంతో కుటుంబసభ్యులు హాస్పిటల్ తరలించాలని సంకల్పించారు. గ్రామంలో ఎటువంటి వైద్య సదుపాయం లేదు. అందుబాటులో ఆశా వర్కర్స్ కానీ, ఏఎన్‌ఎం కానీ లేరు. అంబులెన్స్ సదుపాయం లేదు. ఏమి చెయ్యాలో పాలుపోనిస్థితి.. ఇంతలోనే జోరువాన.. ఎటువంటి పరిస్థితిలోనైనా ఆమెను హాస్పటల్‌కి తరలించాలనే సంకల్పం. ఇక చేసేది ఏమిలేదు అనుకున్నారు. మంచానికి నాలుగు వైపులా తాళ్లు కట్టారు. మధ్యలో ఓ కర్రను అమర్చారు. అందులో గర్భవతిని పడుకోబెట్టారు. ఇక ఆదివాసీ అంబులెన్స్ (జడ్డీ)కి పని చెప్పారు. సుదూర ప్రాంతమైన సత్యనారాయణపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించేందుకు ఉపక్రమించారు. కటుంబసభ్యులు జడ్డీకి అమర్చిన కర్ర సాయంతో ఆమెను మోసుకుంటూ నడక సాగించారు. ఈ క్రమంలో వాగు సాగుతుంది. అయినా ఎటువంటి ఆందోళన చెందకుండా వాగు దాటించి సురక్షితంగా హాస్పటల్‌కి తరలించారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దు రాష్ట్రంలోని కొరకట్ పాడు ఆదివాసీ గ్రామం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని బోదెనెల్లి పంచాయతీ పరిధిలోని కొరకట్ పాడు గ్రామానికి చెందిన కట్టం కోసి(20) నిండు గర్భిణీకి పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను సమీపంలో సత్యనారాయణపురం వైద్యశాలకు జడ్డీ కట్టి హాస్పిటల్‌కి తరలించారు. ఈమెకు గత నెల 13న డెలివెరీ డేట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఆమెకు ముందుగానే నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు జడ్డీ కట్టి ఆమెను హాస్పటల్‌కి తరలించారు. మొదట బోదనెల్లి తరలించి అక్కడ నుంచి మ్యాజిక్ సాయంతో సత్యనారాయణపురం వైద్యశాలకు తరలించారు. వైద్య పరిక్షలు నిర్వహించి, బీపీ ఎక్కువగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా హాస్పటల్‌కి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడ చికిత్స పొందుతుంది.

**పర్యవేక్షణ లోపమా? వైద్యశాఖ నిర్లక్ష్యమా..**

ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు వైద్యం అందని ద్రాక్షలా మారింది అనడంలో ఎటువంటి సంకోచం లేదు. వైద్యశాఖలో పనిచేస్తున్న సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించడం లేదన్న దానికి నిదర్శనమే నేటి పరిస్థితి. వర్షకాలం దృష్టిలో ఉంచుకొని గర్భిణీలను డెలివరీకి ముందే సమీపంలోని వైద్యశాలలో ఉంచి చికిత్సలు నిర్వహించాలని, ఉన్నతాధికారులు స్పష్టమైన అదేశాలు ఇచ్చారు. అయినా వైద్యశాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇటువంటి పరిస్థితి నెలకొంది. ఏజెన్సీ ప్రాంతంలో ఇటువంటి పరిస్థితులు గతంలో కూడా చోటుచేసుకున్నాయి. అయినా వైద్యశాఖలో కాని స్థానికంగా పనిచేస్తున సిబ్బందిలో కానీ ఎటువంటి మార్పులు కనిపించడం లేదు. అటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకీ అభివృద్ధి సాధిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా నేటికి మారుమూల గ్రామాలలో నివసించే ప్రజానికానికి వైద్యం అందని ద్రాక్షలా మిగిలింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆదివాసీలు తమ ప్రాణాలను పణంగా పెట్టి నిండుచూలాలను జట్టీ కట్టి హాస్పటల్‌కి తరలించకపోతే ఆమె ప్రాణానికే ముప్పు వాటిల్లేది. ఒక వేళ ఆమెకు అనారోగ్య పరిస్థితి నెలకొని ప్రాణాలకు ప్రమాదం వాటిల్లితే అందుకు బాధ్యులు వైద్యశాఖ అధికారులా సిబ్బందా బాధ్యత వహించేది అనే సందేహం ఇక్కడి ప్రజానికం మదిలో మొదలిన ప్రశ్న..

**మగబిడ్డకు జన్మనిచ్చిన కోసి**

వైద్యసదుపాయం లేక ఏజెన్సీ ప్రాంతం నుండి వాగులు వంకలు దాటుతూ జడ్డీపై కుటుంబసభ్యుల సహకారంతో సత్యనారాయణపురం పీహెచ్‌సీకు చేరుకున్న కోసి ఆరోగ్యం విషమంగా ఉండడంతో వైద్యాధికారుల సూచనల మేరకు భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించి బీపీ అధికంగా ఉండడంతో సాయ శక్తులా ప్రయత్నించి ఎట్టకేలకు బీపీ సాధారణ స్థాయికి తీసుకువచ్చారు. అనంతరం కోసి వైద్యుల సహాయంతో 2.5 కేజీల బరువు కలిగిన మగబిడ్డకు సుమారు రాత్రి 9 గంటలకు జన్మనిచ్చింది. అయితే తల్లి ఆరోగ్యం కొంత ఆందోళనకరంగా ఉండడంతో 24 గంటల పాటు ఐసీయూలో ఉంచి అబ్జర్వేషన్ చేయనున్నట్లు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ముదిగొండ రామకృష్ణ తెలియజేశారు.

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం
మిషన్ భగీరథ సర్కిల్ :: ఖమ్మం
(S.C బాలుర హాస్టల్ పక్కన, రామాలయం వీధి, NSP క్యాంప్, ఖమ్మం)
టెండర్ ప్రకటన నం. 20/2వ పిలుపు/Prov.DW to East Lokavaram/2023-24 తేది: 05.09.2023
ఖమ్మం జిల్లా కల్లూరు మండలం ఈస్ట్ లోకవరం (గ్రా & GP) యొక్క OHSR కు నీరు అందించడానికి కొత్త పైప్‌లైన్ నెట్ వర్క్ మరియు సబ్ మెర్సిబుల్ మోటార్ పంప్ సెట్ బోర్‌వెల్ యొక్క సరఫరా, మరియు అందవేత మరియు బోర్‌వెల్ డ్రిల్లింగ్ "పనికి అర్హులైన సివిల్ కాంట్రాక్టరుల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాంలో బిడ్స్ కోరబడుతున్నవి. అంచనా వ్యయం రూ.15.50 లక్షలు". షెడ్యూల్స్ వెబ్‌సైట్ https://tender.telangana.gov.in లో 08.09.2023 నుండి 15.09.2023 మ.3.00గం. వరకు అందుబాటులో ఉండును. బిడ్స్ 15.09.2023 సా.4.00గం.కు తెరువబడును.
DIPR.No.1564-DP/CL/Advt/1/2023-24 తేదీ: 07.09.2023 సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, మిషన్ భగీరథ సర్కిల్, ఖమ్మం.

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం
మిషన్ భగీరథ సర్కిల్ :: ఖమ్మం
(S.C బాలుర హాస్టల్ ప్రక్కన, రామాలయం వీధి, NSP క్యాంప్, ఖమ్మం)
టెండర్ ప్రకటన నం. 26/O&M of CPWSS కామేపల్లి/2023, తేది: 05.09.2023
ఖమ్మం జిల్లాలో కామేపల్లి మండలం యొక్క కామేపల్లి మరియు 51 ఇతర నివాస సముదాయాలకు CPWS పథకం ఆపరేషన్ మరియు నిర్వహణ పనికి అర్హులైన సివిల్ కాంట్రాక్టరుల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాంలో బిడ్స్ కోరబడుతున్నవి. (01.11.2023 నుండి 31.03.2024 వరకు) షెడ్యూల్స్ వెబ్‌సైట్ https://tender.telangana.gov.in లో 08.09.2023 నుండి 22.09.2023 మ.3.00గం. వరకు అందుబాటులో ఉండును. బిడ్స్ 22.09.2023 సా.4.00గం.కు తెరువబడును.
DIPR.No.1566-DP/CL/Advt/1/2023-24 తేదీ: 07.09.2023 సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్.

వార్త

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.

-రమణ మహర్షి

# అమలుకాని చట్టాలతో అభాసుపాలు!

జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసం ఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏ మాత్రం సమంజసంకాదు. యావత్ మానవాళి జీవనాన్ని ఛిన్నాభిన్నం చేసిన కరోనా రక్కసి ఛాయలు ఇంకా వదిలిపోలేదనే చెప్పొచ్చు. అక్కడక్కడ రకరకాల రూపంలో కన్పిస్తూనే ఉన్నది. మరొకపక్క సీజన్ మారినప్పుడల్లా వచ్చే వ్యాధులు విజృంభిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా డెంగ్యూ దేశవ్యాప్తంగా లక్షలాది మందికి సోకింది. వీటన్నింటి కంటే మించి కేన్సర్ వ్యాధి విస్తరించడం పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అసలు భారత్‌లో ప్రజారోగ్యం కాపాడడంలో ఎంత సమర్థవంతంగా వైద్యవ్యవస్థ ఉందో మొన్న కరోనా టైమ్‌లో బయటపడింది. ఎందుకోఏమోకానీ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వైద్యరంగానికి పాలకులు అవసరం మేరకు నిధులు కేటాయించడంలో, మౌలిక వసతులు కల్పించడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. కరోనా రక్కసి విజృంభణ సమయంలో కనీస వసతుల సంగతి దేవుడెరుగు. ప్రాణవాయువు అందక ఎందరి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయంటే మన వైద్యవ్యవస్థ ఎలావుందో చెప్పకనే చెబుతుంది. వైద్యం సంగతి దేవుడెరుగు. కనీస వ్యాధులు సోకకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారు. సాధారణ ప్రజలకన్నా నిత్యం సిగరెట్లు, బీడీలు, గుట్కా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించేవారిలోనే కేన్సర్ లాంటి వ్యాధులు వేగంగా వ్యాప్తి చెంది ప్రాణాలు హరిస్తున్నాయని వైద్యనిపుణులు స్పష్టం చేస్తున్నారు. పొగతాగే వారేకాదు వారు పీల్చివదిలేసిన బీడీ, సిగరెట్ పొగలను పీల్చినవారు కూడా అధిక సంఖ్యలో రోగాలబారినపడి మరణిస్తున్నారు. ఇలా పరోక్షంగా దాదాపు పదిలక్షల మందికిపైగా యేటా అసువులు బాస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కలు వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పొగాకు, దాని ఉత్పత్తులు ఏ రూపంలో తీసుకున్నా ఊపిరితిత్తుల్లో రకరకాల వ్యాధులు సోకుతున్నాయి. ఈ పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నా అవి ఆచరణకు నోచుకోవడం లేదు. ఇందుకు ప్రధాన కారణం పాలకుల్లో త్రికరణశుద్ధి లేకపోవడమే. అలాని పొగాకు ఉత్పత్తుల నిషేధం విషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలుగూర్చి పట్టించుకోవడం లేదు. అసలు చట్టాలు చేసే ముందు ఇలాంటి విషయాల్లో సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి నష్టం? మరెవరికి ఉపయోగం? నష్టపోయినవారిని ఎలా ఆదుకోవాలి? ఆ అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు ఆ చట్టాన్ని అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం ఏనాడో చేసిన చట్టం నేటికీ అమలుకు నోచుకోలేదు. ప్రపంచవ్యాప్తంగా ధూమపానంలో దాదాపు 130 కోట్ల మందికిపైగా మునిగితేలుతున్నారు. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడుతున్నారు. ఇందులో బీడీలు తాగే వారే ఎక్కువమంది ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. ఒక్క భారత్‌లోనే 2030 నాటికి ఇరవైఐదు లక్షల మందికిపైగా ఈ వ్యసనానికి బలికాకతప్పదని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సిగరెట్ పొగలో 4,500 ప్రమాదకరమైన విషవాయువులు ఉన్నట్లు గుర్తించారు. దీనిని పారద్రోలేందుకు చట్టాలు చేసినా అందువల్ల ఉపాధికోల్పోయేవారి గూర్చి పట్టించుకోకపోవడంతో ఆ చట్టాలు కాగితాలకే పరిమితమయ్యాయి. వాస్తవంగా చూసినా బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నది. అడవుల్లో ఉన్న లక్షలాది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకు సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా పొగాకు ఉత్పత్తులను, వినియోగాన్ని తగ్గించాలనుకోవడం అవివేకమే అవుతుంది. పొగాకు మూలంగా సంభవిస్తున్న అర్థాంతర మరణాల వల్ల కోటిముప్పైరెండు లక్షల కోట్ల వరకు దేశం నష్టపోతున్నదని అంచనా. విషతుల్యమైన ఈ పొగాకు సాగులో భారత్ ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉంది. ఇప్పటికీ దేశంలో పదకొండు లక్షల ఎకరాల్లో పొగాకును పండిస్తున్నారు. దాదాపు ఆరువేలఐదువందల కోట్ల రూపాయలకుపైగా విదేశీ మారకద్రవ్యాలను సంపాదిస్తున్నదని పొగాకు బోర్డే చెప్పుకుంటున్నది. మరొకపక్క ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వమే లైసెన్సులు ఇచ్చి వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూ మరొకపక్క నిషేధిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి. దేశంలో మంచినీరు దొరకని ప్రదేశాలు ఉన్నాయేమో కానీ సిగరెట్లు, బీడీలు దొరకని గ్రామాలు,ప్రదేశాలు లేవు. పొగాకుపై ఆధారపడి ప్రత్యక్షంగానో, పరోక్షంగానోదాదాపు నాలుగున్నర కోట్ల మంది జీవిస్తున్నారు. వీరిలో పొగాకు పండించే రైతులు అరవైలక్షల మందికిపైగా ఉండగా మరో రెండు కోట్లమంది కూలీలు పొగాకు సాగులో పని చేస్తున్నారు. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. అమలు చేయలేని, ఆచరణ సాధ్యం కానీ చట్టాలు చేస్తే నవ్వులపాలవుతారు.

# అక్షరాస్యత ప్రయోజనాలపై అవగాహన పెంచాలి

ప్రజలు నేటికి కిందిస్థాయిలో ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, విధానాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. బడిబయట పిల్లలసంఖ్య ఇప్పటికీ ఆందోళనకరంగా ఉంది. ప్రపంచబ్యాంకు ప్రకారం 2020నాటికి 6,545,825 మంది ప్రాథమిక వయస్సు పిల్లలు బడిబయట ఉన్నారు. అక్షరాస్యత సాధించడంలో తల్లిదండ్రుల మద్దతులేకపోవడం, చదువుమానేయడం, అభ్యాసంలో వైకల్యాలు, ఆర్థికఇబ్బందులు, పాఠ్యపుస్తకాలలోని పాఠాలను అర్థంచేసుకోవడంలో ఇబ్బంది,ఆడపిల్లలపట్ల వివక్ష వంటి పలుఅంశాలు అడ్డంకిగా ఉన్నాయి. విద్యవల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉంది.



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

అక్షరాస్యత అంటే చదవడం,రాయడం, సంఖ్యా నైపుణ్యాల పెంచుకోవడానికే కాదు జీవితాన్ని ఫలవంతం చేసుకోవడానికి అని యునెస్కో (యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్ సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్) తొలిగా 1965లో ఆలోచన చేసింది. ఆ తర్వాత ఇరాన్‌లోని టెహ్రాన్‌లో జరిగిన నిరక్షరాస్యత నిర్మూలనపై మంత్రిత్వశాఖ ప్రపంచ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈఅంశాన్ని చర్చకు తీసుకువచ్చింది.ఆ తర్వాత 1966వ సంవత్సరంలో యునెస్కో జనరల్ కాన్ఫరెన్స్ సెప్టెంబర్ 8వ తేదీన ప్రపంచ లేదా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించింది.అక్షరాస్యత అంటే చదవడం,రాయడం,సంఖ్యాశాస్త్రం తెలుసుకోవడానికే కాదు మూఢత్వం నుంచి మనిషి విముక్తి కావడానికి దోహదపడుతుందని కూడా యునెస్కో ప్రకటించింది. కాని ప్రపంచవ్యాప్తంగా ఎన్నిదేశాలు ఈ ప్రాధాన్యతను గుర్తించి ఆచరణలో పెట్టాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.2023 సంవత్సరంపు తాజా సమాచారం ప్రకారం 204ప్రపంచ దేశాల సగటు అక్షరాస్యత శాతం 86.3 శాతం. మొత్తం 132 దేశాలలో గ్రీన్‌లాండ్, ఉత్తరకొరియా, ఉజ్బె కిస్థాన్ అనేమూడు దేశాలలో మాత్రం నూరు శాతం అక్షరాస్యత కలిగి ఉన్నాయి. ఆ తర్వాత వరుసగా 99.97 శాతంతో ఉక్రె యిన్, 99.92 శాతంతో శాన్‌మేరినో,99.89 శాతంతో లెవియా, 999.89 శాతంతో ఎస్టోవియా, 99.83 శాతంతో జెకో రిపబ్లిక్,99.82 శాతంతో లిథియానియా, 99.80 శాతంతో తజకిస్థాన్, 99.77 శాతంతో అజర్‌బైజాన్, 99.78 శాతంతో కజికిస్థాన్ దేశాలు తర్వాత స్థానంలో ఉన్నాయి. అత్యల్ప అక్షరాస్యత రేటు కలిగిన10దేశాలు ఎక్కువగా ఆఫ్రికా ఖండంలోనే ఉన్నాయి. నైజర్,గినియా, సౌత్ సుడాన్, మాలి,సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, బుర్కినా,ఫాసో, సోమాలియా, ఆఫ్ఘానిస్థాన్, బెనిన్,చాద్ దేశాలు అత్యల్ప అక్షరాస్యత రేటును కలిగి ఉన్నాయి. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఏవిధంగా జరుపుకోవాలో కూడా యునెస్కో తెలియచేసింది.అందులో మొదటిది రీడథాన్ నిర్వహించడం.అంటే మీ స్నేహితులు, కుటుంబ సభ్యులు, పొరుగువారిని సమీ కరించి రీడథాన్‌ను నిర్వహించడం. ఇందులోపాల్గొనేవారు కొంత సమయం లేదా కొన్ని పేజీలు చదవమని నిర్దేశించడం. ఆపైవారు చదివిన వాటి గురించి చర్చించేలా వారిని ప్రోత్సహించడం.రెండో అంశం పుస్తకాలను దానం చేయడం. పుస్తక విరాళాలను అంగీక రించే మీస్థానిక లైబ్రరీలేదా కమ్యూనిటీ సెంటర్‌ను ఎక్కడఉందో తెలుసుకొని మీ పాతపుస్తకాలలో కొన్నింటిని విరాళంగా ఇవ్వడం. మీరు మీ ప్రాంతంలోని వెనుకబడిన పాఠశాలలకు కొత్తపుస్తకాలను అందించడం ద్వారా అక్షరాస్యతకు మద్దతు ఇవ్వవచ్చు.మూడో అంశం పుస్తకాల షాపును సందర్శించడం.మీకు ఇష్టమైన పుస్తకాల షాపుకు వెళ్లడం,మీకు ఆసక్తిని కలిగించే పుస్తకాలను కొనుగోలు చేయడం. అదేవిధంగా మీ ప్రాంతంలోని పుస్తక వ్యాపారాలకు మద్దతు ఇవ్వడం ప్రోత్సహించాలి. నాలుగో అంశం కొత్త భాష నేర్చుకోవడం. అక్షరాస్యత నైపుణ్యాలను మెరుగుపరచడానికి కొత్త భాషనేర్చుకోవడం గొప్పమార్గం. ఆన్‌లైన్‌లో మీరు నేర్చుకోవాలను కొనేభాషకు కోర్సుల వివరాలు తెలుసుకొని నేర్చుకోవడం ప్రారంభించాలి. మీరునేర్చుకొనే భాషలో చదవడం, రాయడం, మాట్లాడటం ప్రారంభించాలి. అయిదో అంశం లైబ్రరీలో వలంటీర్‌గా చేరడం, లైబ్రరీలకు వెళ్లి మీకుతెలిసిన భాష గురించి ఇతరులకు చెప్ప డం, పుస్తకాలు చదవాలనుకొనే వారికి సహకారం అందించడం, చదవడం, రాయడానికి సంబంధించిన ప్రాముఖ్యతను తెలియచేయడం వంటిపనులు నిర్వహించడం. ఇక భారతదేశం విషయానికి వస్తే సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు పథకాలు రూపొందిస్తున్నప్పటికీ లక్ష్యం




సాధిస్తామనే నమ్మకం కనుచూపు మేరలో కనిపించడం లేదు. భారతదేశంలో మొత్తంగా సగటున 70.3శాతం అక్షరాస్యత ఉండగా దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన 10రాష్ట్రాల జాబితాలో 94 శాతంతో కేరళ ప్రథమ స్థానంలో ఉంది.86.2 శాతంతో ఢిల్లీ 2వస్థానంలో, 86శాతంతో ఛండీఘర్ 3వస్థానంలో,82.8 శాతంతో హిమాచల్ ప్రదేశ్ 4వస్థానంలో 82.3 శాతంతో మహారాష్ట్ర 5వస్థానంలో, 80.1 శాతంతో తమిళనాడు 6వస్థానంలో, 78.8 శాతంతో ఉత్తరాఖండ్ 7వస్థానంలో,78శాతంతో గుజరాత్ 8వ స్థానంలో, 76.3 శాతంతో పశ్చిమబెంగాల్ 8వస్థానంలో, 75.8 శాతంతో పంజాబ్ 9వస్థానంలో, 75.6శాతంతో హర్యానా 10వ స్థానంలోఉంది. మిగి లిన రాష్ట్రాల విషయానికి వస్తే కర్ణాటకలో 75.4 శాతం, మేఘాలయలో 74.4శాతం, ఛత్తీస్‌ఘర్‌లో 70.3 శాతం, మధ్యప్రదేశ్‌లో 69.3 శాతం,ఉత్తరప్రదేశ్‌లో 67.7శాతం, జమ్మూకాశ్మీర్‌లో 67.2శాతం,ఆంధ్రప్రదేశ్‌లో 67శాతం, జార్కండ్‌లో 66.4 శాతం, రాజస్థాన్‌లో 66.1 శాతం, బీహార్‌లో 61.8 శాతంఉంది. అణగారిన వర్గాల సభ్యులను అక్షరాస్యత శక్తి ద్వారా ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడం ద్వారా కేరళ ఈ ఘనతను సాధించింది. నాలుగు సంవత్సరాల వ్యవధిలో అంటే 2016 నుండి 2020వరకు ఆ రాష్ట్రంలో 1,08,057మంది నిరక్షరాస్యులు అక్షరాస్యుల సమూహంలో చేరారు. అక్షరాస్యులుగా మారిన వారిలో గిరిజన సమాజం కూడా ఉంది. 30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ అక్షరాస్యత ఉద్యమంలో లక్ష్యాలను సాధించగలిగింది. ఆనందించాల్సిన విషయం ఏమిటంటే కేరళవాసులేకాదు, రాష్ట్రానికి వలస వచ్చిన వారు కూడా కనీస అక్షరాస్యత స్థాయిని సాధించారు. ఢిల్లీ ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన ఢిల్లీలో అందరికి అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య కారణంగా86.2 శాతం అక్షరాస్యత స్థాయికి చేరుకొంది.ఢిల్లీ ప్రభుత్వం ఆన్‌లైన్ పాఠశాలను ప్రారంభించడంవంటి దూరదృష్టి కార్యక్రమాలతోపాటు విద్యావ్యవస్థలో తీసుకువచ్చిన మౌలికమార్పుల నేపథ్యంలో సానుకూల మార్పువచ్చింది.ఢిల్లీ 86.2శాతం అక్షరాస్యతతో భారత దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన టాప్ 10రాష్ట్రాల జాబితాలో 2వస్థానంలో ఉంది. కేంద్రపాలిత ప్రాంతమైన ఛండీఘడ్ 100 ప్రభుత్వపాఠశాలల్లో బాల ప్రాజెక్టును ప్రవేశపెట్టింది. ఈ ప్రాజెక్టు కింద కొత్త లాంగ్వేజ్ ల్యాబ్‌లు, సోషల్ సైన్స్ ల్యాబ్‌లు, స్టడీటూర్లు,నాలెడ్జ్‌పార్కులు మొదలైన కార్యక్రమాలు విద్యార్థులలో అభ్యాస ఫలితాలను మెరుగుపరుచుకుంది. మారుతున్న ప్రపంచ పోకడలను గమనించిన కొన్నిరాష్ట్రాలు చెప్పుకోదగ్గ అభివృద్ధిని కనబరచగా, మరికొన్ని ఇప్పటికీ అక్షరాస్యత శాతం మెరుగుపర్చుకోవడానికి కష్టపడుతూనేఉన్నాయి. భారతదేశంలో బీహార్, ఆంధ్రప్రదేశ్,రాజస్థాన్‌లలో అక్షరాస్యతశాతం మెరుగుపడాల్సిన అవసరంఉంది. ప్రపంచంలో 140కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడం అంత సులభం కాదు.అయినా భారతదేశం ఎప్పటికప్పుడు తనఅక్షరాస్యతా స్థానాన్ని మెరుగు పర్చుకొనే ప్రయత్నంచేస్తూనే ఉంది. అందులో భాగంగానే కేంద్రప్రభుత్వం కొత్త కేంద్రప్రాయోజిత పథకాన్ని ప్రారంభించింది. 2022-23 మొదలుకొని 2026-27 వరకు ఐదేళ్ల కాలం అమలు పరిచేలా 'న్యూఇండియా లిటరసీ ప్రోగ్రామ్' ప్రారంభించింది. మొత్తం రూ.1037.90 కోట్ల ఆర్థికవ్యయంతో దీనిని అమలు చేయనున్నారు. ఇందులో కేంద్రం వాటా రూ. 700 కోట్లు. మరో రూ.337.90 కోట్లు రాష్ట్రాలవాటాగా దీనిని అమలు చేయనున్నారు. 15ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సుగల 500 కోట్ల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు వీలుగా దీనిని అమలు చేయడం ఎన్.ఎల్.పి లక్ష్యం.ఈ పథకంలో ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యాశాస్త్రం, క్లిష్టమైన జీవన నైపుణ్యాలు, వృత్తినైపుణ్యాల అభివృద్ధి, ప్రాథమిక విద్య, నిరంతరం విద్య అనే ఐదు భాగాలు ఉన్నాయి. ఈపథకం లబ్ధిదారులను రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలలోని సర్వేయర్లు మొబైల్ యాప్‌లో ఇంటింటికి సర్వే చేసి గుర్తిస్తారు.అక్షరాస్యులు కాని వారు మొబైల్ యాప్ ద్వారా ఎక్కడినుండైనా నేరుగా నమోదు చేసుకోవడం ద్వారా కూడా పథకం ప్రయోజనాన్ని పొందవచ్చు. భారతదేశంలో అక్షరాస్యత శాతం కొంత కాలంగా మెరుగుపడింది. రాబోయే సంవత్సరాల్లో ప్రభుత్వ విధానాల రూపకర్తలు దీన్నిమరింత మెరుగ్గా చేయడానికి పెద్ద ప్రణాళికలను కలిగి ఉన్నారు. ప్రభుత్వం 2025 నాటికి ప్రాథమిక పాఠశాలలో సార్వత్రిక పునాది అక్షరాస్యత.సంఖ్యాజ్ఞానాన్ని సాధించడం అత్యవసర లక్ష్యంగా జాతీయ మిషన్‌గా ప్రకటించింది. ప్రజలు నేటికి కిందిస్థాయిలో ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, విధానాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. బడి బయట పిల్లల సంఖ్య ఇప్పటికీ ఆందోళనకరంగా ఉంది. ప్రపంచ బ్యాంకు ప్రకారం 2020నాటికి 6,545,825 మంది ప్రాథమిక వయస్సు పిల్లలు బడిబయట ఉన్నారు. అక్షరాస్యత సాధించడంలో తల్లిదండ్రుల మద్దతు లేకపోవడం, చదువు మానేయడం, అభ్యాసంలో వైకల్యాలు, ఆర్థికఇబ్బందులు,పాఠ్యపుస్తకాలలోని పాఠాలను అర్థంచేసుకోవడంలో ఇబ్బంది,ఆడపిల్లలపట్ల వివక్ష వంటి పలుఅంశాలు అడ్డంకిగా ఉన్నాయి. విద్యవల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉంది. ●

నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలంలేని విద్య, త్యాగం లేని ఆరాధన, మానవతలేని శాస్త్రవిజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.



మహాత్మాగాంధీ

గొప్ప మేధ నలుగురు నడిచిన దారిలో నడవదు. అది ఇంతవరకూ ఆవిష్కరించని మార్గాలను అన్వేషిస్తుంది.



అబ్రహాం లింకన్

# సంపద వికేంద్రీకరణే సమస్యకు పరిష్కారం!

గడీల సుధాకర్‌రెడ్డి

పేదరిక నిర్మూలనకు కృషి ఏ మాత్రం జరగకుండానే ఐదు సంవత్సరాలకోసారి ఎన్నికలు వస్తూన్నాయి, పోతూన్నాయి. పేద వాళ్లు నిరుపేదలుగా మారుతూ కటిక దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతూ నరకప్రాయ జీవితాలను అనుభవిస్తున్నారు. సరైన కూడు, గుడ్డ,వసతి లేక జీవితాలను వెళ్లదీస్తున్నారు. అన్నమో రామచంద్రా అంటున్న అభాగ్యులకు ఈ దేశం ఆలవాలమైపోతున్నదనడానికి ఈ రోజుల్లో నగరాల్లోని, పట్టణాల్లోని అన్నదాన కార్యక్రమాలే ప్రత్యక్ష ఉదాహరణ. నిత్యాన్నదాన కేంద్రాలు ఈ దేశంలో కోకొల్లలు.చేపను పట్టివ్వడంకంటే చేపను సొంతంగా పట్టుకోవడం నేర్పాలనే చైనా సామెత స్ఫూర్తి మనదేశ రాజకీయనాయకుల మెదళ్లకు ఎందుకు ఎక్కడం లేదో? కల్తీ ఆహారంతో దేశ ప్రజలందరూ రోగగ్రస్త జీవనం వెళ్లదీస్తున్నారు.పాలకులకు అన్నిరకాల కల్తీ నివారణపై పట్టింపులేదు ఎందుకనో. మౌలిక సదుపాయాలను ఏ మాత్రం పట్టించుకోకుండా గాలికొదిలేసి అనుచిత ఉచిత పథకాలు అమలు చేయడం ఈ దేశ రాజకీయాలకు పట్టిన దరిద్రం. మొదట అది తొలగిపోతేనే ప్రజాపక్ష రాజకీయాల ద్వారా ప్రజల సంక్షేమానికి అసలైన దారులు వేయబడతాయి. మన 77యేళ్ల స్వాతంత్ర్యానికి అర్థం పరమార్థం. ఎంత వరకైతే ప్రజలు ఉచిత పథకాల కోసం ఆశపడతారో అంతవరకు ఈ దేశ అభివృద్ధి అర్థరహితంగానే మారుతుంది అనేది నగ్నసత్యం. ఇప్పుడు ఓట్లకొరకు మీ గడప దగ్గరికి వస్తున్ననాయకులను ఉచిత విద్య, వైద్య, ఉచిత మంచి నీళ్లు, ఇంకా అందరికి ఆహ్లాదకరమైన వసతి గృహాలు ఇంకెప్పుడు అని అడగాలి. ఎన్నికల దుబారా ఖర్చులను నిలిపివేసేలా ప్రజలు ముందుకొచ్చి ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసేలా నాయకుల్లో మార్పును తీసుకురావాలి. అప్పుడే సామాన్యునికి మేలు జరుగుతుంది. పాలకులు ధనతంత్రానికి స్వస్తి పలకాలి. జనతంత్రానికి దారులువేయాలి. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాసంక్షేమానికి నీతి నిజాయితీతో ముందుకెళ్లి పేదల గుండెల్లో నిలిచిపోవాలి. ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాల ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి చేసిన దాఖలాలు లేవు. ఎంతసేపు ధన వ్యామోహంతో ప్రపంచ కుబేరులుగా మారడానికే ప్రైవేటీకరణ పెట్టుబడి విధానాలు పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరవడమే గాక అన్నదాతలను విద్యార్థులను ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పాలకులు మారినా పాలసీలు మారకపోవడం గత మూడు దశాబ్దాలుగా కొనసాగడం ఈ దేశ సామాన్య ప్రజల దురదృష్టం. పేద, ధనిక తేడాలు హస్తిమశకాంతరంగా పెరుగుతున్నాయి. అయినా మోసకారి ధన పిపాస రాజకీయ నాయకుల స్వభావంలో ఇసుమంత మార్పు కన్పించడం లేదు. ప్రపంచ కుబేరుల సరసన చేరే దురదృష్ట రాజకీయాల వల్ల గ్రామాలు మద్యపాన వధ్యశిలకు బలవుతుండగా నగరాలు,పట్టణాలు కాలుష్య కాసారాలై ప్రకృతి విధ్వంసంతో పర్యావరణ అసమతుల్యతతో కరోనా లాంటి మరెన్నో మహమ్మారులకు మానవ జాతి బలికావడం జరుగుతుంది. సగటు మనిషి జీవనంలో అసంతృప్తి. ఎందుకు బతుకుతున్నాంరా ఈ దుష్ట ప్రపంచంలో కాలుష్యకాసార వాతావరణంలో అనేది ఆకాశానికెగసి పడుతుంది. అయినా అర్థం చేసుకుని ముందుకెళ్లే ప్రజాపక్ష, పర్యావరణ రక్ష రాజకీయాలు ఇంకెప్పుడు?వ్యక్తిగత ఆస్తులకు పరిమితి విధించే మౌలికసంస్కరణలు అత్యవసరం. రాజకీయ దుబారా ఖర్చులు అరికడితే అదే సర్వరోగ నివారిణిగా సమాజప్రగతికి సోపానమవుతుంది. పాలకులుమారాలి. ప్రజలుచైతన్యవంతులు కావాలి. అప్పుడే దేశంలో అపసవ్య పోకడలనుండి విముక్తిపొంది సవ్యదిశలో జీవనం గడపడానికి ఆస్కారం ఏర్పడి రాబోయే తరాల ఉజ్వల భవిష్యత్తుకు రహదారి వేసినట్లవుతుంది. నదులు లేనిచోట వంతెనలు నిర్మాణంచేసే రాజకీయ హామీలకు స్వస్తిపలకాలి. స్వేచ్ఛా సమానత్వ సౌభ్రాతృత్వ పునాదికై నాయకులు కృషి చేయాలి. ●

# పేరులో ఏముంది.. జాతి గౌరవం ముఖ్యం!



డాక్టర్ తిరునహరి శేషు

పేరులో ఏముంది అనుకుంటారు కానీ పేరు వ్యక్తి ప్రాంతం, జాతి,ఔన్నత్యాన్ని , ఉనికిని మూలాలను తెలియచేస్తుంది. భారతదేశంలో జరగబోతున్న జి-20 దేశాల సమావేశానికి వస్తున్న విదేశీ ప్రతినిధులకు ఆహ్వానితులకు సెప్టెంబర్ 9న భారత రాష్ట్రపతి ఇస్తున్న విందుకి ది ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని కాకుండా ది ప్రెసిడెంట్ ఆఫ్‌భారత్ పేరుతో ఆహ్వానాలు పంపటం వివాదాస్పదం అవుతున్న నేపథ్యంలో మోడీ ప్రభుత్వం సెప్టెంబర్ 18 నుండి నిర్వహించే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలలో ఇండియా పేరుని భారత్‌గా మార్చడానికి బిల్లులేదా తీర్మానం చేయబోతున్నారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. భారతదేశాన్ని ఇండియా లేదా భారత్ రెండింటిలో ఏ పేరుతో పిలవాలనే వివాదం రాజ్యాంగాన్ని ఆమోదించే సమయంనుండి ఇప్పటివరకు కొనసాగుతూనే ఉంది. రాజ్యాంగ ముసాయిదాని ఆమోదించే క్రమంలో భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడైన హెచ్.వి కామత్ ఆర్టికల్ 1లో ప్రస్తావించిన ఇండియా దట్ ఈజ్ భారత్ అనే పదంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రెండు పేర్లు కాకుండా భారతదేశాన్ని హిందుస్థాన్ భరతఖండం భారత్ వర్ష భారత్ అనే పేరు పెట్టాలని ప్రతిపాదించినవారు అప్పటినుండి పేరు విషయంలో వివాదం కొనసాగుతూనే ఉంది. అనేక సందర్భాలలో మన దేశాన్ని ఇండియా పేరు స్థానంలో భారత్ అనేపేరుతో పిలవాలని ప్రతిపాదనలు వచ్చినా అవి కార్యరూపం దాల్చలేదు. భారతదేశానికి జంబూ ద్వీపం,హిందుస్థాన్, ఇండియా,భారత్ అనే పేర్లు ఎలా వచ్చాయనే దానికి చాలా రకాలైన కథలు కథనాలు ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ భారతదేశాన్ని పర్షియన్లు హిందుస్థాన్ అని పిలిచేవారు. బ్రిటిష్ వలస పాలన మొదలయ్యే దాకా మనదేశాన్ని హిందుస్థాన్ అనే పిలిచేవారు కానీ భారతదేశంలో బ్రిటిష్ పాలన మొదలైన తర్వాత బ్రిటిష్ వారు మనదేశం పేరుని ఇండియాగా మార్చారు అనే అభిప్రాయం కూడా ఉంది. మెగస్తనీస్ రాసిన ఇండికా అనే గ్రంథం నుండి ఇండియాకి ఆ పేరు వచ్చిందని చరిత్ర చెబుతుంటే దుశ్యంతుని కుమారుడైన భరతుడు పరిపాలించిన దేశం కాబట్టి భరతఖండం భారత్ వర్ష భారత్ అనే పేరు వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. భారతదేశానికి ఏ పేరు ఎలా వచ్చినా ఈ 77 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో అటు భారత్ ఇటు ఇండియా అనే పేరుని ప్రభుత్వ ప్రైవేట్ కార్యక్రమాలలో విరివిగానే వాడారు అనేది వాస్తవం. కాలానుగుణంగా ప్రపంచంలో అనేక దేశాలు అలాగే దేశంలోని అనేకరాష్ట్రాలు, నగరాలపేర్లు మారిన సందర్భాలను చూస్తూనే ఉన్నాం.ఇటీవల టర్కీ తన పేరుని తుర్కియే గాను, గతంలో పర్షియా పేరు ఇరాన్‌గాను మన పొరుగుదేశాలైన బర్మా పేరు మయన్మార్‌గాను, బ్రిటిష్ అన్నవాళ్లను చెరిపిస్తూ సిలోన్ పేరుశ్రీలంకగాను, మాసిడోనియా పేరుని నార్త్ మాసిడోనియాగాను మార్చుకున్నాయి. జకోస్లేవికియా విడిపోతున్న సందర్భంలో చెక్ స్లోవేకియాగా రెండు దేశాలు కొత్త పేర్లతో ఏర్పడ్డాయి.భారతదేశంలో కూడా వివిధరాష్ట్రాలు తమ రాష్ట్రాల పేర్లను మార్చుకున్నాయి. పశ్చిమబెంగాల్ పశ్చిమబంగా గాను, ఒరిస్సా ఒడిస్సాగాను అస్సాం అసోంగాను, ఉత్తరాంచల్ ఉత్తరాఖండ్‌గాను మద్రాస్ తమిళనాడుగాను ఇటీవల కేరళ రాష్ట్రం పేరుని కేరళంగాను మార్చుకున్నాయి. తమ దేశాల సంస్కృతిని చరిత్రను ప్రతిబింబించడానికి వలసవాద బానిసత్వ భావజాలం నుండి బయటపడటానికి అనేక దేశాలు తమ దేశాల పేర్లను మార్చుకుంటున్నాయి. అదే క్రమంలో బ్రిటిష్ భావజాల బానిస మనస్తత్వం నుండి బయటపడటానికి బ్రిటిష్‌వాళ్ల పెట్టిన ఇండియా పేరుని వాడకుండా భారత్ అనే ఒకేపేరుతో పిలవాలని ప్రభుత్వం పేరుమార్పు ప్రతిపాదనలు తెలుస్తున్నట్లుగా చెబుతుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 1లో ఇండియా దట్ ఈస్ భారత్ అని పేర్కొన్నారు. అంటే భారత రాష్ట్రాల సమాఖ్య అనిఅర్థం. రాజ్యాంగంలో భారత్ ఇండియా రెండు పేర్లకి ప్రాధాన్యత దక్కిందనే చెప్పాలి. అయితే ఈ రెండు పేర్ల విషయంలో అనేక సందర్భాల్లో వివాదం ఏర్పడినప్పుడు కోర్టుల జోక్యాన్ని కోరినప్పుడు 2016లోను 2020లోనూ మనదేశం పేరుని ఇండియా నుండి భారత్‌గా మార్చాలని దాఖలైన పిటిషన్ల విషయంలో దేశాన్ని ఏ పేరుతోనైనా బేషుగ్గా పిలుచుకోవచ్చని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులైన టిఎస్ ఠాకూర్ జస్టిస్ బాబ్డేలు వ్యాఖ్యానించారు. ఇప్పుడు భారత ప్రభుత్వం రాజ్యాంగం గుర్తించిన రెండుఅధికారిక నామాలలో ఇండియాను తొలగించాలంటే ఆర్టికల్ వన్‌కి సవరణలు ప్రతిపాదించాలి. ఆ ప్రతిపాదన పార్లమెంటులో సాధారణ మెజార్టీతో కాకుండా టుబై థర్డ్ మెజార్టీతో (66 శాతం) ఆమోదించాలి. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పేరుమార్పు ప్రతిపాదన తెరపైకి తెచ్చారు.ఇటీవల జరిగిన పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో దేశంలోని మూడుక్రిమినల్ లాల పేర్లు భారత న్యాయ సంహిత,భారత సాక్ష్యబిల్,భారతీయ నాగరిక సురక్ష సంహితలుగా మార్చిన క్రమంలోనే మనదేశం పేరుని ఇండియా నుండి భారత్‌గా అధికారికంగా మార్చేప్రతిపాదన పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో పెట్టబోతున్నారనే వార్తలు బలంగా వినపడుతున్నాయి. పేరు మార్చాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని విపక్షాలు ప్రశ్నిస్తుంటే మారిస్తే మీకు వచ్చే అభ్యంతరం ఏమిటని అధికార పక్షం ఎదురు ప్రశ్నిస్తుంది. పేరు మార్పు ప్రతిపాదన కూడా రాజకీయ రంగు పులుముకున్నట్లుగానే కనపడుతుంది. వలసవాద బ్రిటిష్ భావజాల బానిస మనస్తత్వంనుండి బయటపడటానికి పేరుమార్పు ప్రతిపాదన తెస్తున్నాం అని అధికారపక్షం చెబుతుంటే 28విపక్ష పార్టీలతో ఏర్పాటైన ఇండియా కూటమిని దెబ్బతీసే రాజకీయ వ్యూహంలో భాగంగా దేశంలో ఉన్న ప్రధాన సమస్యలను పక్కదారి పట్టించి ప్రజల ముందు చర్చకురాకూడదనే రాజకీయ వ్యూహంలో భాగంగానే పేరు మార్పు ప్రతిపాదన తెస్తున్నారని విపక్షాలు భావిస్తున్నాయి. కొన్ని అంశాల పట్ల రాజకీయ పార్టీలు రాజకీయ కోణంలో కాకుండా దేశం విశాల ప్రయోజనాల దృష్టితో ఆలోచన చేయాలి. పార్టీల ఎత్తుగడలు రాజ కీయ వ్యూహాలు ఎలా ఉన్నా ప్రజాస్వామ్యంలో మెజార్టీ ప్రజల మనోగతమే ప్రభుత్వాల ఆచరణాత్మకం కావాలి. పేరుమార్పు దేశ ప్రతిష్ట జాతి గౌరవాన్ని పెంచేది అయితే అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదు. ●

# ప్రజావాక్కు



## పోటాపోటీ పథకాలు వద్దు

శాసనసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందుగానే రాజకీయ పార్టీలన్నీ గెలుపుకోసం అడ్డదారులు తొక్కడం ఆందోళన కలిగిస్తోంది. అధికార పార్టీకి చెక్‌పెట్టాలన్న ఉద్దేశ్యంతో ఇటీవల కాంగ్రెస్ పార్టీ పెన్షన్ డబ్బుల్ని నాలుగువేలకు పెంచుతాం అనగానే దివ్యాంగుల పెన్షన్ నాలుగువేల పదహారుకు పెంచుతున్నట్టు కెసిఆర్ ప్రకటించడం, ఆ వెంటనే అమలు చేయడం ఆశ్చర్యం కలిగించింది. తాజాగా దళితబంధు రూపాయలు పది లక్షల్ని కాంగ్రెస్ 12 అనగానే 15 లక్షలకు మేము రెడీ అన్నట్లుగా బిఆర్‌ఎస్ ఆలోచనలు గుప్పుమన్నాయి. కేవలం ఓట్ల కోసమే బిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆసరా, రైతుబంధు పథకాలవల్ల రాష్ట్రం దివాలా తీసిన విషయం తెలియనిది కాదు. పైగా ప్రతిసంక్షేమ పథకంలో అర్హుల కన్నా అనర్హులే అధికంగా ఉన్నారు. ప్రజలు కూడా సంక్షేమ పథకాలకు బానిసకావడం ఆందోళన కలిగిస్తోంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## అందరూ మోసగాళ్లే

తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన సోనియాగాంధీ దేవత అని ఆవిడకి కోటి దండాలు పెట్టినా తక్కువే అని టిఆర్‌ఎస్‌ని కాంగ్రెస్‌పార్టీలో విలీనం చేసి సోనియా గాంధీ రుణం తీర్చుకుంటానని విభజిత తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి నేనుండనని, దళితుడిని ఆ పదవిలో కూర్చుండబెడతానని,ఇలామాట్లాడిన కెసిఆర్ ఆ తరువాత తన మాటలను మరిచిపోయారు. రాష్ట్రం తనచేతుల్లోకి వచ్చాకసోనియాగాంధీ మొహం అయినాచూడలేదు. దళితుడిని ముఖ్యమంత్రి చేయలేదు.కానీ తనకుటుంబ సభ్యులందరికి మంత్రి పదవులిచ్చుకున్నారు. బిజెపి కూడాఎన్నో సార్లు మాట తప్పింది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## అంతరిస్తున్న జాతీయ పక్షి

దేశవ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. తిరుపతి మహానగరంలోనూ ఇస్కాన్ సారథ్యంలో అతిపెద్ద ఎత్తున కోలాహలంగా తిరునాళ్ల నిర్వహణ జరుగుతున్న సందర్భంలో నెమలి పక్షి పింఛములను మోపులు మోపులుగా,హరేకృష్ణ రహదారిపై బాహాటంగా విక్రయిస్తున్నారు. అటవీ సమీప నివాసులు తమ ఉపాధి నిమిత్తం ఈ పక్షిజాతి అంతరింపునకు దోహదపడుతూ, పూజించతగ్గ జాతీయ పక్షి విలువ తెలియక తమ ద్రవ్య సంపాదనకు, వేటకై ఆరాటపడుతూ సంచరిస్తున్నారు.

-ఉ.ప్రభాకర్, తిరుపతి

## ప్రశ్నలకు జవాబు చెప్పగలరా?

బిజెపి నాయకుల్లారా ఎన్నికల ముందు రాష్ట్రాలలో సుడిగాలి పర్యటనలు చేస్తూ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు చేస్తున్నది, సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నది మీరు కాదా! ధరలను అమాంతం పెంచేసి ఎన్నికల సమయంలో వాటిని తగ్గిస్తున్నది మీరుకాదా? అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇలా చేస్తున్నది మీరు కాదా!తాజాగా వంటగ్యాస్ ధరలను రూ.200 తగ్గించింది. ఎందుకు? మహిళలపై ప్రేమతోనా? మహిళలపై మీకు నిజంగా అంత ప్రేమ ఉన్నట్టయితే ఈ పని ముందే ఎందుకు చేయలేదు? ప్రతిపక్షాల వారు నిలదీస్తే ధరలను పెంచడం తగ్గించడం మా చేతుల్లో ఉండదని గ్యాస్ కంపెనీలే ఆ పని చేస్తామని చెప్పి తప్పించుకునే మాట ఇప్పుడు మాత్రం గ్యాస్ ధరలను తగ్గించింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఇచ్చిన ఈ బహుమతిని వెనక్కు తీసుకోరని గ్యారంటీ ఏమిటి? కాంగ్రెస్ ఏం చేసినా తన స్వార్థం కోసం ఓటు రాజకీయాలు చేస్తుంటుందని ఆ పార్టీని విమర్శిస్తుంటే మీరు చేస్తున్నదేమిటి?

-మిథునం, హైదరాబాద్

## మహిళా విశ్వవిద్యాలయం పేరుమార్చాలి

శతాబ్ది ఉత్సవాల సందర్భంగా బతుకమ్మ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణ చేయాలి. మహిళా సాధికారత సాధనలోభాగంగా రవీంద్రనాథ్ ఠాగూర్ సూచన మేరకు మహిళల విద్య కోసం ప్రత్యేకంగా 1924లో అప్పటి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్‌నాంపల్లి గోల్డెన్ త్రెషోల్డ్ భవనంలోని బాలికల పాఠశాల ప్రాంగణంలో పీయూసీ హ్యూమానిటీస్ కోర్సులతో ప్రారంభించారు.తర్వాత1950లో కోఠిలోని ప్రస్తుత భవనంలోనికి మార్చారు. గతయేడాది ఈ కాలేజీని రాష్ట్రంలో తొలి తెలంగాణమహిళా యూనివర్సిటీగా రాష్ట్ర ప్రభుత్వం రూపాంతరం గావించింది. శతాబ్ది ఉత్సవాలు, బతుకమ్మ పండుగ ఒకేసారి నిర్వహిస్తునందుకు బతుకమ్మ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణం గావించుటకు విద్యావేత్తలు తోడ్పడాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

## ఇల్లలకగానే పండుగ కాదు

ప్రతిపక్షాల వారు పాలకులపై కన్నెర్ర చేస్తున్నారు. వారిని ఏదో ఒకటి అంటుంటారు. ప్రతి దాంట్లో వంకలు పెడుతుంటారు. అధికారంలోంచి దింపేయాలని చూస్తుంటారు. తెలుగు రాష్ట్రాల్లోనేకాక జాతీయస్థాయిలోను ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు చేస్తున్న పనులుఇవే.ఎన్నికల తరువాత ప్రభుత్వాలు మారి ఈ పార్టీలు అధికారంలోకివస్తే వారూఇలాంటి పనులే చేస్తారు. ప్రస్తుత పరిస్థితులలో పాలనకన్నా కత్తిమీద సాము చేయడం సులభం.

-రాశి, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దృష్టి మరల్చేందుకే సనాతన రగడ

## కేసులన్నీ చట్టపరంగా ఎదుర్కొంటా

### తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్



**చెన్నై, సెప్టెంబరు 7:** సనాతన ధర్మంపై తాను చేసిన వ్యాఖ్యలను బిజెపి వక్రీకరిస్తోందని డిఎంకె నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ అన్నారు. ఈ విషయంలో తనపై నమోదైన అన్ని కేసులను చట్టబద్ధంగా ఎదుర్కొంటానని తెలిపారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారి తీసిన విషయం తెలిసిందే. బిజెపి శ్రేణుల నుంచి తీవ్రస్థాయిలో ఆయన విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో ఆయన స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోడీని ఉదయనిధి విమర్శించారు. ఆయనను ప్రపంచ యాత్రికుడు అంటూ ఎద్దేవా చేశాడు. మణిపుర్‌లో జరుగుతున్న హింసపై ప్రశ్నలను ఎదుర్కొవడానికి భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. గత తొమ్మిదేళ్లుగా బిజెపి ఇచ్చిన హామీలేవీ నెరవేర్చలేదు. ప్రజా సంక్షేమానికి మీరు ఏం చేశారన్నదే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎదురవుతున్న ప్రశ్న. ఈ నేపథ్యంలోనే బిజెపి నేతలు నా వ్యాఖ్యల్ని వక్రీకరించారు. దీన్ని వారు తమని తాము రక్షించుకోవడానికి ఆయుధంగా వాడుకొంటున్నారు అని ఉదయనిధి అన్నారు. గౌరవప్రదమైన పదవుల్లో ఉండి ఇలా అపవాదులు మోపుతున్నందునకు నేనే మీ పై కేసులు పెట్టాలి. కానీ మీ మనుగడ కొనసాగానికి ఇదే ఆధారమని నాకు తెలుసు. బతుకుతెరువుకు మీరు మరో మార్గం తెలియదు. అందుకే మీపై కేసులు పెట్టొద్దని నిర్ణయించుకున్నా. మేం డిఎంకె వ్యవస్థాపకుడు, ద్రవిడ దిగ్గజం అన్నాదురై రాజకీయ వారసులం. మేం ఏ మతానికి వ్యతిరేకం కాదని అందరికీ తెలుసు అని ఉదయనిధి అన్నారు. ఏ మతమైనా ప్రజలను సమానత్వం వైపు నడిపిస్తూ, సౌభ్రాతృత్వాన్ని బోధించినట్లయితే నేనూ ఆధ్యాత్మికవాదినే. ఒకవేళ ఏదైనా మతం కులాల పేరిట ప్రజలను విభజిస్తూ అంతరానితనం, బానిసత్వాన్ని బోధిస్తే అలాంటి మతాన్ని వ్యతిరేకించే వారిలో నేను ముందుంటాను అని గతంలో అన్నాదురై అన్నట్లు తెలిపారు. బిజెపి వీటిని అర్థం చేసుకోకుండా కేవలం బురదజల్లే ప్రయత్నాల్లో మాత్రమే ఉందని ఉదయనిధి అన్నారు. మోడీ, ఆయన బృందం పూర్తిగా ఈ కార్యక్రమాల్లోనే నిమగ్నమైందని విమర్శించారు. తమిళనాడులో డిఎంకె తరహాలో కేంద్రంలో బిజెపి ఒక్క ప్రగతిశీల పథకమైనా ప్రవేశపెట్టిందా? అని ప్రశ్నించారు. మణిపుర్ హింస వంటి అంశాల నుంచి దేశ ప్రజల దృష్టిని మళ్లించేందుకు మోడీ, ఆయన బృందం తన వ్యాఖ్యల్ని ఆయుధంగా మలచుకుంటోందన్నారు.



# జి20 అతిథులకు అపూర్వ ఆతిథ్యం

## మూడురోజుల పాటు ఢిల్లీలో అంతర్జాతీయ సందడి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశ రాజధాని ఢిల్లీలో మొట్టమొదటిసారిగాజరుగుతున్న జి20 దేశాల కూటమి సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసారు. అతిథ్యదేశాల అధినేతలు, ప్రతినిధులకు మునుపెన్నడూ చూడని విధంగా అతిథ్య ఏర్పాట్లుచేస్తున్నారు. ఆహ్వానాలనందించిన ప్రత్యేక, వసతులకల్పన తదితర పనులపై కేంద్రంప్రత్యే శ్రద్ధచూపిస్తోంది. ఈనెల 9,10 తేదీల్లో జరిగే సదస్సుకు ప్రపంచనేతలు ఒక్కొక్కరుగా ఇప్పటికే ఢిల్లీచేర కుంటున్నారు. సదస్సు జరగనున్న ప్రగతి మైదానంలోని భారత మండపం ప్రాంగణాన్నిరా భారతీయ సంస్కృతిని చాటేలా తీర్చిదిద్దారు. విదేశీ అతిథులను ఆకట్టుకునేలా ఘనంగా ఏర్పాట్లుచేసారు. ఇక న్యూఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో సుదీర్ఘ పార్కింగ్ సదుపాయం, ప్రత్యేకకారిడార్ సహా అన్ని ఏర్పాట్లుపూర్తిచేసింది. 70 మంది వివిధవిమానాలు పాలం టెక్నికల్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతాయి. ఎయిర్‌ఫోర్స్ వన్ సహా కొన్ని విమానాలను పాలయం ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లోపార్క్ చేస్తారు. అత్యవసర పరిస్థితులకోసం లక్నో, జైపూర్, ఇండోర్, అమృతసర్‌లలోని నాలుగు రిజర్వు ఎయిర్ పోర్ట్‌లను సిద్ధంచేసారు. సఫ్దర్‌జంగ్ ఎయిర్‌పోర్టునుంచి అత్యవసర విభిలకోసం ఎయిర్‌ఫోర్స్, ఎన్‌ఎస్‌జి హెలికాప్టర్లను మాత్రమే టేకాఫ్, ల్యాండింగ్‌కు అనుమతిస్తారు. దేశాధినేతలకు అహ్వానం పలికేందుకు ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో మూడు అతిథ్య లాంజ్‌లు సిద్ధంచేసారు. వీటిలో వారు తమ నిబంధనలు పూర్తిచేసుకుని వేగంగా వెళ్ళిపోవచ్చు. జి20 సదస్సువేదికగా భారత్ డిజిటల్ రంగంలో తన సామర్ధ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పనుంది. ఆధార్,యుపిఐ సహా డిజిటల్ ఇండియా ప్రస్థానాన్ని అతిథుల కళ్లకు కట్టేలా ఏర్పాట్లుచేసారు. దేశం సాధించిన సాంకేతిక విజయాలను వర్చువల్ రియాలిటీతో ప్రదర్శిస్తారు. దీనితోపాటు ఆన్ గేట్ అనే అప్లికేషన్ వినియోగించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. దీనితో ఎవరైనా జీవితానికి సంబంధించిన ప్రశ్నలకు భగవద్గీత ఆధారంగా జవాబులు తెలుసుకోవచ్చని సమాచార సాంకేతికశాఖ అధికారులు తెలిపారు. ఇక జి20 సదస్సుకు వచ్చే విదేశీ అతిథులకు భారతీయ సాంప్రదాయ శాఖాహార వంటకాలను రుచిచూపిస్తున్నారు. ఉత్తరభారతానికి చెందిన మొగలాయి వంటకాలతోపాటు దక్షిణాది వంటకాలు, ప్రఖ్యాత ఢిల్లీ చాందినీచౌక్‌నుంచి వివిధ రకాల చాట్‌పదార్థాలు, తృణధాన్య వంటకాలను అతిథులకు వడ్డించనున్నారు. అలాగే ఢిల్లీలోకి వచ్చే ప్రతి ఒక్కరినీ స్కాన్‌చేసే సిసిటివిల్లో ముఖగుర్తింపు సాంకేతికతను కృత్రిమ మేధతో జోడించారు. చిత్రాలతోపాటు ఆడియో డేటాను ఇది సేకరించగలదని పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్లలో రికార్డయిన నేరస్థుల ఫోటోలతో ఇది సరి పోల్చుకుని అధికారులను వెంటనే సమాచారం అందిస్తాయి. న్యూఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 16వేల స్మార్ట్ విద్యుద్దీపాలను ఏర్పాటుచేసారు. జి20 సదస్సుకు వస్తున్న దేశాధినేతలకు బంగారం వెండిపాత్రల్లో విందు వడ్డిస్తున్నారు. భారతీయ సాంప్రదాయాలు, హుందాతనం ఉట్టిపడేలా పాత్రలు సిద్ధంచేసారు. ఒకసంస్థ కాంట్రాక్ట్ అప్పగించి చేయించారు. ఒక్కోపాత్రను ఒక్కో విశిష్టత ఉండేవిధంగా రూపొందించారు. ముందు విభిన్న రాష్ట్రాల్లో పర్యటించిన భారత సంస్కృతికి అద్దంపట్టేలా వీటిని తయారుచేసినట్లు తెలిపారు. దక్షిణభారతంలో పర్యటించి అంటూ డిజైన్ ఉన్న కంచాన్ని తయారుచేసారు. జాతీయ పక్షి నెమలి ఆకృతిలో మంచినీరు అందించే పాత్రలురూపొందించారు. పానీయ పాత్రలపై పుష్పాలు, లతలను ముద్రించారు. పండ్లు అందించేందుకు నెమలి పింఛం ఆకృతిలో ప్లేట్ సిద్ధంచేసారు.వెండి కంచంలో భారత జాతీయ చిహ్నం మూడు సింహాలను ముద్రించారు. భారతీయ సంస్కృతికి అద్దంపట్టేలా కేంద్రం తయారుచేయించి సిద్ధంచేసింది.



# చంద్రుడిపై ఎకరం స్థలం రూ.10వేలు

## భార్యకు ఇచ్చిన కానుక

**కోల్‌కతా, సెప్టెంబరు 7:** ఇటీవల భారత్ చేపట్టిన చంద్రయాన్ 3 విజయవంతం అయిన నేపథ్యంలో జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు చంద్రుడిపైకి తమ స్పేస్ క్రాఫ్టులను పంపాలని నిర్ణయించాయి. త్వరలోనే చంద్రుడిపై ల్యాండర్లు, రోవర్ల ట్రాఫిక్ అధికమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఆ సంగతి అలా ఉంచితే ఓ భర్త తన భార్యకు చంద్రుడిపై ఎకరం స్థలాన్ని కానుకగా ఇవ్వడం ఆసక్తిగొలుపుతోంది. లూనా సొసైటీ ఇంటర్నేషనల్ అనే సంస్థ చంద్రుడిపై స్థలం అమ్మకాలు సాగిస్తోంది. పశ్చిమబెంగాల్‌లోని ఝర్ గ్రామ్ జిల్లాకు చెందిన సంజయ్ మహతో, అనుమిక దంపతులు. వాళ్లది ప్రేమ వివాహం. చందమామను అందిస్తానని పెళ్లికి ముందు సంజయ్ మహతో అనుమికకు హామీ ఇచ్చాడట. తన భార్య పుట్టినరోజు రావడంతో లూనా సొసైటీ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా అతడు ఎకరం స్థలాన్ని రూ.10వేలకు కొని, ఆ సర్టిఫికెట్‌ను భార్యకు కానుకగా ఇచ్చాడు.

భార్య అనుమిక కళ్లలో ఆనందం చూసి సంజయ్ మహతో ముగ్ధుడయ్యాడు. కాగా చంద్రుడిపై ప్లాట్ కొనుగోలుకు ఏడాది పట్టిం దట. చంద్రుడిపై స్థలం ఎవరికీ చెందినది కాక పోవడంతో, అక్కడ ప్రైవేట్ ఓనర్ షిప్ సాధ్యం కాదు. అయితే కొన్ని సంస్థలు చంద్రుడిపై స్థలాన్ని విక్రయిస్తూ, వినియోగదార్లకు ఆ స్థలం తాలూకు సర్టిఫికెట్లను అందిస్తున్నాయి. ఇది చెల్లుబాటు అవు తుందా; లేదా అని ఆలోచించకుండా కొందరు కొను గోళ్లకు ముందుకు వస్తుండడం ఆశ్చర్యం కలిగించే అంశం.

# రాజ్యసభలో 25వరకూ పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ బిల్లులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** రాజ్యసభలో 25 ప్రభుత్వ బిల్లులు ఆమోదానికి నోచుకోకుండా పెండింగ్‌లోఉన్నాయి. పంచాయతీ ఎన్నికల కోసం 1992లో ప్రతిపాదించిన ఇద్దరుపిల్లల నిబంధన బిల్లుకూడా ఇప్పటికీ రాజ్యసభలో పెండింగ్‌లోనే ఉంది. ఇతరత్రా ఢిల్లీ అద్దె సవరణ బిల్లు 1997 కూడా ఆమోదం పొందలేదు. అద్దె, మరమ్మతులతోపాటు అద్దెకున్నవారిని ఖాళీచేయించే విధానాలను రూపొందించిన బిల్లును కూడా సవరణబిల్లు తెచ్చారు. ఇక టెలికామ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ చట్టంలో కూడా కొన్ని సడలింపులు తెస్తున్నారు. రెగ్యులేటర్ల నియామకానికి సంబంధించి ఈ సడలింపులు తెస్తోంది. సహజంగా బిల్లులు లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లులు సభ రద్దుకావడంతో మురిగి పోతాయి. అయితే రాజ్యసభలో మాత్రం రద్దుతో సంబంధంలేకుండా ఈ బిల్లులు ఉంటాయి. ఈ సభలో ప్రవేశపెట్టిన అన్ని పెండింగ్ బిల్లులు లైవ్ రిజిష్టరుతో ఉంటాయి. ప్రభుత్వం ఉపసంహరించుకుంటే తప్ప ఈ బిల్లులన్నీ సజీవంగానే ఉంటాయి. 1992లోని రాజ్యాంగం 79వ సవరణ బిల్లులో పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఇద్దరుపిల్లల నిబంధనను పాటించాలి. ఈ బిల్లుకు సవరణలు తెచ్చే అంశంపై ఉన్న బిల్లు పార్లమెంటులోనే పెండింగ్‌లో ఉంది. రాజకీయ పార్టీలమధ్య ఏకాభిప్రాయ సాధన లేకపోవడంతో ఈబిల్లు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. 2005లో లోక్‌సభలో సమాజ్‌వాదినేత అఃలేష్ యాదవ్ ఇచ్చిన ప్రశ్నకు లిఃతపూర్వక సమాధానం ఇచ్చింది. ఇతర బిల్లులు పరంగా చూస్తేమున్సిపాలిటీల షెడ్యూలు ప్రాంతాలకు విస్తరణ బిల్లు 2001, విత్తన బిల్లు 2004, భారతీయ వైద్యం, హోమియోపతి, ఫార్మసీ బిల్లు 2005, ట్రాయ్ సవరణ బిల్లు2008, గనులశ్రాఖ సవరణ బిల్లు 2011, అంతర్‌రాష్ట్ర వలసకార్మికుల క్రమబద్దీకరణ ఉపాధి, సేవా నిబంధనల సవరణ బిల్లు 2011 వంటివి ఇప్పటికీ రాజ్యసభలో పెండింగ్‌లోనే ఉన్నాయి. తమిళథనాడులో శాసనమండలి రద్దుబిల్లు 2012, భవనం ఇతర నిర్మాణరంగ కార్మికుల సంబంధిత చట్టాల సవరణ బిల్లు 2013, ఉపాధికల్పన కార్యాలయాలు విధిగా వేకెన్సీల ప్రకటన2013 బిల్లు, రాజస్థాన్ శాసనమండలి బిల్లు 2013, రిజిస్ట్రేషన్ 2013నాటి బిల్లుకు సవరణ తెచ్చే బిల్లు, ఢిల్లీ రెంట్ రద్దుబిల్లు 2013 వంటివి ఉన్నాయి. వీటితోపాటే 2013నాటి అస్సాం శాసనమండలి బిల్లు, 2013 నాటి ఎస్సీ ఎస్టీ పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలో ప్రాతినిధ్యం, తిరిగి సర్దుబాట్లు మూడో బిల్లు, వక్ఫ్ ఆస్తులు, తొలగింపు, ఆక్ర మణలు సవరణల బిల్లు 2014, రాజ్యాంగంలోని ఎస్టీ ఉత్తర్వుల సవరణ బిల్లు 2019 అస్సాంకు సంబంధించిన బిల్లుపెండింగ్‌లో ఉంది.



# అతిథులకు స్పెషల్ మెనూ

## స్ట్రీట్ ఫుడ్స్, మిల్లెట్స్ డిషెస్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** ప్రపంచం ఇప్పుడు భారత్ వైపు చూస్తోంది. జి20 సదస్సుకు ఢిల్లీ ముస్తాబైంది. 20 దేశాల కూమటి నేతల సమావేశానికి సర్వం సిద్ధమైంది. ఢిల్లీలోని ప్రగతి మైదానంలో ఈ నెల 9, 10 తేదీల్లో జి20 నేతల సదస్సు జరగనుంది. విదేశీ అతిథుల కోసం భారతీయ సంప్రదాయ విందును అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. స్ట్రీట్ ఫుడ్‌తో పాటుగా మిల్లెట్స్‌తో చేసిన డిషెస్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. భారతీయ ప్రాంతీయ వంటకాలను మెనూలో చేర్చారు. జి20 సమావేశానికి దేశ రాజధాని నగరం ఢిల్లీ ముస్తాబవుతోంది. సమావేశాల్లో పాల్గొనే వివిధ దేశాల నేతలు, అధికారులకు రుచికరమైన భారతీయ స్ట్రీట్ ఫుడ్, చిరుధాన్యాలతో తయారు చేసిన తినుబండారాలను అందిచేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఢిల్లీలోని చాందినీ చౌక్‌లో లభించే నోరూరించే స్ట్రీట్ ఫుడ్ కూడా మెనూలో చేర్చారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో పండే చిరుధాన్యాలతో చేసిన వంటకాలను దేశాధినేతలకు, వారితో పాటు వచ్చే అధికార బృందాలకు రుచి చూపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వాతావరణానికి తగినట్లుగా, అత్యుత్తమ స్థాయి పోషక విలువలతో కూడిన డిషెస్, స్నాక్స్ సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, జి20 సదస్సు పది కాలాల పాటు గుర్తుండిపోయే విధంగా జి20 తోటను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ సమావేశాల్లో పాల్గొనే వివిధ దేశాల నేతలు తమ తమ దేశాలకు చెందిన ఓ మొక్కను ఈ తోటలో నాటబోతున్నారు. ఈ సదస్సు జరిగే భరత మండపం ప్రాంగణంలో ఈ తోటను పెంచుతారు. ఈ సమావేశాల్లో పాల్గొనే వివిద దేశాల నేతల కుటుంబసభ్యులు భారత్ సందర్శనను మధుర జ్ఞాపకంగా గుర్తుంచుకోవడానికి వీలుగా మన దేశంలోని సుప్రసిద్ధ హస్తకళలపై ప్రదర్శనలు నిర్వహిస్తారు. అదేవిధంగా షాపింగ్ కోసం నేషనల్ గేలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్‌కు తీసుకెళ్తారు. ప్రపంచ నేతలు బస చేసే హోటళ్లు వినూత్నమైన, సృజనాత్మకమైన పద్ధతుల్లో రకరకాల చిరుధాన్యాల వంటకాలను తయారుచేయడంలో పోటీ పడుతున్నాయి. ఈ సమావేశాల్లో పాల్గొనే వివిధ దేశాల నేతలకు, ప్రతినిధి బృందాలకు ఇవ్వబోయే బహుమతులపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ముఖ్యంగా మన దేశంలోని హస్త కళలు, టెక్స్‌టైల్, చిత్రకళ సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ బహుమతుల్లో ఆత్మీయత కనబడాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మంత్రులకు సూచించారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన సందేశం ప్రతిబింబించే విధంగా బహుమతులను ఎంపిక చేస్తున్నారు. ప్రతీ అడుగులోనూ భారతీయత ప్రతిబింబించేలా ఏర్పాట్లు, మెనూ, బహుమతులు సిద్ధం చేస్తున్నారు.

# విదేశీ ప్రతినిధులకు యుపిఐ చెల్లింపులపై అవగాహన

## జి20 ప్రతినిధుల ఖాతాల్లోకి రూ.1000 జమ

## భారత్‌లో యుపిఐ చెల్లింపులు చేసుకునేందుకు వెసులుబాటు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** జి20 సదస్సుకోసం భారత్‌కు వస్తున్న విదేశీప్రనిధుల ఖాతాల్లో వెయ్యి రూపాయలు చొప్పున ప్రభుత్వం జమచేస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఇదంతా కేవలం భారత్‌లో యుపి లావాదేవీలు ఏ తీరున జరుగుతున్నాయో అవగాహన కల్పించేందుకేనని కేంద్రం ఇలా చేస్తున్నట్లు తెలుస్తోంది. యుపిఐ చెల్లింపులతో భారత్‌లోనగదు రహిత లావాదేవీలు ఎలా జరుగుతున్నాయో వారే ఆచరణాత్మకంగా అవగాహన పెంచుకునేందుకు ఈ చర్యలుచేపట్టిందని తెలుస్తోంది. తద్వారా విదేశీప్రతినిధులు భారత్‌లో తొలిసారి యుపిఐ చెల్లింపులుచేసేలా ప్రోత్సహిస్తోంది. యుపి వ్యాలెట్‌లలో వెయ్యివరకూ సొమ్ములు డిపాజిట్‌చేయనుంది. తమ ఫోన్లనుంచి యుపిఐ ద్వారా చెల్లింపులుచేసేందుకు వెసులుబాటు కల్పించింది. యుపిఐని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఇందుకోసం రూ.10 లక్షలు కేటాయించింది. యుపిఐని భారత్ స్వయంగా అభివృద్ధిచేయగా చిల్లర చెల్లింపుల పరంగా ఎన్నో రికార్డులు సృష్టించింది. ఈక్రమంలోనే భారత్ సక్సెస్‌చేసిన యుపిఐ చెల్లింపులు ఇతర దేశాల్లోకూడా అమలవుతున్నాయి. యుపిఐ చెల్లింపులకోసం శ్రీలంక, ఫ్రాన్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్,సింగపూర్‌దేశాలు భారత్‌తో ఒప్పందంచేసుకున్నాయి. మరికొన్ని దేశాలు యుపిఐ వాడుకునేందుకు ఆసక్తిచూపిస్తున్నాయి. మరోవైపు ఈ ఏడాది తొలినాళ్లలో విదేశాలనుంచి భారత్‌కు వచ్చే పర్యాటకులకు యుపిఐ చెల్లింపులకు ఆర్థిక మంత్రిత్వశాఖ అనుమతులిచ్చింది. భారత్‌ప్రయాణాల్లో వారుయుపిఐ చెల్లింపులు చేయవచ్చని తెలిపింది. అంతేకాకుండా డిజిటల్ విప్లవాన్ని జి20 సదస్సులో కేంద్ర ప్రభుత్వంప్రదర్శిస్తోంది. యుపిఐ మాత్రమే కాకుండా హాజరయ్యే దేశాలప్రతినిధులకు ఆధార్‌కార్డులు, డిజిలాకర్ సేవలు వివరిస్తున్నారు. ప్రత్యేకంగా సిద్ధంచేసిన భాషిని ఓపెన్‌నెట్‌వర్క్ ఫర్ డిజిటల్‌కామర్స్, ఇ-సంజీవనిలను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. భాషిణి అనేది రియల్‌టైమ్ భాషా తర్జుమాచేసే ఒక టూల్. ఇది విదేశీప్రతినిధుల అన్ని ప్రోగ్రామ్‌లను వారి స్వంత భాషలో వినేందుకు తోడ్పడుతుంది.

# 'నిషిమురా' తోక చుక్క

## మళ్లీ 400 యేళ్లకు కానీ కనిపించదు!



**టోక్యో, సెప్టెంబరు 7:** సౌర వ్యవస్థలో ఓ అరుదైన తోక చుక్క ఈ నెల 12న కనిపించనుంది. దీని పేరు నిషిమురా. జపాన్ శాస్త్రవేత్త హిడియో నిషిమురా దీన్ని ఈ యేడాది ఆగస్టు 12న తొలిసారి కనిపెట్టారు. ఇది కిలోమీటర్‌పరిమాణంలో ఉంటుంది. భూమికి 80మిలియన్ కిలోమీటర్ల దూరం నుంచి ఈ నెల 12న ఇది వెళ్లనుంది. ఉత్తరార్ధ గోళంలోని వారికి ఇది స్పష్టంగా కనిపించనుంది. ఇప్పుడు దీన్ని చూడలేని వారికి మరో అవకాశం ఉండదు. ఎందుకంటే 400 ఏళ్ల తర్వాతే మళ్లీ ఇది భూమికి సమీపంగా వస్తుంది. నేరుగా కంటితో కాకుండా ఏదైనా పరికరం సాయంతో దీన్ని స్పష్టంగా చూడవచ్చు. ఆకాశంలో ఇది ఉన్న స్థానం దృష్ట్యా నేరుగా కంటితో చూస్తే అస్పష్టంగా అనిపిస్తుంది. తెల్లవారుజాము సమయంలో, సూర్యోదయానికి అరగంట ముందు ఈశాన్య దిక్కున నింగివైపు చూస్తే ఈ తోక చుక్క కనిపిస్తుంది. సూర్యుడికి చేరువ అయ్యే కొద్దీ ఇది మరింత ప్రకాశవంతంగా మారుతుంది. కానీ భూమి పై నున్న వారికి కనిపించదు. మంచి బైనాక్యులర్ సాయంతో కచ్చితమైన దిశలో చూస్తే ఇది కనిపిస్తుందని నాసా సెంటర్ ఫర్ నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్స్ స్టడీస్ మేనేజర్ పాల్ చోడాస్ సూచించారు. సెప్టెంబర్ 17న సూర్యుడికి ఇది చేరువగా వెళుతుంది.

# 'భారత్' కోసం అభ్యర్థన వస్తే.. దేశం పేరుపై ఐక్యరాజ్యసమితి స్పందన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' పేరిట రాష్ట్రపతి నుంచి ఆహ్వానాలు రావడంతో దేశం పేరుపై రాజకీయ వివాదం మొదలైంది. దీనిపై తాజాగా ఐక్యరాజ్యసమితి కూడా స్పందించింది. తమ పేర్ల మార్పుపై దేశాల నుంచి అభ్యర్థనలు వస్తే, ఐక్యరాజ్యసమితి వాటిని స్వీకరించి పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపింది. 'ఇండియా' దేశం పేరు ఆంగ్లంలోనూ 'భారత్'గా మారనుందా? అని విలేకరులు అడిగిన ప్రశ్నపై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ డిప్యూటీ అధికార ప్రతినిధి ఫర్హాన్ హక్ స్పందించారు. గతేడాది టర్కీ తన పేరును 'తుర్కియే'గా మార్చుకున్న విషయాన్ని ఉదహరించారు. 'తుర్కియే విషయంలో ఆ దేశ ప్రభుత్వం పంపిన అధికారిక అభ్యర్థనను మేం స్వీకరించి సానుకూలంగా స్పందించాం. అలాగే, ఏ దేశమైనా ఇలాంటి అభ్యర్థనలు పంపిస్తే వాటిని మేం పరిగణనలోకి తీసుకుంటాం' అని హక్ తెలిపారు. జీ-20 సదస్సు కోసం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించడంతో ఈ వివాదం మొదలైంది. అంతేకాకుండా 20 మంది విదేశీ అతిథులకు పంపిణీ చేయనున్న పుస్తకాల్లోనూ ఇండియాకు బదులు భారత్ అని పేర్కొన్నారు.

ఇక ప్రధాని మోడీని కూడా 'ది ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్' అని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే ఇకపై దేశం పేరు ఆంగ్లంలోనూ 'ఇండియా' స్థానంలో 'భారత్' గా స్థిరీకరించేందుకు మోడీ ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు ఊహాగానాలు మొదలయ్యాయి. దీంతో ఈ వ్యవహారంపై వివాదం రాజుకుంది. ఈ మార్పుపై విపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించాయి. అయితే బిజెపి నేతలు మాత్రం ఈ చర్యను సమర్థించారు. రాజ్యాంగం ప్రకారం దేశం పేరు 'భారత్' అని ఉందని, అలా రాయడంలో తప్పులేదని పేర్కొన్నారు. అటు ప్రధాని మోడీ కూడా దీనిపై స్పందిస్తూ, కేంద్ర మంత్రులకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. 'భారత్' అంశంపై ఆచితూచి వ్యవహరించాలని, అనవసర వ్యాఖ్యాలను చేయొద్దని సూచించినట్లు తెలిసింది.



# విద్వేష నిర్మూలన జరిగేంత వరకూ

## నా పాదయాత్ర ఆగదు

### ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశంలో విద్వేష వాతావరణం పూర్తిగా నిర్మూలించి దేశాన్ని సమిష్టిగా ముందుకు నడిపించేంత వరకూ తన భారత్‌జోడోయాత్ర కొనసాగుతుందని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాహుల్ నిర్వహించిన తొలివిడత పాదయాత్ర వివరాలపై ఆయన తన సోషల 'మీడియా ఎక్స్ హ్యాండిల్‌పై తన అభిమతాన్ని ప్రక టించారు. కోట్లాదిప్రజలు ముందుండి సమైక్యతకు చిహ్నంగా భారత్ జోడోయాత్రకు మద్దతిచ్చారని, విద్వేష మయం నుంచి భారత్‌ను సమైక్యస్థితికి తీసుకెళ్లేందుకు శాయ శక్తులా కృషిచేస్తానన్నారు. ఈ యాత్ర ఇలాగే కొనసాగుతుందని, విద్వేషం పూర్తిగా నిర్మూలన జరిగేంతవరకూ ఆగేది లేదన్నారు. తొలివిడత యాత్రప్రారంభించిన సెప్టెంబరు ఏడవ తేదీని తొలి వార్షికోత్సవంగా భావించిన కాంగ్రెస్ పాదయాత్రలో రాహుల్ 12 చోట్ల బహిరంగసభలు, 100 వీధికూడళ్ల సభలు, 13 మీడియా సమావేశాలునిర్వహించారు. 275కిపైగా సంచార ముఖాముఃలునిర్వహించారు. అలాగే 100కుపైగా వివిధ రంగాలవారిని సందర్శించి వారితో ముచ్చటించారు. పాదయాత్రలో ప్రముఖులందరూ పాల్గొన్నారు. కమల్ హాసన్; పూజాభట్, రియాసేన్; స్వరభాస్కర్; రష్మి దేశాయి, ఆకాంక్షపూరి, అమోల్‌పలేకర్ వంటి వంఆరితోపాటు రిటైర్డ్ ఆర్మీచీఫ్ దీపక్‌కపూర్; మాజీ నేవీచీఫ్ అడ్మిరల్ ఎల్‌రామ్‌దాస్, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్, మాజీ ఆర్థిక శాఖ కార్యదర్శి అరవింద్ మాయారాం వంటివారు పాల్గొన్నారు.

# మేం ఉక్రెయిన్‌కు అణు తూటాలను ఇస్తున్నాం

## బహిరంగంగా వెల్లడించిన అమెరికా

**వాషింగ్టన్, సెప్టెంబరు 7:** రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ఉక్రెయిన్‌కు డిప్లిటెడ్ యురేనియంతో చేసిన అణు తూటాలను అందించనున్నామని అమెరికా బహిరంగంగా ప్రకటించింది. ఆ దేశానికి ప్రకటించిన బిలియన్ డాలర్ల సైనిక సాయంలో భాగంగా ఈ చర్యను చేపట్టినట్లుపేర్కొంది. ఉక్రెయిన్ ఆక్రమిత భాగాల నుంచి రష్యా దళాలను పారదోలడానికి వీటిని వినియోగించనున్నారని అమెరికా పేర్కొంది. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కీవ్‌లో పర్యటిస్తున్న వేళ ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. ఈ ప్యాకేజీలో భాగంగా 120 ఎంఎం యురేనియం ట్యాంక్ తూటాలు ఎం1 అబ్రమ్ ట్యాంకులు, ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు, లాంగ్ రేంజ్ రాకెట్ లాంచర్లు, శతఘ్ని గుండ్లు ఇవ్వనుంది. సాయుధ వాహనాలకు ఉండే కవచాలను ఛేధించడానికి వీటిని వినియోగిస్తారు. త్వరలోనే ఉక్రెయిన్‌కు 31 ఎం1 అబ్రమ్ ట్యాంకులు అందనున్నాయి. ఇవి వినియోగించేందుకు వీలుగా ఈ తూటాలను సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. కచ్చితంగా ఎన్ని యురేనియం రౌండ్లను అందిస్తోందో మాత్రం అమెరికా వెల్లడించలేదు. ఇప్పటికే ఈ రకం తూటాలను ఇస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని రష్యా హెచ్చరించింది. గతంలో ఉక్రెయిన్‌కు ఛాలెంజర్ 2 ట్యాంకులు వినియోగించేందుకు వీలుగా బ్రిటన్ యురేనియం తూటాలను అందించింది. అమెరికా ఇవ్వటం మాత్రం ఇదే తొలిసారి. అణ్వాయుధాలు తయారు చేయడానికి యురేయినం వినియోగిస్తారు. డిప్లిటెడ్‌యురేనియం అమర్చిన తూటాను పేల్చితే ఓ బలమైన ఆయుధం వలె పనిచేస్తుంది. ఈ క్రమంలో ట్యాంకులకు అమర్చే బలమైన లోహ కవచాలను కూడా చీల్చుకుని వెళుతుంది. దీనికి తోడు అది కొన్ని వందల డిగ్రీల సెంటిగ్రేడ్ వేడిని అందుకొంటే స్వయంగా మండుతుంది. అమెరికా 1970 నుంచి వీటితో కవచ ఛేదక తూటాలను తయారు చేయడం మొదలుపెట్టింది. దీంతోపాటు ట్యాంక్ కవచాలు తయారుచేసే మిశ్రమాల్లో కూడా వాడుతోంది. ఇరాక్‌లోని 300 ప్రదేశాల్లో డియూ తూటాల అవశేషాలను గుర్తించారు. వీటిని శుభ్రం చేయడానికి అప్పట్లో కనీసం 30 మిలియన్ డాలర్లు అవుతుందని అంచనావేశారు. ఇరాక్ యుద్ధంలో అమెరికా 300 టన్నుల డిప్లిటెడ్ యురేనియం వాడినట్లు ఆరోపణలున్నాయి. ఈ దెబ్బకు ఇరాక్‌లోని ఫలూజా నగరంలో హిరోషిమా, నాగసాకీ కంటే అత్యధిక రేడియేషన్ ఉందని నిపుణులు చెబుతున్నారు.

# జాబిల్లిపైకి దూసుకెళ్లిన జపాన్ 'స్లిమ్'



**టోక్యో, సెప్టెంబరు 7:** జాబిల్లిపై తొలిసారి అడుగుపెట్టాలన్న కలను సాకారం చేసుకునేందుకు జపాన్ కీలక ప్రయోగం చేపట్టింది. పలుమార్లు వాయిదాపడిన ఈ రాకెట్ ప్రయోగం గురువారం ఉదయం విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరింది. నైరుతి జపాన్‌లోని తనెగాషియా అంతరిక్ష కేంద్రం నుంచి ఎక్స్-రే టెలిస్కోప్, లూనార్ ల్యాండర్‌ను తీసుకొని హెచ్-2ఎ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. జపాన్ అంతరిక్ష పరిశోధనా సంస్థ జెఎఎక్స్ఎ ఈ ప్రయోగాన్ని లైవ్ స్ట్రీమింగ్ చేసింది. నింగిలోకి దూసుకెళ్లిన 13 నిమిషాల తర్వాత ఎక్స్ఆర్ఐఎస్ఎం (ఎక్స్-రే ఇమేజింగ్ అండ్ స్పెక్ట్రోస్కోపి మిషన్) ఉపగ్రహాన్ని హెచ్-2ఎ రాకెట్ భూకక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టినట్లు జపాన్ అంతరిక్ష పరిశోధనా సంస్థ వెల్లడించింది. గెలాక్సీల మధ్య వేగం, ఇతర పరామితులను కనుగొనేందుకు ఈ ఉపగ్రహం ప్రయోగించారు. విశ్వ రహస్యాలను ఛేదించేందుకు, ఖగోళ వస్తువులు ఎలా ఏర్పడ్డాయో తెలుసుకునేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని జపాన్ చెబుతోంది. ఇక ఇదే ప్రయోగంల జాబిల్లి రహస్యాలను తెలుసుకునేందుకు స్లిమ్ (స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ మూన్) పేరుతో ఓ తేలికపాటి లూనార్ ల్యాండర్‌ను కూడా పంపించారు. ఈ ల్యాండర్ మూడు, నాలుగు నెలల తర్వాత చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశించనుంది. అంటే వచ్చే యేడాది జనవరి-ఫిబ్రవరిలో ఈ స్లిమ్ ల్యాండర్ జాబిల్లిపై దిగనుందని ఒక నివేదిక వెల్లడించింది. జాబిల్లి, ఇతర గ్రహాలపైకి పంపించే భవిష్యత్తు ప్రయోగాల కోసం 'పిన్‌పాయింట్ ల్యాండింగ్ టెక్నాలజీ'తో స్లిమ్‌ను అభివృద్ధి చేశారు. సాధారణంగా ల్యాండర్లు నిర్దేశించిన ప్రదేశానికి 10 కిలోమీటర్లు అటుఇటూగా దిగుతుంటాయి. కానీ నిర్దేశిత ప్రాంతానికి కేవలం 100 మీటర్లు అటుటుగా ల్యాండ్ అయ్యేట్లు దీనిని డిజైన్ చేశారు. ఇటీవలే భారత్ చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతంగా జాబిల్లిపై కాలుమోపిన విషయం విదితమే.

# అధికారం కోసం మతాల మధ్య చిచ్చు



కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, మధుయాష్కి గౌడ్

## సిఎల్పీ నేత భట్టి విక్రమార్క
## ఆర్కేపురంలో కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఓట్ల కోసం, అధికారం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతుందని కాంగ్రెస్ సిఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర నిర్వహించి ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం సరూర్‌నగర్, ఆర్కెపురం డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్, రాజీవ్‌గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని భారతీయులందరూ తారతమ్య భేదాలు లేకుండా ఉండాలని కాంగ్రెస్ ఆకాంక్షిస్తుందన్నారు.దేశాన్ని ఐక్యం చేయడమే రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సరైన న్యాయం చేస్తుందన్నారు దేశంలోని వనరులు అందరికీ అందకుండా బహుళ జాతి సంస్థలకు ముట్ట చెబుతున్నారని ఆరోపించారు.

**బహుజనులకు కాంగ్రెస్ అండ: మధుయాష్కి**

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల చెమట రక్తంతో గెలిచిన నాయకులు సొంత ప్రయోజనాల కోసం పార్టీ మారిన వారిని బొంద పెట్టాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం నిరుపేదల భూములు లాక్కుంటుందని, బహుజనులకు కాంగ్రెస్ అండగా నిలుస్తుంది అన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మోసగాడని కాంగ్రెస్ పార్టీని దగా చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మినీ తెలంగాణగా పేరు ఉన్న ఎల్బీనగర్ను డ్రగ్స్ నగర్‌గా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్లో భూకబ్జాదారుల ఆగడాలకు అంతులేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారి అవినీతి బట్టబయలు చేస్తామన్నారు. కర్ణాటక మాదిరిగానే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు.కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన ఎల్బీనగర్ మహేశ్వరం నియోజకవర్గాల ఎమ్మెల్యేలను ఈసారి ఎన్నికలలో ఓడించాలని అన్నారు. కెసిఆర్ దోపిడిని అరికట్టాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజక వర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాతనరసింహారెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, యేలేటి అమరేందర్‌రెడ్డి, కొత్త మనోహర్‌రెడ్డి, ఎనుగు జంగారెడ్డి, బంగారు బాబు, బండి మధు, పున్న గణేశ్, కాకి ఈశ్వర్, సామిడి గోపాల్‌రెడ్డి, గట్ల రవీంద్ర, నల్లెంకి ధనరాజ్‌గౌడ్, తలాటి రమేష్, బొడ్డుపల్లి మహేందర్, జ్ఞానేశ్వర్‌యాదవ్, శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సుల్లో ఇక ఉచిత వైఫై

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే స్మార్ట్ ఫోన్ ప్రయాణీకులకు సంస్థ యాజమాన్యం శుభవార్త చెప్పింది. ఇక నుండి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా వైఫే సదుపాయం కల్పిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఆర్టీసీ ఎండి సజ్జనర్ బస్సుల్లో వైఫే సదుపాయం అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. టిఎస్ఆర్టీసీ పేరుతో ఉండే వైఫేకు టిఎస్ఆర్టీసీ123 పాస్‌వర్డ్‌గా ఉంటుందని ట్విట్టర్‌లో వెల్లడించారు.

## హిందీ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో విద్యార్థిపై డిబార్ ఎత్తివేత

### హారీశ్ పరీక్షా ఫలితాలను ప్రకటించాలని హైకోర్టు తీర్పు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చిలో జరిగిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో హిందీ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో విద్యార్థి హారీష్‌ను డీబార్ చేసిన విషయం తెలిసిందే. అయితే డీబార్ అంశంపై విద్యార్థి హైకోర్టును ఆశ్రయించగా.. విద్యార్థిని పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని అప్పుడే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో విద్యార్థి పరీక్షలను రాశాడు. వరంగల్ జిల్లా కమలాపూర్ పరీక్ష కేంద్రంలో ఈ ఘటన జరిగింది. నప్రశ్నాపత్రం లీకేజీలో విద్యార్థిని బాధ్యున్ని చేస్తూ డీఈవో డీబార్ చేశారు. అనంతరం హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో హారీష్ పరీక్షలకు హాజరయ్యాడు. అయితే కేసు కోర్టులో ఉన్నందున విద్యార్థి పరీక్షలను రాసినప్పటికీ ఫలితాలను ప్రకటించకుండా విత్‌హెల్డ్‌లో పెట్టారు. దీంతో గురువారం కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. హారీష్ ఉన్న డీబార్ ఉత్తర్వులను కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. హైకోర్టు కేసును కొట్టివేస్తూ వెంటనే విద్యార్థి ఫలితాలను ప్రకటించాలని హైకోర్టు ఆదేశించింది.

## మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలి

### రాజ్యసభసభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా 21న నిర్వహించే చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ త్వరలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక పార్లమెంట్ సమూవేశాల్లో మహిళా బిల్లు పెట్టాలని ప్రతిపాదించారని అయితే ఆ బిల్లులో బిసి, ఎస్సీ, ఎస్టీ మహిళలకు సబ్‌కోటా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 21న జాతీయ బిసి మహిళా సంఘం అధ్వర్యంలో నిర్వహించే నిరసన సభను మహిళలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బిసి మహిళా సంఘం జాతీయ కన్వీనర్‌గా జి.రమాదేవికి కృష్ణయ్య నియామకపత్రం అందజేశారు.

## ఖరీఫ్‌లో 521.27 లక్షల టన్నుల బియ్యం సేకరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ప్రస్తుత ఖరీఫ్ సీజనులో దేశ వ్యాప్తంగా సాగైన వరి పంట నుండి మొత్తంగా 521.27 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించాలని భారత ఆహార సంస్థ ఎఫ్‌సిఐ ప్రాథమికంగా నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణ నుండి 50 లక్షల టన్నులను సేకరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్రంలో వానాకాలం సీజనులో సాగైన వరి ధాన్యాన్ని బియ్యం కింద మార్చి ఇవ్వనుంది. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో వరి ధాన్యం దిగుబడి పెరుగుతుందని, దీంతో 67 లక్షల టన్నులమే మేర బియ్యం సేకరించాలని రాష్ట్ర సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అయితే ఇందులో 50 లక్షల టన్నుల మేర బియ్యం తీసుకునేందుకు కేంద్రం అంగీకరించింది. మరోపక్క ఈ ఏడాది నిర్దేశించుకున్న 521.27 లక్షల టన్నుల సేకరణ లక్ష్యంలో పంజాబ్ రాష్ట్రం నుండి 122 లక్షల మెట్రిక్ టన్నులు, చత్తీస్‌గడ్ నుండి 61 లక్షల మెట్రిక్ టన్నులు, తెలంగాణ నుండి 50 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని నిర్ణయించుకుంది. అలాగే ఒడిశా నుండి 44.28 లక్షల మెట్రిక్ టన్నులు, ఉత్తరప్రదేశ్ నుండి 44 లక్షల మెట్రిక్ టన్నులు, హార్యానా నుండి 40 లక్షల మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్ నుండి 34 లక్షల మెట్రిక్ టన్నులు, బీహార్ నుండి 30 లక్షల మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్ నుండి 25 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమబెంగాల్ నుండి 24 లక్షల మెట్రిక్ టన్నులు, తమిళనాడు నుండి 15 లక్షల మెట్రిక్ టన్నుల మేర బియ్యాన్ని ఈ ఖరీఫ్ సీజనులో భారత ఆహార సంస్థ సేకరించనుంది.

**తెలంగాణ కోటా 50 లక్షల టన్నులు**

## ముదిరాజ్‌లకు సీట్లు కేటాయించని బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి : ఎమ్మెల్యే ఈటల

**హైదరాబాద్ (కంటోన్మెంట్), సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** గజ్వేల్‌లో ముదిరాజ్ ఓట్లతో గెలిచిన కేసిఆర్, మదిరాజ్ తల్లిపాలు తాగిన అని చెప్పే కెసిఆర్ ముదిరాజ్‌లకు ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వకుండా అవమానించారని, వచ్చే ఎన్నికల్లో కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెప్పి కెసిఆర్‌ను గద్దె దించేందుకు ముదిరాజ్‌లంతా ఏకం కావాలని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. గురువారం సికిందరాబాద్ జెబిఎస్ వద్ద నిర్వహించిన కోర్వి కృష్ణ స్వామి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ముదిరాజ్ జాతిని ఐక్యం చేసిన మహనీయుడు కోర్వి కృష్ణస్వామి అన్నారు. మన హక్కుల కోసం సంఘటితంగా ఉద్యమించాలన్నారు. కృష్ణస్వామి అందించిన చైతన్యంతో జాతీయ ఐక్యత, పురోగతికి కృషి చేయాలన్నారు. బలహీన వర్గాలను, ముదిరాజ్ జాతిని అవమానిస్తున్న సిఎం కెసిఆర్‌కు ఈ ఎన్నికల్లో ముదిరాజ్‌ల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

## రికార్డు స్థాయిలో పెసల ధరలు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెసలకు రికార్డు స్థాయిలో ధరలు పలుకుతున్నాయి. రాష్ట్రంలోని సూర్యాపేట్ జిల్లా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డుకు 81 మంది రైతులు 204 క్వింటాళ్ల పెసలను అమ్మకానికి తీసుకొచ్చారు. అయితే ఇక్కడి వ్యాపారులు పోటీపడి మరీ వాటిని అధిక ధరలకు కొనుగోలు చేశారు. ఈ నేపథ్యంలో క్వింటా పెసలకు 9,039 రూపాయల చొప్పున ధర పలికింది. కనిష్ట ధర 8,019 రూపాయలు, మధ్య రకం ధర 8,589 రూపాయల చొప్పున రేట్లకు కొనుగోలు చేశారు. ఇంత అత్యధికంగా రావడం ఇదే ప్రధమమని రైతులు చెబుతున్నారు. గతంలో ఎన్నడూ ఇంత ధర రాలేదని వ్యవసాయ మార్కెట్ యార్డు అధికారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దేశాన్ని విశ్వగురువుగా మార్చడమే ధ్యేయం

### బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి కె. లక్ష్మణ్
### ఇంటింటికి తిరుగుతూ మట్టి సేకరించిన నాయకులు

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** భారతదేశం కోసం అసువులు బాసిన అమరుల కోసం దేశం నలుమూలల నుంచి మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో అమృతవాటికను నిర్మించడానికి కార్యక్రమాన్ని చేపట్టామని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్ పేర్కొన్నారు. మేరామిట్టి, మేరాదేశ్ స్వతంత్ర సమరయోధుల స్మృతివనం నిర్మాణంలో భాగంగా గురువారం రాత్రి మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్లో మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జి శ్రీరాములుయాదవ్, అసెంబ్లీ కన్వీనర్ ధీరజ్‌రెడ్డి ఆధ్వర్యంలో సరస్వతి దేవాలయంలో పూజలు నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణ్ మాట్లాడుతూ దేశాన్ని అగ్రభాగాన నిలపడానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ విశ్వగురువు దిశగా దేశాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. ప్రపంచ నేతలు ప్రధాని మోడీని కొనియాడుతుంటే మన ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. దేశంలో రాష్ట్రంలో వారి కుటుంబాల కోసమే నాయకులు తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగాన్ని మారుస్తామని తమ చరిత్రను ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నాలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. దేశం కోసం ప్రాంతం కోసం పాటుపడి ప్రాణాలర్పించిన వారి చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యతను బిజెపి తీసుకొని మేరీమిట్టి మేరీదేశ్ కార్యక్రమాన్ని పల్లె, పట్టణ ప్రాంతాలలో నిర్వహిస్తుందన్నారు.

సేకరించిన మట్టిని ఢిల్లీ రాజధానికి తీసుకువెళ్లి మరో 20 సంవత్సరాలు విశ్వగురువుగా దేశాన్ని ఆదర్శంగా నిలుపుతామన్నారు. ధర్మం, దేశం పట్ల దాడులను ఎదుర్కోవడానికి కులం, మతం పేరిట జరుగుతున్న వాటిని ఎదుర్కోవటానికి దేశ ప్రజలు అప్రమత్తం కావాలన్నారు. 100 కోట్ల మంది దేశ ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే మతోన్మాదుల పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. అప్పటి నిజాం భారతదేశంలో తెలంగాణను విలీనం కావాలని కోరితే మొండికేశారని అనేకమంది పోరాటయోధుల ఫలితంగా తెలంగాణ సహకారమైందని, అనేకమంది అసువులు భాషారని వారి చరిత్రను భావితరాలకు అందించాలన్నారు.

దేశం కోసం, ప్రాంతం కోసం పోరాటం చేసిన పలువురిని ఈ సందర్భంగా భారీ గజమాలలు వేసి, శాలువాతో సత్కరించారు. డప్పు వాయిద్యాలు ఆటపాటల మధ్య వేలాదిమంది బిజెపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి, ఆర్కేపురం కార్పోరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, బాణాల ప్రవీణ్‌కుమార్, సిద్ధుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మట్టిని సేకరిస్తున్న బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి కె.లక్ష్మణ్, శ్రీరాములుయాదవ్, ధీరజ్‌రెడ్డి

## ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ అభివృద్ధి

### వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పథకానికి నిర్ణయం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు గాను వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పథకాన్ని అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ పథకంలో భాగంగా మూలధన వ్యయంలో 40 శాతం వరకూ ఆర్థిక సహాయాన్ని వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ రూపంలో బడ్జెటరీ సపోర్టుగా అందచేయనుంది. తద్వారా 4000 మెగావాట్లు పర్ అవర్‌తో కూడిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను 2030-31 నాటాకి అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు దీనికి సంబంధించి మంత్రివర్గ ఉప సంఘం సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపింది. తద్వారా బ్యాటరీ నిల్వ వ్యవస్థలకు అయ్యే వ్యయాన్ని తగ్గించడంతో పాటు, వాటి లాభదాయకతను పెంచుతుందని వెల్లడించింది.

ప్రధానంగా సౌర, పవన విద్యుత్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవడం కోసం రూపొందించిన ఈ పథకం ద్వారా వినియోగదారులకు తక్కువ ఖర్చుతో కూడిన విద్యుత్‌ను అందచేయడమే ధ్యేయమని వివరించింది. ఇందుకు 3,760 కోట్ల రూపాయల మేరకు బడ్జెటరీ సపోర్టు సహా 9,400 కోట్ల రూపాయల ప్రారంభ పెట్టుబడితో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృ చేయనున్నట్లు పేర్కొంది.

## నిషేధిత ఇ-సిగరెట్లు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

### రూ. 3 లక్షల విలువైన సరకు స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నగరంలో అక్రమంగా నిషేధిత ఇ-సిగరేట్లు విక్రయిస్తున్న ఇద్దరు విద్యార్థులను అరెస్టుచేసి వారి నుంచి 22 ఇ-సిగరేట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిని విచారించగా విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి. వాట్సాప్‌లలో ఆర్డర్‌లు పెట్టి, కొరియర్ సంస్థల ద్వారా సిగరెట్లను తెప్పించుకొని నగరంలో విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తున్నారు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని బేగంపేటకు చెందిన భారతం రాధా మాధవ్(19) శంకర్‌పల్లిలోని ఐబిఎస్ కళాశాలలో చదువుకుంటున్నాడు. మాధవ్ గతంలో ఇ-సిగరేట్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలుచేసి దాన్నే వ్యాపారంగా మల్చుకున్నాడు. కోల్‌కతాకు చెందిన దీపక్, యష్, ముంబయికి చెందిన తేజ్‌లకు వాట్సాప్‌లో ఆర్డర్‌లు పెడుతుండగా, వారు కొరియర్ సంస్థల ద్వారా మాధవ్‌కు ఇ-సిగరేట్లను పంపిస్తున్నారు. వాటిని నగరంలోని పంజాగుట్ట ఆమ్టీ కళాశాల, శంకర్‌పల్లి ఇక్ఫాయ్ కళాశాల, బాచుపల్లి మహీంద్రా కళాశాల, కొండాపూర్ సంస్కృతి కళాశాల, షేక్‌పేట అకాశ్ ఇనిస్టిట్యూట్, పటాన్‌చెరు గీతం కళాశాల విద్యార్థులతో కలిపి మొత్తం 63 మందికి విక్రయించాడు. మాధవ్ వద్ద ఇ-సిగరేట్లను కొనుగోలు చేసిన పంజాగుట్ట ఆమ్టీ బిజినెస్ స్కూల్‌కు చెందిన విద్యార్థి అచ్యుత గౌతంరాకేశ్(21) సైతం ఇ-సిగరెట్లను పలువురికి విక్రయించసాగాడు. మాధవ్ ద్వారా దీపక్, యష్, తేజలను సంప్రదించి భారీఎత్తున ఇ-సిగరేట్లను తెప్పించి నగరంలోని 71మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, విద్యార్థులకు విక్రయించాడు. ఇ-సిగరేట్ల వ్యాపారంపై విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్ఓటి మాదాపూర్ పోలీసులు, రాయదుర్గం పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మాధవ్, రాకేశ్‌లు పట్టుబడగా, వారి నుంచి 3లక్షల విలువైన 22 ఇ-సిగరేట్లను స్వాధీనం చేసుకున్నారు. వీరికి ఇ-సిగరెట్లను సరఫరా చేసిన దీపక్, యష్, తేజలు పరా రీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## అక్టోబరు 28 నుండి 30 వరకూ సంత్ నిరంకారీ 76వ వార్షికోత్సవం



**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** సంత్ నిరంకారీ మిషన్ 76వ వార్షికోత్సం అక్టోబరు 28 నుండి 30వ తేదీ వరకూ జరుగనుంది. వార్షికోత్సవ సమయాగం ఇతివృత్తం ది పీస్ ఇన్ ది ఇయర్స్ ద్వారా పూర్తవుతుందని పేర్కొంది. దేశ, విదేశాల్లోని స్పీకర్లు, పాటల రచయితలు, కవులు, ప్రముఖులు తమ అభిప్రయాలను వెల్లడించనున్నారు. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం ఒక ప్రకటనలో సార్వత్రిక సోదర భావం ప్రత్యేకత ఇందులో కన్పిస్తుందని తెలిపింది. ఈ అధ్యాత్మిక కార్యక్రమంలో సద్గురు మాతా సుదిక్ష జీ మహారాజ్ నేతృత్వంలో లక్షల మంది భక్తులు పాల్గొంటారు. దేశంతో పాటు, విదేశాల్లో సైతం ఈ పవిత్రమైన శాంతి సాధనలో పాల్గొంటారు. మాతాజీ పుణ్య దర్శనం, సద్గురు ఆశీస్తులు తీసుకుంటారని వెల్లడించింది. ఆ ఆధ్యాత్మిక సమావేశాల్లో సత్యం, ప్రేమ, దైవిక సందేశాన్ని తెలియచేయడమే ప్రధాన ఉద్దేశ్యం. ఇది ప్రపంచ వ్యాప్తంగా సమానత్వం, సామరస్యం, ప్రేమ తత్వాన్ని బోధిస్తుంది. ప్రస్తుత కాలంలో ఆధ్యాత్మిక అవగాహన ఎంతో అవసరం. ఇదే సమయంలో వివిధ కవులు, స్పీకర్లు, రచయితలు వివిధ ప్రాంతీయ భాషలు, వారి సంప్రదాయ భాషల్లో తమ సందేశాలను ఇస్తారు. 1948లో పహర్ గంజ్‌లో సంత్ నిరంకారి మిషన్ మొదటి వార్షికోత్సవం జరిగింది. సహనం, వినియం వంటి మానవ విలువల బోధనల బ్రహ్మజ్ఞానాన్ని వ్యాప్తి చేయడంలో హర్దేవ్ సింగ్ ముఖ్య పాత్ర పోషించారు. కాగా అంతర్జాతీయ స్థాయిలో సంత్ మిషన్ సుమారుగా 3,485 ప్రాంతాల్లో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా శాఖల ద్వారా ప్రజలకు ఆధ్యాత్మికంగా దారి చూపే ప్రయత్నాలు జరుగుతున్నాయని సంత్ నిరంకారీ మిషన్ వెల్లడించింది.

## ఐ సెట్ కౌన్సెలింగ్‌కు 16,716 మంది దరఖాస్తు

### నేటి నుంచి 12 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్
### 13 వరకు వెబ్‌ఆప్షన్లు.. 17న సీట్ల కేటాయింపు
### సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఐసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించి ఇప్పటి వరకు 16,716 మంది దరఖాస్తు చేసుకున్నారు. కౌన్సెలింగ్‌కు సంబంధించి ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవడం బుధవారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నెల 11 వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ ప్రకటించారు. నేటి(శుక్రవారం) నుంచి 12 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు చేపట్టనున్నారు. వెబ్ ఆప్షన్లకు నేటి(సెప్టెంబర్ 8) నుంచి 13 వరకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 17న సీట్ల కేటాయింపు చేయనున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఎంబీఏ కాలేజీలు 27 ఉండగా వాటిలో 1735 సీట్లు ఉన్నాయి. ఇక ప్రైవేటు కాలేజీలు 218 ఉండగా వాటిలో కన్వీనర్ కోటా సీట్లు 21,108 సీట్లు ఉన్నాయి. మొత్తంగా 245 కాలేజీల్లో 22,843 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. ఇక ఎంసీఏ కాలేజీలకు సంబంధించి 16 ప్రభుత్వ ఎంసీఏ కాలేజీల్లో 990 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక 31 ప్రైవేటు ఎంసీఏ కాలేజీల్లో 2052 సీట్లు కన్వీనక్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా 47 ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 3042 ఎంసీఏ సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయని అధికారులు ప్రకటించారు.

## నిర్మాణంలో ఉన్న భవనం గోడకూలి ముగ్గురు కూలీలు మృతి

- మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** భవనం ఆరవ అంతస్తులో పని చేస్తుండగా ఒక్కసారిగా గోడ కూలిపోవడంతో ముగ్గురు కూలీలు కిందపడి మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అడ్డగుట్ట సొసైటీలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అడ్డగుట్ట సర్వే నెంబర్ 176పి, 177పి, 182పిలోని 668 చదరపు గజాలలో దాసరి సంతోష్, దాసరి శ్రీరామ్ అనే వ్యక్తులు ఐదు అంతస్తుల అనుమతి తీసుకొని, అదనంగా మరో అంతస్తు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు. గురువారం ఉదయం భవనం ఐదవ అంతస్తుపై కూలీలు పనిచేస్తూ పిట్టగోడ నిర్మిస్తున్నారు. ఒక్కసారిగా పిట్టగోడ కూలిపోవడంతో అదే అంతస్తులో సెంట్రింగ్ పని చేస్తున్న కూలీలపై పడింది. గోవా కట్టెలపై పని చేస్తుండగా ప్రమాదం సంభవించి కూలడంతో పై నుండి ఐదుగురు కూలీలు కిందపడ్డారు. అందులో ముగ్గురు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికీ తీవ్రగాయాలు అవ్వటంతో, వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. కూలీలుగా పని చేస్తున్న వారంతా కూడా ఒడిసా రాష్ట్రానికి చెందిన వారని, వారిలో సాన్య వదనాయక్ (21), సామా బదనాయక్ (22), సానియా బదనాయక్ (20)లు మృతి చెందారని, బిదా బదనాయక్, బిస్రం బదనాయక్‌లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతిచెందిన వారి బంధువులకు పోలీసులు ఒడిస్సాకు ఫోన్ చేసి వివరాలు అందించినట్లు తెలిపారు. సంఘటన జరిగిన సమయంలో ఒక్కసారిగా గోడకూలిన శబ్ధం రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురైనట్లు తెలిపారు. నిర్మాణ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోక పోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



నిర్మాణంలో ఉన్న భవనం గోడ కూలిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## త్వరలో నిజామాబాద్‌కు పసుపు బోర్డు!

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** దశాబ్దాల రైతుల కల అయిన పసుపు బోర్డు నిజామాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలియవచ్చింది. వచ్చే నెలలో ఈ పసుపు బోర్డును ఏర్పాటు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి అక్టోబరు నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటన నేపథ్యంలో అదే సమయంలో పసుపు బోర్డును ప్రారంభించే అవకాశం ఉందని కేంద్ర మంత్రిత్వ శాఖ ద్వారా తెలుస్తోంది. ఈనెల 17న ప్రకటన చేయడంతో పాటు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో దీనికి సంబంధించి బిల్లు పెట్టే అవకాశం ఉందని సమాచారం. కాగా గత కొన్ని సంవత్సరాలుగా నిజామాబాద్‌లో పసుపు బోర్డు గూర్చి రైతులు పోరాటం చేస్తునే ఉన్నారు. అయితే పసుపు బోర్డు ఏర్పాటు విషయమై కేంద్రం ఇంత వరకూ అంతగా సుముఖత కనపరచ లేదు. బిజెపి ఎంపీ ధర్మపురి అర్వింద్ సైతం తాను ఎన్నికైతే పసుపు బోర్డును తీసుకొస్తానని బాండు పేపరుపై మరీ రైతులకు రాసిచ్చినా, దాన్ని ఇంతవరకూ నెరవేర్చ లేకపోయారనే అపవాదు ఉంది.

## పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేయడం..

## శతాబ్దపు అతిపెద్ద విజయం

### వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 7:** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేయడం.. ఈ శతాబ్దపు అతిపెద్ద మానవ విజయంగా వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అభివర్ణించారు. ఎన్నో అడ్డంకులు ఎదుర్కొని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను పూర్తి చేశామ న్నారు. ప్రాజెక్టు పనులు ముందుకు సాగకుండా ఎన్ని అవరోధాలు వచ్చినప్ప టికీ ఎదుర్కొని పనులు పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సొంత నిధులు రూ.25వేల కోట్లతో దశలవారీగా కేటాయించుకుని అత్యంత అద్భు తంగా ప్రాజెక్టు పూర్తి చేసుకున్నామని అన్నారు. పరాయి పాలన ఒక శాపం... స్వరిపాలన ఒక వరం... అని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించి, ఇప్పుడు పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేసుకున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దశాబ్దాల పాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను క్రమంగా పూర్తి చేసుకున్నామన్నారు. ఉమ్మడి పాలమూరు, రంగా రెడ్డి జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్టును పట్టుదలతో పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మా ణంలో భాగస్వామిని కావడం ఎంతో గొప్పగా భావిస్తున్నామని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన నార్లాపూర్ పంప్ హౌస్‌లో మోటార్లను ఈ నెల 16న ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభిం చనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగసభకు పెద్ద ఎత్తున ప్రజలు, రైతులు తరలిరావాలని మంత్రి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## బెంగాల్‌లో ఎమ్మెల్యేల జీతాలు పెంపు

### ఒక్కొక్క ఎమ్మెల్యేకు రూ.40వేల వేతనపెంపు



**కోల్‌కతా, సెప్టెంబరు 7:** పశ్చిమబెంగాల్‌లో శాసనసభ్యుల జీతాలను పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. ఒక్కొక్క ఎమ్మెల్యేకు నెలసరి 40వేల చొప్పున పెంచుతున్నట్లు వెల్లడించారు. అసెంబ్లీలోనే గురువారం ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ ప్రకటనచేసారు. అయితే ముఖ్యమంత్రి తన జీతంలో మాత్రం ఎలాంటి మార్పులుచేసుకోలేదు. కొన్నేళ్లుగా సీఎంగా ఉన్న మమత ఎలాంటి జీతమూ తీసుకోకపోవడం గమనార్హం. ఇతర రాష్ట్రాలతోపోలిస్తే పశ్చిమబెంగాల్ ఎమ్మెల్యేల జీతభత్యాలు తక్కువగా ఉండటం వల్లనే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తాజా పెంపు నిర్ణయంతో బెంగాల్ ఎమ్మెల్యేల జీతాలుప్రస్తుతం ఉన్న పదివేలననుంచి 50 వేలకు పెరుగుతాయి. మంత్రుల జీతాలు 10,900 నుంచి 50,900కి పెరుగుతాయి. కేబినెట్‌మంత్రల జీతాలు 11 వేలనుంచి రూ.51వేలకు పెరుగుతాయి. అలవెన్సులు ఇతర ప్రయోజనాలు దీనికి అదనం. అవి కలుపుకుంటే ఎమ్మెల్యేలకు ఇకపై 1.21 లక్షలు, మంత్రులకు రూ.1.50 లక్షలుచొప్పున లభిస్తాయి. కేంద్ర ప్రభ్తువ ఉద్యోగులతో సమానంగా తమకు డిఏ చెల్లింపులు చేయాలంటూ ఓవైపు రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్‌చేస్తున్నవేళ దీదీ మమత తీసుకున్న నిర్ణయంపై విపక్షాలు విమర్శలుచేస్తున్నాయి.

## ప్రతిపక్షాలకు అభివృద్ధి కనిపించడం లేదు

### బిజెపి జాతీయ అధికార ప్రతినిధి సయ్యద్ జాఫర్ ఇస్లాం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ప్రపంచం దృష్టి భారత్‌పై పడింది, కానీ ప్రతిపక్షాలకు మాత్రం దేశ అభివృద్ధి కనిపించడం లేదని బిజెపి జాతీయ అధికార ప్రతినిధి సయ్యద్ జాఫర్ ఇస్లాం అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతిష్టాత్మక జి 20 సదస్సు ఢిల్లీలో జరుగుతుందని, వివిధ దేశాల అధినేతలు, ప్రతినిధులు ఇక్కడికి వచ్చారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వివిధ దేశాల ప్రతినిధుల ముందు దేశాన్ని బదనాంచేయాలని చూస్తున్నారన్నారు. గ్లోబర్ లీడర్‌గా అవతరించిన ప్రధానమంత్రి నరేంద్రమోడిని అనవసరంగా ఆడిపోసుకుంటున్నారన్నారు. సనాతన ధర్మాన్ని కూడా అవహేళన చేస్తున్నారన్నారు. దేశంలో రకరకాల ఆచారాలు ఉన్నాయని, రకరకాల నియమ నిబంధనలున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో అన్ని మతాలను సమానంగా చూడాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలది, కానీ నేడు ప్రతిపక్షాలు ధర్మాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేస్తూ విషప్రచారం చేస్తున్నారు. భారత్ పేరుపై కూడా రాద్దాంత చేస్తున్నాయి. డెంగ్యూ, మలేరియా పేరుతో విమర్శించి సనాతన ధర్మాన్ని నాశనం చేయాలని దుర్భాషలాడుతున్నాయి. ఆ వ్యాఖ్యలు విపక్షాలు కూటమి పార్టీలు సమర్థిస్తున్నాయి. ఇటీవల మల్లిఖార్జున ఖర్గే కుమారుడు కూడా ధర్మాన్ని కించపరిచిన వారి మాటలను సమర్థించాడు. ఇలాంటి వారి వల్లే దేశ అభివృద్ధి పతనానికి దారి తీస్తుంది. బిఆర్ఎస్, అసదుద్దిన్ ఓవైసి పార్టీలకు చెందిన నేతలు స్లీపర్ సెల్స్‌లా పనిచేస్తున్నారు. ఇండియా కూటమి పార్టీలను, బిఆర్ఎస్ వత్తాసు పలుకుతందన్నారు. ఓట్ల కోసమే ఆపార్టీలు అనవసర రాద్దాంత చేస్తున్నాయన్నారు. ఆ పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందన్నారు. దేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. అందుకే ఆ పార్టీలను స్లీపర్ సెల్స్‌గా చెబుతున్నానన్నారు. కవిత లిక్కర్ స్కాం అవినీతి ఢిల్లీకి చేఇందన్నారు. లిక్కర్‌కేసులో విచారణ ఇంకా కొనసాగుతుందన్నారు. బిఆర్ఎస్, డిఎంకె నేతలు ప్రతి ప్రభుత్వ థకంలో కమిషన్ దండుకుంటున్నారన్నారు. ఉదయనిధి తల్లి సనాతన ధర్మాన్ని విశ్వసిస్తుంది. ఆయనేమో ధర్మాన్ని అవహేళన చేస్తున్నాడన్నారు. చరిత్రను ఎవరూ మరిచిపోరు, సనాతన ధర్మంపై ఆనాలోచిత వ్యాఖ్యలు తగవన్నారు.

# ఇండియా పేరు మార్చడం కాదు.. 'కూటమి'ని ఎదుర్కోగలరా?

- 'విభజించి పాలించు' విధానంతో దేశవిచ్ఛిన్నానికి బిజెపి కుట్ర
- కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ పొలిమేరల వరకు తరుముదాం
- భారత్ జోడో వార్షికోత్సవంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



భారత్ జోడో యాత్ర మొదటి వార్షికోత్సవం సందర్భంగా గురువారం నిర్వహించిన కాంగ్రెస్ భారీ ప్రదర్శనలో మాట్లాడుతున్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి. చిత్రంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, అజారుద్దీన్, అంజన్‌కుమార్‌యాదవ్, విహెచ్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఇండియా కూటమి పేరు పలకడం ఇష్టం లేకనే దేశం పేరు మారుస్తానని మోడీ అంటున్నారని చేతనైతే ఎన్నికల్లో ఇండియా కూటమిని ఎదుర్కోవాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. భారత్ జోడో యాత్ర మొదటి వార్షికోత్స వం సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ భారీ ప్రదర్శన గురువారం నిర్వహించింది. హైదరాబాద్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన కార్యక్రమం సోమాజిగూడా రాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి నక్లెస్ రోడ్ లోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు పాదయాత్రను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. మేకిన్ ఇండియా అన్న మోదీ నిరుద్యోగుల ఆత్మహత్యలు మాత్రం నిలువరించక పోగా దేశం పేరు మారుస్తాడట అని విమర్శించారు. 2014లో ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక దేశప్రజల భద్రతకు ముప్పు ఏర్పడిందని ఆయన ఆవేదన చెందారు. దేశంలో దళిత, గిరిజన, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ప్రభుత్వరంగసంస్థలను విక్రయానికి పెట్టారని దుయ్యబట్టారు. పెరిగిన ధరలు, మణిపూర్ హింసపై పార్లమెంటులో చర్చించడానికి ఆయన ముందుకు రావడంలేదని ఎద్దేవాచేశారు. కేవలం కాంగ్రెస్‌ను తిట్టడానికి ఆయన సమయం ఎక్కువగా కేటాయిస్తారని కాంగ్రెస్ ఏం చేసిందని ప్రతి సారి నిలదీసే ప్రధానమంత్రి మోది ఆయన తిరుగుతున్న ఏయిర్‌పోర్టు కట్టింది కాంగ్రెస్ అని గుర్తుంచుకోవాలని అన్నారు. నిజాం నవాబుల నుంచి తెలంగాణను విముక్తిచేసింది కాం గ్రెస్ పార్టీయే అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణకు స్వాతంత్రం కల్పించింది కాం గ్రెస్‌కాదా? మా పార్టీ నాయకుడు వల్లభబాయ్ పటేల్ కాదా అని ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ బంగ్లాదేశ్ అభివృద్ధిని లెక్కకట్టిభారత్ దేశంను బేరీజువేద్దామని ఆయన సూచించారు. విభజించు పాలించు విధానంతో దేశవిచ్ఛిన్నంకు బిజెపి కుట్ర చేస్తున్నదని ఆయన విమర్శించారు. దేశసమగ్రతను కాపాడేందుకు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను చేశారని ఆయన అన్నారు. బిఆర్ఎస్, బిజెపి కుట్ర చేసి కాంగ్రెస్ బహిరంగసభ జరగకుండా చేస్తున్నాయని ఆవేదన చెందారు. ఉప్పెనలా తరలివచ్చి హైదరాబాద్ నగరాన్ని కప్పివేద్దామని రేవంత్ పిలుపునిచ్చారు. సిడబ్ల్యుసి సమావేశాలకు పోలీసు అపాయింట్‌మెంట్ అడిగితే స్పందించడంలేదని అన్నారు. మోది, కెసిఆర్ అధికారం అడ్డుపెట్టుకొని అధికారులను భయపెడు తున్నారు. హోం మంత్రి అమిత్‌షా దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కారు ఢిల్లీకి వెళ్ళి కమలంగా మారుతుందని కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ పొలిమేరల దాకా తరమాలని ఆయన పిలుపునిచ్చారు. లక్షకోట్ల రూపాయలు దోచిన కెసిఆర్‌కు మద్దతు తెలపడమేంటని అసద్‌బాయ్ అంటూ రేవంత్ ప్రశ్నించారు. ముస్లింలకు నాలుగుశాతం రిజర్వేషన్ కల్పించినందుకా కేంగ్రెస్‌ను ఓడించుమని పిలుపునిస్తున్నావ్ అని ప్రశ్నించారు. సిడబ్ల్యుసి సమావేశం కోసం అడిగిన పరేడ్ గ్రౌండ్‌ను బిజెపి గుంజుకుంది కార్యకర్తల్లారా ఈనెల 16,17,18న జరిగే సమావేశాలను విజయవంతంచేయడానికి కృశిచేయాలని ఆయన కోరారు. ప్రదేశ్‌కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు మాట్లాడుతూ మోడీ ఎపుడు బిసిల గురించి ఆలోచించలేదని రాహూల్ బిసి అణగారిన సంక్షేమం కోసం మాట్లాడితే ఆయనను పార్లమెంట్ నుంచి పంపించారని ఆరోపించారు. పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ దేశం ఒక్కటిగా వుంచేందుకు రాహూల్ పాదయాత్ర చేశారని అన్నారు. మాణిక్‌రావ్ ఠాక్రే మాట్లాడుతూ రాహూల్ సందేశంను ప్రతిగ్రామానికి తీసుకెళ్తామని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, సిఎల్‌పి భట్టీవిక్రమార్క, వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, అజారుద్దీన్, అంజన్‌కుమార్, పొన్నాల లక్ష్మయ్య, వి.హనుమంతరావు, సునీతారావ్ ముదిరాజ్ ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరీ, మన్సూర్‌అలీ, డిసిసి అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, అనిల్‌యాదవ్, సమీర్ ఉల్లా కుసుమకుమార్, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## 17న తుక్కుగూడలో కాంగ్రెస్ భారీ బహిరంగసభ

**పది లక్షల మందిని తరలించేందుకు రాష్ట్ర నేతల సన్నాహాలు**

**సోనియా, రాహుల్, మల్లికార్జునఖర్గే పలు కీలకనేతల హాజరు**

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఈనెల 17న తుక్కు గూడలో భారీ బహిరంగసభ నిర్వహించాలని నిర్ణయించింది. సెప్టెంబర్ 16 నుంచి హైదరాబాద్ సిడబ్ల్యుసి సమావేశాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోని కాంగ్రెస్ అగ్రనాయకత్వం తెలంగాణలో మోహరించనున్నారు. తుక్కుగూడ లో జరిగే సభకు సోనియాగాంధీ, రాహూల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరవుతారు. కాంగ్రెస్ బహిరంగ సభ కోసం తొలుత పరేడ్ గ్రౌండ్‌ను ఎంచుకొంది. టిపిసిసి కార్యవర్గం డిఫిన్స్ అధికారులను గ్రౌండ్ కోసం దరఖాస్తు చేసింది. భారతీయ జనతాపార్టీ కాంగ్రెస్‌కు పోటీగా అదే రోజున హైదరాబాద్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాల వేడుక నిర్వహించేందుకు నిర్ణయించారు. తొలుత కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా వరంగల్‌లో జరుపతలపెట్టిన తెలంగాణ విమోచన ఉత్సవాలకు హాజరుకావాడనికి షెడ్యూల్ ఖరారు చేశారు. అయితే కాంగ్రెస్ పరేడ్ గ్రౌండ్ కోసం దరఖాస్తు చేసుకోవడంతో వారు వేదికను హైదరాబాద్‌కు మార్పుచేశారని ఇది రాజకీయ కుట్ర అని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

దీనితో ఎల్‌బి స్టేడియంలో బహిరంగసభ జరిపేందుకు స్థల పరిశీలన కూడా చేశారు. పరేడ్‌గ్రౌండ్‌లో అదే రోజు బిజెపి భారీబహిరంగసభ ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం అత్యంత సమీపంలో మరో సభ జరిపేందుకు అనుమతి ఇస్తుందా అని అంతా ఆసక్తితో చూశారు. కాంగ్రెస్ జాతీయ ప్రధానకార్యదర్శి కెసివేణుగోపాల్ బుధవారం హైదరాబాద్ వచ్చి ఆయన పరేడ్ గ్రౌండ్‌కు దూరంగా మరో సభాస్థలి చూడాలని స్థానిక నాయకత్వంకు తెలిపారు. టిపిసిసి అధ్యక్షడు రేవంత్‌రెడ్డి సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క ఇతర ముఖ్యనేతలతో కలిసి వేణుగోపాల్ రాత్రి పొద్దుపోయే వరకు గచ్చిబౌలి స్టేడియం, తుక్కుగూడ వంటి ఏరియాలు తిరిగి చివరకు తుక్కుగూడను బహిరంగసభగా ఫైనల్ చేశారు. ఒకే రోజు తెలంగాణ విమోచన దినోత్సవం మరోవైపు కాంగ్రెస్ సిడబ్ల్యుసి మీటింగ్ అనంతరం బహిరంగసభ ఉండటంతో సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తోంది.

ఇరుపార్టీలు తెలంగాణలోని అధికార బిఆర్ఎస్‌ను లక్ష్యంగాచేసుకుంటూనే పరస్పరం అవి కూడా జాతీయరాజకీయాల్లో నిందించు కోనున్నాయి. విమర్శలు ప్రతి విమర్శలతో తెలంగాణలో రాజకీయం సెప్టెంబర్ మూడవ వారం మరింత వేడిఎక్కనున్నది.

## ప్రధాని మోడీతో భేటీ.. సౌదీ యువరాజుతో చర్చలు

### బంగ్లా ప్రధాని షేక్ హసీనా కీలక అజెండా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** బంగ్లాదేశ్‌ప్రధాని షేక్ హసీనా జి20 కూటమి సదస్సులో పాల్గొనడంతో పాటు సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్‌ను కలిసి చర్చలుజరపాలన్న అజెండాతో మూడు రోజుల పర్యట నకు వస్తున్నారు. సదస్సులో తొలిరోజే ఆమె ప్రసంగిస్తారు. జి20 కూటమిలో ఇతర కార్యక్రమాల్లోకూడా పాల్గొంటారు. ఈ ఏడాది డిసెంబరులోనే బంగ్లాదేశ్ ఎన్నికలకు వస్తున్నందున బహుశా షేక్ హసీనాపదవీకాలంలో ఇదే చివరి పర్యటన కావచ్చు. ఇండియా బంగ్లాదేశ్ సంబంధాలు పెంపొందించుకోవడంతోపాటు ప్రధాని మోడీతో ప్రత్యేక భేటీ కూడా ఉంటుంది.

2015 జూన్‌లోనే రెండుదేశాలమధ్య సరిహద్దు ఒప్పందాన్ని పూర్తిచేసారు. ఈ ఏడాది డిసెంబరులోజరిగే ఎన్నికలు స్వేఛ్ఛగా నిష్పాక్షికంగా జరిగేలా చూడాలని హసీనాపై అగ్రరాజ్యాల ఒత్తిడి కూడా ఉంది. ఈనేపథ్యంలోనే ఆమె గల్ఫ్‌దేశం సౌదీ యువరాజుతో కలిసి జరిపే చర్చలకు అత్యంతప్రాధాన్యం ఏర్పడింది. యూరోపియన్ యూనియన్, అమెరికాలనుంచి స్వేఛ్ఛగా ఎన్నికలకు జరిగే వాతావరణం ఉండాలన్న ఒత్తిడి ఎక్కువయింది. బంగ్లాదేశ్‌ప్రధాని భారతపర్యటన సందర్భంగా ఆమెకు ప్రత్యేక ఆతిథ్యం ఇస్తోంది. ఆమెకోసం వసతి, ఇతర ప్రోటోకాల్ ఏర్పాట్లను భారత విదేశాంగశాఖ పర్యవేక్షిస్తోంది.

## మళ్లీ బొగ్గు సంక్షోభం

**కష్ట కాలంలో విద్యుత్ జెన్‌కోలు**

**మార్చి వరకూ 4 శాతం దిగుమతి తప్పనిసరి**

**నిల్వ కంటే మించి 6 మిలియన్ టన్నుల వినియోగం**

**అందుబాటులో 397 టన్నుల దేశీయ బొగ్గు**

**రాష్ట్రాల థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశాలు**

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** దేశంలో మళ్లీ బొగ్గు కొరత ఏర్పడటంతో ప్రధానంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన జెన్‌కోలకు కష్టకాలం తప్పడం లేదు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో దేశంలో ఆగస్టు నెలాఖరు నాటికి విద్యుత్ వినియోగం భారీగా పెరగడంతో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు బొగ్గును అధికంగా ఉపయోగించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. గత నెలలో రాష్ట్రాల విద్యుత్ ఉత్పత్తి సంస్థలు దేశీయ బొగ్గు వినియోగం రోజుకు 2 లక్షల టన్నులుగా ఉండటంతో వాటి నిల్వల్లో తరుగుతల చోటు చేసుకుంది. అయితే బొగ్గు నిల్వలు కనిష్ట స్థాయికి తగ్గిపోకుండా దిగుమతులతో ఈ అంతరాన్ని అధిక మించేందుకు చర్యలు చేపట్టింది. బొగ్గు నిల్వలకు, వినియోగానికి మధ్య అంతరం 6 మిలియన్ టన్నులకు మించిపోవడంతో గత్యం తరం లేని స్థితిలో విదేశీ బొగ్గు దిగుమతిని తప్పనిసరి చేసింది. ప్రస్తుతం దేశీయ బొగ్గు సరఫరా కేవలం 397 టన్నులు మాత్రమే అందుబాటులో ఉండటంతో కేంద్రం అప్రమత్తమైంది. బొగ్గు కొరతను అధికమించేందుకు 2024 మార్చి నెలాఖరు వరకూ దేశీయ బొగ్గు ఆధారిత (డిసిబి) థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు 4 శాతం మేర దిగుమతి చేసుకోవాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సోమవారం రాత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా దేశీయ బొగ్గు సరఫరా కొరత దాదాపు 404 మిలియన్ టన్నులు ఉండగా, దాన్ని దేశంలోని అన్ని జెన్‌కోలు పంచుకోవాలని తేల్చిచెప్పింది. అంతేకాకుండా దేశీ బొగ్గు సరఫరాలో కొరతను అన్ని రాష్ట్రాల జెన్‌కోలతో విద్యుత్ ఉత్పత్తి ప్రాతిపదికన పంచుకోవాలని కూడా ఆదేశించింది. విద్యుత్ డిమాండ్ ఆగస్టు నెలాఖరులో దాదాపు 200 గిగావాట్ల ఉండగా, దాని కంటే ఎక్కువగా 236.6 గిగావాట్ల గరిష్ట డిమాండ్‌ను తాకిందని విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గత నెలలో డిమాండ్ కంటే ఇది 23 శాతం ఎక్కువగా ఉందని పేర్కొంది. ఏప్రిల్ నుండి జూన్ నెలలో విద్యుత్ డిమాండ్ 7.8 శాతం పెరిగింది. గత సంవత్సరంలో ఇదే సమయానికి విద్యుత్ డిమాండ్ కేవలం 6.3 శాతం మాత్రమే ఉంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఇఎ)తో సంప్రదింపులు జరిపిన తర్వాత దేశీయ బొగ్గు ఆధారిత ప్లాంట్లలో బొగ్గు లభ్యతను వాస్తవికంగా విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో మరోసారి విదేశీ బొగ్గు దిగుమతులు తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. పారదర్శక, పోటీ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా 4 శాతం మేర బొగ్గు దిగుమతి చేసుకోవాలని రాష్ట్రాల జెన్‌కోలకు తేల్చిచెప్పింది. బొగ్గు మంత్రిత్వ శాఖ దేశీయ బొగ్గు వాటాను సరఫరా చేసే విషయంలో దేశీయ అవసరాల్లో నిర్దిష్ట శాతం మేర అందించబడుతాయని పేర్కొంది. మరోపక్క మౌలిక సమస్యల పరిష్కారంలో రైల్వేలు పురోగతిని సాధిస్తున్నప్పటికీ, బొగ్గు రవాణాకు సంబంధించి కొంత సమయం పడుతుందని గ్రిడ్ ఇండియా అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అధిక విద్యుత్ డిమాండ్‌ను కొనసాగించడం కోసం సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ దేశీయ బొగ్గు అవసరాలపై పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని భావిస్తోంది. ఇందులో భాగంగా రైల్వేల నెట్‌వర్క్‌కు సంబంధించి రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రేక్‌ల లభ్యత విషయంలో 397 టన్నుల దేశీయ బొగ్గును లోడ్ చేయడానికి, వాటిని జెన్‌కోలకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

## దేశంలో కరోనా తాజా కేసులు - 71

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 71 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,97,537కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,65,019మంది కోలుకోగా 494 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,024కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,919కి చేరగా, 80,22,154మంది వరకు కోలుకున్నారు. 1,48,558 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,228కి చేరింది. అందులో 68,35,173 మంది కోలుకున్నారు. 72,042మంది మరణించారు.



గద్దర్ కుటుంబసభ్యులుతో భీమ్‌రావు అంబేద్కర్

## గద్దర్ కుటుంబాన్ని పరామర్శించిన అంబేద్కర్ మునిమనవడు భీమ్‌రావు అంబేద్కర్

**హైదరాబాద్ (అల్వాల్), సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ప్రజా గాయకుడు స్వర్గీయ గద్దర్ కుటుంబ సభ్యులను భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ముని మనువడు భీమ్‌రావు అంబేద్కర్ పరామర్శించారు. అల్వాల్‌లోని గద్దర్ నివాసానికి గురువారం సాయంత్రం భీమ్‌రావు అంబేద్కర్ వచ్చారు. గద్దర్ సతీమణి విమల, కూతురు వెన్నెల, కుమారుడు సూర్యకిరణ్‌లను కలిసి ధైర్యంగా ఉండాలని కోరారు. మరణానికి ముందు ఉన్న ఆరోగ్య పరిస్థితులుపై ఆరా తీశారు.

ఉద్యమకారుడి ఆశయ సాధన కోసం కుటుంబ సభ్యులు కృషి చేయాలని తాను అండగా ఉంటానని తెలిపారు. అనంతరం మహాబోధి పాఠశాలోని గద్దర్ సమాధిని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ అకాడియా, చిన్న కృష్ణారెడ్డి, గొల్లపల్లి దయానంద్, స్వామి, చంద్రకాంత్, సిఎల్ యాదగిరి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు 24 గంటల విద్యుత్.. నిరూపిస్తే రాజీనామా చేస్తా!

**హోంగార్డులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది..**

**వేధింపులకు గురిచేస్తున్నారు**

**జీతాలు రాక ఆత్మహత్యాయత్నాలు**

**బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్**



గురువారం బిజెపి రాష్ట్రష పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లుగా రుజువు చేస్తే తాను రాజీనామా చేస్తానని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో హోంగార్డుల పరిస్థితి దయనీయంగా ఉందని, ఐదు నెలల నుంచి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. హోంగార్డులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, వారిని వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. జీతాలు సరిగా రాక హోంగార్డులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. రోజుకు రూ.900 రూపాయలతో జీవితాన్ని హోంగార్డులు కొనసాగించే పరిస్థితి నెలకొందన్నారు. హోగార్డులను ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు, కార్పోరేట్ స్కల్ ఫీజులతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నా సర్కారు నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులకు వేతనాలు అందడం లేదన్నారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ సరిగ్గా అందించడం లేదన్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వడం లేదన్నారు. హెల్త్ కార్డు ద్వారా ఏ ఒక్కరికి కూడా కార్పోరేట్ హాస్పిటల్‌లో వైద్యం అందడం లేదన్నారు. ఇది తెలంగాణలో పాలన తీరు అన్నారు. కేయు విద్యార్థులను వీసి పోలీసులతో దారుణంగా కొట్టించడం బాధకరం అన్నారు. విద్యార్థులను విచక్షణారహితంగా, తీవ్రంగా పోలీసులతో కొట్టించిన ఘనత విసితో పాటు కెసిఆర్ సర్కారుదే అన్నారు. విసి అనుమతి లేకుండా పోలీసులు యూనివర్సిటీలోకి ఎలా వచ్చారని? ప్రశ్నించారు. పిహెచ్‌డి అడ్మిషన్ విషయంలో మెరిట్ మాట్లాడటానికి వెళ్లిన విద్యార్థి నేతలపై పోలీసులు దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌కు కేయు విసి రమేష్ తొత్తుగా పనిచేస్తున్నారన్నారు. ఆయన ఒక ఎమ్మెల్సీ రెకమండేషన్‌తో వచ్చినట్టుఉన్నారన్నారు. సమస్యల గురించి అధ్యాపకులతో మాట్లాడి వాటిని పరిష్కరించుకునే సంస్కృతి తెలంగాణలో ఉందన్నారు. కానీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు విద్యార్థులను కొట్టడం తెలంగాణ చరిత్రలో ఇదే తొలిసారి అన్నారు. విద్యారుథలు తలుచుకుంటే సామ్రాజ్యాలే కూలిపోతాయన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవతరించడంలో కీలక పాత్ర పోషించింది విద్యార్థులే అన్నారు. రుణమాఫీ విషయంలో రైతులను ప్రభుత్వం మోసంచేస్తుందని, రూ.25వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించిన ఐదు సంవత్సరాలు గడిచినా అమలుచేయలేదన్నారు.

రైతులను రుణవిముక్తులను చేసి కొత్త లోన్‌లు ఇవ్వాలన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం భూములమ్మి ఆదాయం సమకూర్చే పనిలో ఉందన్నారు. లిక్కర్ డ్రా చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాన్నారు. చాలా మందికి లక్కి డ్రాలో మద్యం షాపులు రాలేదన్నారు. మద్యం టెండర్ల డబ్బులు వస్తే రైతులకు ఇవ్వడానికి డబ్బులు లేవన్నారు. అప్పులలో నెంబర్ వన్, భూములు అమ్ముకోవడంలో నెంబర్ వన్, ఉద్యోగులను వేధించడంలో నెంబర్ వన్ తెలంగాణానే అన్నారు.

## ఉస్తాద్ భగత్‌సింగ్ యాక్షన్ షెడ్యూల్



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్, హరీష్ శంకర్ సక్సెస్‌ఫుల్‌కాంబినేషన్‌లోవస్తున్న క్రేజీ ప్రాజెక్టు ఉస్తాద్ భగత్ సింగ్ . మాస్‌ను మెప్పించే బిగ్గెస్ట్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండనుంది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని,వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఈచిత్రం లో హీరో ఉపయోగించే ఆయుధాలన్నింటినీ రివీల్ చేస్తూ ఇటీవల దర్శకుడు హరీష్‌శంకర్ పోస్టర్‌ను షేర్ చేశారు. పవన్ కల్యాణ్ గురువారం షూట్‌లో జాయిన్ అయ్యారు.కొత్త షెడ్యూల్ యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రారంభమైంది.. ఈసందర్భంగా మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. పవన్ కల్యాణ్ ఖాకీ డ్రెస్‌లోషేడ్స్‌తో స్టైలిష్‌గా కన్పిస్తున్నారు. ఈ షెడ్యూల్ కోసం ప్రొడక్షన్ డిజైనర్ ఆనంద్ సాయి అండ్ టీమ్ మాసీవ్ సెట్‌ని రూపొందించారు.. మాస్‌పల్స్ తెలిసిన దర్శకుడు హరీష్ శంకర్ మరోసారి మాస్‌ను మెప్పించే సబ్జెక్టును ఎంచుకున్నారు. పవన్‌కల్యాణ్ ను మునుపెన్నడూ చూడని విధంగా మాస్‌అవతార్‌లో టెర్రిఫిక్ పోలీసు ఆఫీసర్‌గా ప్రజెంట్‌చేయనున్నారు. పవన్ సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

## పాన్‌ఇండియా మూవీగా 'స్వయంభూ' నెలరోజులపాటు నిఖిల్ కఠిన శిక్షణ



హీరో నిఖిల్ సిద్ధార్థ్ సినిమాల కోసం తన బెస్ట్ ఇవ్వటానికి ప్రయత్నిస్తారు. కంఫర్ట్‌జోన్‌లో కాకుండా ఛాలెంజింగ్ పాత్రలను పోషించటానికి ఇష్టపడతారు. తన తదుపరి పాన్‌ఇండియా చిత్రం 'స్వయంభూ' కోసం కఠినమైన శిక్షణను పొందనున్నారు. యుద్ధం నేపథ్యంలో ఉండే చిత్రాల కోసం ఒక నటుడు పూర్తి ప్రొఫెషనల్‌గా ఉండాలి. అన్నిరకాల పోరాట నైపుణ్యాన్ని నేర్చుకోవాలి... స్వయంభూ లో ఒక యోధునిగా కన్పించటానికి నిఖిల్ ఒక నెల రోజులపాటు కఠినమైన శిక్షణ కోసం వియత్నాం వెళ్లారు. ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్, గుర్రపుస్వారీలో శిక్షణ తీసుకుంటున్నారు. నిఖిల్ సైగాన్‌లోని కొంతమంది బిగ్గెస్ట్ స్టంట్ మాస్టర్లు, టీమ్స్, యూనిట్‌లో భాగంగా ఉండి, స్వయంభూ యాక్షన్ సీక్వెన్స్‌ల కోసం నిఖిల్‌కు శిక్షణ ఇస్తారు. అలాగే నిఖిల్‌ఫిజికల్ మేకోవర్ కూడ అవుతున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ లో ఒక లెజండరీ యోధుని గా కన్పించారు. ఇప్పటి వరకు నిఖిల్‌కు ఇదిచాలా ఛాలెంజింగ్ రోల్.. భరత్ కృష్ణమాచారి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నిఖిల్‌కు ఇది మైల్‌స్టోన్ 20వ చిత్రం ,తన కెరీర్‌లో మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ మూవీ. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ పతాకంపై భువన్,శ్రీకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

## 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్

తెలంగాణకు చెందిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జీవితాన్ని వెండితెరపై బయోపిక్‌గా ప్రభాకర్ జైనీ రూపొందిస్తున్నారు..రెండేళ్లపాటు రీసెర్చ్ చేసి అనంతరం జైనీ క్రియేషన్స్ పతాకంపై శ్రీమతి విజయలక్ష్మి జైనీ నిర్మాణంలోఈచిత్రం రూపొందుతోంది.. కాళోజీగా మూలవిరాట్, కాళోజీ



భార్యగా పద్మ, కొడుకుగా రాజ్‌కుమార్, కోడలుగా స్వప్న తదితరులునటిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుంది. .సెన్సార్‌కు వెళ్లబో తోంది.. ఈసందర్భంగా ఈచిత్రం లోని పాటలను ప్రదర్శించారు.. ప్రము ఖ నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సాయి వెంకట్‌తోపాటుయూనిట్ సభ్యులు పాల్గొన్నారు. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, ఎంతోసంకల్పంతో రాత్రిపగలు కష్టపడి ఈసినిమా తీర్చిదిద్దటం జరిగిందన్నారు. తుమ్మలపల్లి మా చిత్రాన్ని చూసి రిలీజ్ చేస్తామని చెప్పటం ఆనందం తో పాటు ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. వారికి మా ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత విజయలక్ష్మిజైనీ, సంగీత దర్శకుడు శ్రీధర్, నటుడు మూలవిరాట్ తదితరులు మాట్లాడారు.

## డిసెంబర్‌లో రానున్న 'తొలికిరణం'



తొలికిరణం చిత్రం దర్శక, నిర్మాత జె.జాన్‌బాబు పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఫిల్మ్‌నగర్‌లో జరిగిన కార్య క్రమంలో అభిమానుల సమక్షంలో ఆయన మాట్లాడారు. సెన్సార్ పూర్తిచేసుకున్న తొలికిరణం చిత్రం డిసెంబర్ 14న విడుదల కానుందని తెలిపారు. క్రిస్మస్ కానుకగా విడుదల అవుతుందని, తప్పకుండా అందరినీ మెప్పిస్తుందని అన్నారు. అలాగే ఏవిఎం ఆర్ట్స్ బ్యానర్ లో మరో ప్రేమ కథా చిత్రాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు.. వాటి వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు.ఆర్పీ పట్నాయక్ సంగీతం అందిస్తున్నారు. ఎంఆర్‌సి నాయుడు నిర్మాతగా, బి.సాయి కిరణ్‌రెడ్డి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



న్యూ ఫొటోలుక్: ప్రియాంక చోప్రా

## 'అలా నిన్ను చేరి' టైటిల్ సాంగ్

నేటితరం మెచ్చే కంటెంట్ తీసుకుని అలా నిన్ను చేరి సినిమాను పూర్తిచేస్తున్నారు. ఈసినిమాతో ఆడియెన్స్‌లో ఓ డిఫరెంట్ అనుభూతి తీసుకురావాలని టార్గెట్ పెట్టుకున్నారు. విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో తెరకెక్కుతోంది.. ఈ మూవీలో దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణ నటిస్తున్నారు. మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.



కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.. ప్రమోషన్స్ కూడ స్టార్ట్‌చేశారు. ఇందులో భాగంగా టైటిల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు.ప్రముఖ దర్శకుడు క్రిష్ చేతులమీదుగా ఈపాట ఆవిష్కరణ జరిగింది.. అనంతరం యూనిట్‌ను క్రిష్ అభినందించారు. సాంగ్ చాలా నచ్చిందని, ఆడియెన్స్‌కు టేస్ట్‌కు తగ్గట్టు అద్భుతమైన విజువల్స్ షూట్ చేసిన ఈ పాటకు మంచి స్పందన వస్తుందన్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రాన్ని మేకర్స్ రూపొందించారు. ఈచిత్రంలోని పాటను ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ రాశారు..సుభాష్ ఆనంద్ సంగీతం అందిస్తున్నారు. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపారు.

## నివేదా పేతురాజ్ క్రైమ్ థ్రిల్లర్ 'కాలా'



నివేదా పేతురాజ్, రిత్విక్ ముఖర్జీ అవినాష్ తివారీ తదితరులు నటించిన క్రైమ్‌థ్రిల్లర్ కాలా.. వెబ్ సిరీస్ డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో రాబోతోంది.. హాట్‌స్టార్ స్పెషల్స్ కాలా లాంగ్‌ఫారమ్ స్టోరీ టెల్లింగ్ లోకి టిసిరీస్ మొదటి వెంచర్‌ను సూచిస్తుంది..దీన్ని బిజోయ్ నంబియార్ రూపొం దించారు. మరియు దర్శకత్వం వహించారు. సెప్టెంబర్ 15నుంచి డిస్నీప్లస్ హాట్‌లో ప్రసారం అవుతుందని తెలిపారు.. ట్రైలర్ ఇప్పటికే ఆకట్టుకుంటుంది.. బిజోయ్ నంబియార్ మాట్లాడారు. సెప్టెంబర్ 15న విడుదల కానుందని తెలిపారు.

## రాజ్‌తరుణ్ 'తిరగబడరసామీ'

యంగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ కెఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం తిరగబడరసామీ... సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. మేకర్స్ గతంలో విడుదల చేసిన ఈ సినిమా



ఫస్ట్‌లుక్, టీజర్ పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇపుడు తిరగబడరసామీ మ్యూజికల్ జర్నీ మొదలైంది.. ఈచిత్రంలోని చాలా బాగుందే.. పాటను విడుదల చేశారు. మనసుని హత్తుకునే హార్ట్ ఫుల్ లైవ్లీ మెలోడీగా ఈ పాటను జెబి కంపోజ్ చేశారు. ఈపాటలో లీడ్‌పెయిర్ కెమిస్ట్రీ బ్యూటిఫుల్ అండ్ లవ్లీగా ఉంది. రాజ్‌తరుణ్, మాల్వీ మల్హోత్రా, మన్నారాచోప్రా తదితరులు నటిస్తున్నారు.

## సుధీర్‌బాబు త్రిపాత్రాభినయం...



నైట్రో స్టార్ సుధీర్‌బాబు క్రేజీ ప్రాజెక్టు మామా మశ్చీంద్రలో త్రిపాత్రాభిన యంతో అలరించబోతున్నారు.. యాక్టర్ ఫిల్మ్ మేకర్ హర్షవర ఓధన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని శ్రీవెంక టేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పిపై నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మించారు. ఇందులో దుర్గ, స్థూలకాయుడు, పరశురామ్-ఓల్డ్‌డాన్,డిజె ఇలా మూడు భిన్నమైన పాత్రల్లో కన్పించబో తున్నారు. గురువారం మేకర్స్ రిలీజ్ డేట్‌ను ప్రకటిం చారు.. అక్టోబర్6న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో దుర్గ-ఓల్డ్ డాన్, డిజె ఈ మూడు లుక్స్‌లో ఆకట్టుకున్నారు. ఇప్పటికే ఈచిత్రం ప్రమో షనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చిం ది. టీజర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది.. మిర్నాళిని రవి, ఈషా రెబ్బా, హీరోయిన్లుగా నటిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. తెలు గు, హిందీ భాషల్లో రూపొం దిన ఈ చిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్, సృష్టి సమర్పిస్తున్నారు.

## 'హిట్ మ్యాన్' టీజర్ రిలీజ్

గాయాలతో బాధపడుతున్న హీరో అద్దంలో తనని తాను చూసుకుని దీర్ఘంగా ఆలోచిస్తుంటాడు.. మనసులో దేవి గురించో బాధపడుతుంటాడు. కానీ దాన్ని బయటకు కన్పించనీయడు..ఏదో గుర్తుకు రావటంతో స్టైలిష్‌గా తయారై తన గదిలోకి వెళతాడు.. అక్కడున్న ఆయుధాల్లో విల్లుని ఎంపిక చేసుకుంటాడు.. వెనక్కి చూసి లక్ష్యాన్ని గురిపెట్టిచేధిస్తాడు.. ఈ లక్ష్యం ఏంటనేది తెలియాలంటే నవంబర్‌లో విడుదల కానున్న హిట్‌మ్యాన్‌ను చూడాల్సిందే అని మేకర్స్ అంటున్నారు.. 99 సినిమాస్ బ్యానర్‌పై బిష్ణు అధికారి, ఆదితి శర్మ, అంచల్ శర్మ హీరోహీరోయిన్లుగా బిష్ణు దర్శకత్వంలో దీపక్‌అధికారి నిర్మిస్తున్న స్పై థ్రిల్లర్ మూవీ హిట్ మ్యాన్.. ఈసినిమా నవంబర్‌లోరిలీజ్ కానుంది..



టీజర్‌ను ప్రముఖ నిర్మాత ఎంఎం రత్నం విడుదల చేశారు.. యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. హీరో, దర్శకుడు బిష్ణు అధికారి మాట్లాడుతూ, ఇది ఒక స్పై థ్రిల్లర్ మూవీ అన్నారు. దీనికి స్క్రిప్టు తానే రాసి డైరెక్టు చేశానని అన్నారు. విదేశాల్లో సినిమాను చిత్రీకరించినట్టు తెలిపారు. మూడు భాగాలుగా తీస్తున్నామని, చాప్టర్ 1 నవంబర్‌లో రిలీజ్ కానుందని తెలిపారు. దీనికి సంబంధించిన షూటింగ్ పూర్తయిందని తెలిపారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులుజరుగుతున్నాయన్నారు. కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నామన్నారు. తెలుగు, కన్నడ, తమిళ,మలయాళ భాషల్లోసినిమాను విడుదల చేయ టానికి ప్లాన్‌చేస్తున్నామన్నారు. త్వరలో ట్రైలర్ రిలీజ్ డేట్, చిత్రం రిలీజ్ డేట్స్‌ను ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత ఎంఎం రత్నం, దర్శకుడు సముద్ర, మంత్ర ఆనంద్, కో ప్రొడ్యూసర్ సిప్రా మిశ్రా మాట్లాడారు.

## 'రుద్రకోట' రిలీజ్‌కు రెడీ



సీనియర్ నటి జయలలిత సమర్పకులుగా వ్యవహరిస్తూ ఓ కీలకపాత్రలో నటిస్తున్న చిత్రం రుద్రం కోట.. ఏఆర్‌కె విజువల్స్ పతాకంపై రాము కోన దర్శకత్వంలోఅనిల్ ఆర్కా కండవల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిల్, విభీష, రియా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇటీవల సెన్సార్ పూర్తిచేసుకుంది.. ఈనెల 22న ఈచిత్రం స్క్రీన్ మాక్స్ పిక్చర్స్ ద్వారా వరల్డ్‌వైడ్‌గా విడుదల కానుంది.. హీరో ,నిర్మాత మాట్లాడుతూ, శ్మశాన వాటికలో పెరిగిన పెద్దైన ఓ



యువకుడి ప్రేమకథా చిత్రమన్నారు. భద్రాచలం వద్ద రుద్రంకోట అనే ఊరి నేపథ్యంలో కథ నడుస్తుందని, ఇప్పటి వరకు ఎవరూ చూపించని అంశాలుమా చిత్రంలో ఉంటాయన్నారు. అన్నివర్గాలప్రేక్షకులను ఆకుట్టుకునే రీతిలో ఉం టుందన్నారు. సీనియర్ నటి జయలలితగారు సమర్పకులుగా వ్యవహరిస్తూ ఈచిత్రంలో ఓ కీలక పాత్రలో నటించారని తెలిపారు. ఈనెల 22న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిపారు. జయలలిత, అలేఖ్య, బాచి, రమ్య తదితరులు నటిస్తున్నారు.

## 'రామన్న యూత్' ట్రైలర్

అభయ్ నవీన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన సినిమా రామన్నయూత్.. ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతోంది.. ఈచిత్రానిన ఫైరర్ ఫ్లై ఆర్ట్స్ సంస్థ నిర్మించింది.. ఈ చిత్రం ఈనెల15న విడుదలకు సిద్దమైంది..తాజాగా ట్రైలర్‌ను హీరో సిద్ధార్థ్ విడుదల చేశారు. విలేజ్



బ్యాక్‌డ్రాప్‌లో రూపొందింది.. ట్రైలర్ బాగుందని సిద్ధార్థ్ అభినందించారు..యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. కార్యక్రమంలో హీరో, దర్శకుడు అభయ్ నవీన్ తదితరులు మాట్లాడారు.



# లక్ష్మీదేవికి కాసుల మాల

**కాసును అమ్మవారి ప్రతిరూపంగా కొలవడం మనకు ఆనవాయితీ! అందులో భాగంగానే కొందరు రూపాయి నాణేల మాలని పూజలో ఉంచుతారు. లేదా అమ్మవారికి అలంకరణగా మెడలో వేస్తారు. దాన్ని సులువుగా మీరే తయారు చేసుకోవచ్చిలా..**

అమ్మవారి పటం లేదా విగ్రహానికి సరిపడా మాల తయారీకి కావాల్సినన్ని రూపాయి, అయిదు పది రూపాయల నాణేలను సేకరించాలి. వీటిని శుభ్రపరిచి, మెత్తని వస్త్రంతో తడి లేకుండా తుడిచి ఆరబెట్టాలి. బ్లవుజులకు వేసే లేసుల్లో మందంగా, అందమైన డిజైన్ ఉన్నాదాన్ని ఎంచుకోవాలి. లక్ష్మీదేవి ఫొటోకు సరిపోయేటంత కత్తిరించి పక్కన పెట్టుకోవాలి. సేకరించిన వాటిలో అన్నీ బంగారు వర్ణమున్నవే అయితే వాటితోనే చేయొచ్చు. లేకపోతే స్టీలు వాటిలో వీటిని మధ్యమధ్యలో వేసుకున్నా అందంగానే ఉంటాయి. ముందు ఒక శుభ్రమైన పొడి వస్త్రంపై నాణేలన్నింటినీ వరసగా సర్దాలి. వీటన్నింటి పైన ఓ వైపు జిగురును చుక్కల్లా పెట్టాలి. ఆపై వాటిపై లేసును అంటించుకుంటూ వెళ్లాలి. ఒకసారి చేత్తో మదువుగా అద్దితే చాలు. లేసుకు నాణేలన్నీ అంటుకుంటాయి. కాసేపు అలా వదిలేస్తే జిగురు గట్టిపడుతుంది. ప్రతి నాణేనికి మధ్యలో గంధం అద్ది, దానిపూ కుంకుమ బొట్టు పెట్టుకోవాలి. లేసు చివర్లలో రెండువైపులా ముడివేస్తే చాలు. అమ్మవారి ఫొటోకు తగిలించడానికి కాసుల మా సిద్ధమైనట్లే. అలాగే మాలకు సరిపడా ప్లాస్టర్‌ను తీసుకొని దానిపై వరుసగా నాణేలను అంటించి కూడా తయారు చేయొచ్చు. ఇలా చేసిన కాసుల మాలను లక్ష్మీదేవికి అలంకరించి చూడండి. కళకళలాడుతూ.. అమ్మవారు మన నట్టింట కూర్చున్నట్లే అనిపించడం ఖాయం. ❑

# మానవ హక్కుల కోసం పోరాటం..

**కుటుంబ పెద్దగా.. అండగా ఉండాల్సిన తండ్రే నడి వీధిలో వదిలేస్తే.. చిన్న వయసులో కుటుంబ భారాన్ని నెత్తికెత్తుకున్నారామె. తనకూ, తల్లికి పట్టిన గతి మరొక స్త్రీకి రాకూడదనుకున్నారు. సైకిల్‌పై మసాలాలు అమ్ముతూనే.. లా చదివి, మానవ హక్కుల కోసం పోరాటం మొదలు పెట్టారు. లలితా నటరాజన్. అందుకోసం జీవితాన్నే పణంగా పెట్టారామె. తాజాగా అమెరికా ప్రభుత్వం నుంచి ప్రతిష్మాతక 'ఇక్బాల్ మసీహ్' పురస్కారాన్ని అందుకున్న ఆమె అనుభవాలు తెలుపుకుందాం.**

ఎంతోమంది స్త్రీలు, పిల్లలు హక్కుల కోసం పోరాడుతున్నానంటే అందుకు స్ఫూర్తి నా జీవితమే. తమిళనాడులోని తిరుచ్చి మా సొంతూరు. మధ్య తరగతి కుటుంబం. నాన్న చేతిలో అమ్మ పడని కష్టంలేదు. ఆయన మాతో సరిగా ఉండేవాడు కాదు. నెమ్మదిగా ఇంటికి రావడం మానేశాడు. మేమెలా బతుకుతామని ఆలోచించేవాడే కాదు. నాకు ఊహ తెలిసినప్పట్నుంచి ఇవే కష్టాలు. కన్నీళ్లు. అందుకే ప్లస్‌టూ చదువుతున్నప్పుడే కుటుంబ బాధ్యత తీసుకున్నా. నేను చుట్టుపక్కల ఇళ్ల నుంచి బట్టలు తెస్తే అమ్మ వాటిని ఇస్త్రీ చేసేది. ఆమె సాంబార్, రసం, మసాలా పొడర్లను చేసిస్తే.. సైకిల్‌మీద వెళ్లి హోటళ్లకు వేసేదాన్ని. అలా దాచిన డబ్బుతో ఇంట్లోనే మెస్ పెట్టుకున్నాం. తరచి చూసే మాలాంటి వాళ్లు చాలామంది కనిపించారు. పరిస్థితులపై కోపం వచ్చినా.. పరిష్కారం అది కాదుగా అనిపించింది. అందుకే నా మనసు న్యాయవిద్య వైపు మళ్లింది.

**వాళ్లలో అమ్మ కనిపించేది....** ఓ పక్క లా చదువుతూనే.. మరోవైపు మహిళలు, పిల్లల హక్కుల కోసం పోరాడే ఎన్జీవోలతో పని చేసేదాన్ని. ఓ ఎన్జీవో ఆర్థికంగా వెన్ను తట్టడంతో పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ నుంచి మానవహక్కుల అంశంపై పిజి చేశా. బాగా చదివి బంగారు పతకం సాధించా. మహిళలపై వేధింపులు, బాలకార్మిక సమస్యలు, బాల్య వివాహాలు, పిల్లల హక్కులకు భంగంలాంటి వాటి గురించి లోతుగా ఆలోచించా. పిల్లల మనస్తత్వం, హక్కుల రక్షణపై మద్రాస్ యూనివర్సిటీలో కొన్ని డిప్లొమా కోర్సులు చేశా. మొదట్లో తిరుచ్చి, పెరంబదూరు, కరూర్, మధురై జిల్లాల ఎన్జీవోలతో పనిచేసి అక్కడి పేదలకు న్యాయసాయం అందించా. అనుభవం వచ్చాక చెన్నై వచ్చేశా. ఓ పక్క మద్రాస్ హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తూనే.. మహిళలు, పిల్లలకు అండగా ఉండేందుకు 'ట్రస్ట్ ఫర్ సోషల్ సెన్సింగ్ సంస్థను స్థాపించా. వాళ్లలో చాలామంది దగ్గర కోర్టు ఫీజుకూ డబ్బుండేది కాదు. వేధింపులు తట్టుకోలేక ఇంటిక్కూడా వెళ్లేవారు కాదు. తెలిసిన ఎన్జీవోలతో మాట్లాడి వారికి అసరా కల్పించేదాన్ని. క్వారీల్లో, మిల్లుల్లో, పరిశ్రమల్లో ఉన్న బాల కార్మికులకి విముక్తి కలిగించినప్పుడూ, మహిళలకు న్యాయం దొరికినప్పుడూ వాళ్ల ఆనందంలో నాకు అమ్మే కనిపించేది. మాకే న్యాయం జరిగిందన్నంతగా సంబరపడేదాన్ని.




**మభ్యపెట్టారు ... కానీ...** ఓ స్కూలు వ్యాన్ ప్రమాదంలో 3 ఏళ్ల పిల్లాడు చనిపోయాడు. ఆ కేసు వాదించేటప్పుడు యజమాన్యం నుంచి చాలా ఒత్తిడి ఎదురైంది. నేను లెక్క చేయలేదు. ఆ ధైర్యానికి జడ్జే మెచ్చుకున్నారు. 2006లో ఓ యాసిడ్ పరిశ్రమలో పనిచేస్తున్న 15 ఏళ్ల బాలుడు గాయపడ్డప్పుడూ.. ఇదే పరిస్థితి. యాజమాన్యం పట్టించుకోలేకపోతే ఆసుపత్రిలో చేర్పించి న్యాయ పోరాటం చేశా. కోర్టు రూ.7 లక్షల నష్టపరిహారం అందేట్టు చేసింది. ఇప్పుడతను విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నాడు. చెన్నై వచ్చినప్పుడల్లా. అక్కా నీ వల్లే నాకీ జీవితం అంటుంటాడు. ఇలా ఎంతోమంది చిన్నారులిప్పుడు చక్కగా చదువుకొనేలా చేస్తున్నాం. నా సేవల్ని గుర్తించి తమిళనాడు ప్రభుత్వం 2021లో రాష్ట్ర బాలల సంక్షేమ కమిటీలోకి తీసుకుంది. వేధింపుల కేసులు వచ్చినప్పుడు ఎలా వ్యవహరించాలి. వారికెలా న్యాయం చేయాలనే కోణంలో పోలీసులకు అధికారులకూ చట్టాల మీద అవగాహన కల్పిస్తున్నా. ఈ మధ్యే యూఎస్ ప్రభుత్వం పిల్లల హక్కుల కోసం కృషి చేసే వారికిచ్చే ప్రతిష్టాత్మక 'ఇక్బాల్ మసీహ్ అవార్డు' అందించింది. దీన్ని ప్రదానం చేస్తూ, మీరే అసలైన విజేత అంటూ చెన్నైలోని యూఎస్ కాన్సులేట్ జనరల్ జుడిత్ రవిన్ అభినందించడం సంతోషంగా అనిపించింది. ❑

# పంటినొప్పికి జామాకులు !



ఈ కాలంలో జామ కాయలు భలేగా దొరకుతాయి. ఇవి ఆరోగ్యానికి ఉపయోగపడినట్టే. వీటి ఆకులూ బోలెడు ప్రయోజనాలను ంఅదిస్తాయంటారు పోషకాహార నిపుణులు.

1. రోజూ నాలుగు జామాకులను నీళ్లల్లో మరగబెట్టి, కాస్త యాలకులపొడి, కొంచెం తేనె చేర్చి వేడివేడిగా తాగి చూడండి. మధుమేహం నియంత్రణలోకి వస్తుంది. ఇవి కార్బొహైడ్రేట్లు చక్కెరగా మారే ప్రక్రియను నియంత్రిస్తాయి. దీంతో చెడు కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఫలితంగా బరువూ తగ్గొచ్చు. ఉండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.


2. వంటి నొప్పి, చిగుళ్లలో వాపూ, పుచ్చు పళ్ల వంటి సమస్యలున్నవారు శుభ్రం చేసిన జామ ఆకులని నమలడం వల్ల ఫలితం ఉంటుంది. వీటికి ఉండే యాంటీ బ్యాక్టీరియల్, మైక్రోబియల్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లను అడ్డుకుంటాయి.

3. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు జామ చిగుళ్లను మెత్తగా నూరి కాస్త ఉప్పు, వాము వేసి రోజూ ఓ ముద్ద అన్నంలో కలిపి తినండి. విటమిన్ సి పుష్కలంగా అందుతుంది.

4. జామ ఆకుల్లో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ రసాన్ని రాసుకోవడం వల్ల రుతుక్రమ సంబంధిత నొప్పులు తగ్గుతాయి.

# పోషకాల నైవేద్యాలు..

**పూజలంటే.. ప్రసాదాలూ తప్పనిసరే. నేడు క్షీరాన్నం, పులిహోర, కుడుములు, గారెలు.. వంటివి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తాం. వీటిలో రుచే కాదు ఇంటిల్లిపాదికీ మేలు చేసే పోషకాల గని దాగుందని తెలుసా?**



**క్షీరాన్నం..** లక్ష్మీదేవికి ఇది ప్రీతిపాత్రమైనది. ఆవుపాలల్లో ఎ,డి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఉండే క్యాల్షియం ఎముకలనీ, కండరాలనీ దృఢంగా చేస్తుంది. బెల్లంలోని ఐరన్, ఫోలేట్‌లు రక్తాన్ని శుద్ధి చేయడమే కాదు. ఎర్రరక్త కణాల వృద్ధికీ తోడ్పడతాయి. ఇతర పోషకాలు ఎండార్ఫిన్లను విడుదల చేసి మానసిక ఉల్లాసాన్నిస్తాయి. దగ్గు జలుబు వంటి సీజనల్ వ్యాధులకీ చెక్ పెడతాయి.

**మినప గారెలు...** మినపప్పులో పొటాషియం, క్యాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇందులోని పీచు జీర్ణక్రియను మెరుగు పరచడమే కాదు.. ఇతర పదార్థాలు నుంచి పోషకాలను గ్రహించేలానూ చేస్తుంది. తద్వారా అనారోగ్యాల్నీ దూరంగా ఉంచుతుంది.

**శనగలు ..** ముత్తయి దువుకి వాయనంగా, అమ్మవారికి ప్రసాదంగా సమర్పిస్తాం. శరీరానికి తోడ్పడే ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, పీచుపదార్థాలు వీటిలో పుష్కలంగా ఉంటాయి. కొవ్వును తగ్గించి, బరువుని నియంత్రణలో ఉంచడానికి సాయపడతాయి. పీచు రక్తంలోని చక్కెర స్థాయిల్ని అదుపులో ఉంచుతుంది.

**కుడుములు..** ఆవిరి మీద ఉడికించే వీటిలో ఉపయోగించే కొబ్బరి, శనగపప్పు అన్నీ పోషకాలమయమే! కొబ్బరిలోని విటమిన్ ఎ,బిసి, థయమిన్‌లు అవయవాలను చురుగ్గా పని చేసేలా చేస్తాయి. మెదడు సంబంధిత వ్యాధులని, అల్జీమర్స్‌ని దరి చేరనీయవు.

**పులిహోర..** చింతపండు గుజ్జు, పసుపు, ఇంటువ వేసి పోపు వేస్తాం. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌ని తొలగిస్తాయి. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగు పరుస్తుంది. ఇంగువ లేనిదే రుచే లేదు. దీనిలోని క్యాల్షియం, ఐరన్, ఫాస్పరస్, విటమిన్ బి జీర్ణప్రక్రియను మెరుగు పరుస్తాయి. పోపుదినుసుల నుంచి శరీరానికి కావాల్సిన కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. ❑

# హడావుడి లేకుండా..



**మహిళలు ఉదయం పూట త్వరత్వరగా పనులు ముగించడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. పొయ్యి దగ్గర వేడి ఉన్న పాత్రను పట్టుకొని చేయి కాల్చుకుంటారు. నిండుగా ఉన్న సాంబారు గిన్నెను జారవిడుస్తారు. ఇలా హడా వుడిగా పనులు చేస్తే ఏదీ సవ్యంగా పూర్తికాదని, ప్రణాళికగా పూర్తిచేస్తేనే మంచిదంటున్నారు నిపుణులు.**

వంటపని, పిల్లలను స్కూల్‌కు పంపడం, ఆఫీసుకెళ్లడం వంటివన్నీ కంగారును పట్టిస్తాయి. సకాలంలో పనులు పూర్తవుతాయా లేదా అనే అనుమానం మరింత వేగంగా పరుగుపెట్టేలా చేస్తాయి. ఇదంతా మెదడుపై చెడు ప్రభావాన్ని పడేలా చేస్తుంది. మరుసటి రోజు చేయాల్సిన వంటకాల కోసం కూరగాయలు, ఆకుకూరలను వీలైతే రాత్రే కోసి ఫ్రిజ్‌లో ఉంచుకోవాలి. ఉదయం పిల్లలకు కావాల్సిన యూనిఫాం, లంచ్ బాక్సులు వంటివన్నీ ఒకచోట ఉంచితే కావాల్సినప్పుడు ఎదురుగా కనిపిస్తాయి. ముఖ్యంగా వేకువ జామున నిద్రలేస్తే మనసు ఆహ్లాదగా ఉంటుంది. ప్రశాంతంగా పనులు పూర్తిచేసుకొనే అవకాశం ఉంటుంది.

**తీసిన చోటే..** ఇంట్లో వస్తువు తీసిన చోటే ఉంచే అలవాటును ప్రతి ఒక్కరికీ నేర్పాలి. పిల్లలకు బాల్యం నుంచి దీన్ని అలవాటు చేయాలి. టూత్‌బ్రష్, పేస్టు నుంచి తువ్వాలు, దువ్వెన, పౌడర్, పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్, సూది, దారం, టివి రిమోట్, బండి తాళాలు, ఇంటి లాక్‌కు వాటికంటూ ప్రత్యేకంగా స్థానాల్ని కేటాయించాలి. వాటిని అవసరార్థం తీసినా తిరిగి యథాస్థానాల్లో ఉంచడం పెద్దవాళ్లు ముందుగా పాటిస్తే క్రమేపీ పిల్లలూ పేర్చుకుంటారు. అత్యవసరానికి వస్తువులను వెతకడంలో సమయం వృథా కాదు. హడావుడి లేకుండా అనుకున్నవన్నీ పూర్తిచేయొచ్చు.

**వంటకు..** కూరల్లో వేసే మసాలాలు, వేపుల్లలో వేసే పౌడర్లను నెలకొకసారి తయారు చేసుకొని పొడి సీసాలో భద్రపరుచుకోవచ్చు. వెల్లుల్లి పాయలను విడదీసి గాజు సీసాలో నింపి ఫ్రిజ్ డోర్‌లో ఉంచొచ్చు. అరకేసజీ చింతపండునుశుభ్రపరిచి నీటిని కలిపి చిక్కగా ఉడికించి చల్లార్చి భద్రపరిస్తే నెలకుసరిపోతుంది. ❑

## చెలిచిట్కా



కళ్ల కింద నలుపు పోవాలంటే గులాబీ నీళ్లలో నలుపు దనాన్ని తగ్గించే గుణాలున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మపు కణాలను గట్టిగా ఉంచడమే కాక, చర్మానికి నిగారింపునూ ఇస్తాయి. అందుకే రోజూ గులాబీ నీళ్ల కళ్ల చుట్టూ రాస్తూ ఉండాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తే సరిపోతుంది. ❑

# గొంతునొప్పి సమస్యకు..

**గొంతు వాపు, నొప్పికి కొన్ని ఇంటి చిట్కాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి.** వర్షాకాలం కారణంగా గొంతులో జలుబు, ఫ్లూ, నొప్పి, వాపు సాధారణం. వీటి నుండి బయట పడటం కోసం హోం రెమెడీ. తేనె, అల్లం మిశ్రమం క్రిమి, అంటు వైరస్‌తో పోరాడటం, గొంతువాపును తగ్గించడంలో అల్లం మంచి ఫలితాన్నిస్తుంది. రోగనిరోధక లక్షణాలు ఉన్న తేనె, కుంకుమ పువ్వు కఫం, గొంతులోని చికాకును కలిగించే అంశాలను తొలగిస్తుంది. తేనె పసుపుని కలిపి, దానికి తురిమిన అల్లాన్ని జోడించి, అందులో రెండు మూడు చుక్కల ఆలివ్ నూనె వేయాలి. దీనిలో ఒక పలుచని వస్త్రాని తడిపి ఛాతీపై పట్టీలా వేసుకోవాలి. రాత్రి పడుకునే ముందు ఇలా వేసుకుంటే చర్మాన్ని రక్షిస్తుంది.



గొంతువాపుకు వేడి నీటితో పుక్కిలించడం చేస్తే కూడా మంచిది. వేడి నీటిలో ఉప్పు వేసుకుని పుక్కిలించాలంటారు. ఇలా చేయడం వల్ల గొంతువాపును, గొంతులోని చికాకును తగ్గిస్తుంది. ఇది హై డ్రేటెడ్‌గా ఉండటానికి మంచి మార్గం. అందువల్ల జలుబు, దగ్గు, ఇతర ఇన్ఫెక్షన్ల సమస్యను నివారిస్తుంది. ఉప్పు కలిపిన నీటితో గార్గిలింగ్ చేస్తే గొంతునొప్పి తగ్గుతుంది. అయితే ఆ నీటిని మింగకూడదు. ములాటిని చాలా ఆయుర్వేద చికిత్సల్లో ఉపయోగి స్తారు. ఇన్ఫెక్షన్లు తగ్గించడానికి దీన్ని టీతో పాటు తీసుకోవచ్చు. ఇది వ్యాధి కలిగించే వ్యాధికారక క్రిములను నశించచేయడమే కాకుండా వాపును కూడా తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్ రోగనిరోధక శక్తిని దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది. ఆపిల్ సెడార్ వెనిగర్ ఆల్కలీన్ లక్షణాలతో రోగనిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. జలుబు, దగ్గు నుండి ఉపశమనానికి ఉపయోగించే సాంప్రదాయ ఆక్సిమెల్స్‌లో దీనిని ఉపయోగిస్తారు. దానిలోని బ్యాక్టీరియా, తాపజనక బ్యాక్టీరియా, ఆమ్ల లక్షణాలను తొలగించడం ద్వారా గొంతు వాపును తొలగిస్తుంది. ❑

# ముభావంగా ఉంటోంటే..

**చిన్నారులు ఎవరితో మాట్లాడకుండా.. ఒంటరిగా ఉంటున్నారా? స్కూలుకి వెళ్లడం నచ్చక అలా చేస్తున్నారులే! కొద్ది రోజులకు వాళ్లే సర్దుకుంటారు. అని వదిలేయొద్దు. ఇది పిల్లల మానసిక పరిస్థితిపై ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. అలా కాకుండా వారి సమస్యను తెలుసుకునే ప్రయత్నం చేయమంటున్నారు.**



సమస్యేంటి... రోజు మొత్తంలో పిల్లలు ఎక్కువ సమయం గడిపేది స్కూలులోనే! మన కంటే పిల్లలను ఎక్కువగా ఉపాధ్యాయులే గమనిస్తుంటారు. కాబట్టి, ఓసారి వారిని కలిసి తరగతిలో ఎలా ఉంటున్నారో తెలుసుకోండి. అలాగే పిల్లడినీ టీచర్లు తమతో ఎలా ఉంటున్నారు. ఎలా ప్రవర్తిస్తున్నారనేది కనుక్కోవాలి. దీన్ని తెలుసుకోవడమూ ముఖ్యమే. టీచర్ల వల్ల సమస్య అన్నాడనుకోండి వారిని నిలదీయొద్దు. మిగతా పిల్లలతోనూ ఓసారి మాట్లాడండి. స్కూలు వాతావరణాన్ని గమనించి.. ఇబ్బంది ఎక్కడో తెలుసుకొనే ప్రయత్నం చేయండి.

▸ భరోసా కల్పించండి.. సమస్య పిల్లాడివైపు ఉంటే.. తల్లిదండ్రులుగా మీ నుంచి పిల్లాడికి ఏం అవసరమో చూడండి. పాఠశాలలో ఏదైనా ఇబ్బంది అయితే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. మొత్తంగా తమ బాధ, వేదన అమ్మానాన్నలతో పంచుకోవచ్చు. సమస్య ఏదైనా వాళ్లు తోడుగా ఉంటారన్న భావన వారికి కలగాలి. ఆ భరోసాని వారికి ఇవ్వగలగాలి. అలాగని ప్రతిదానికీ వెనకేసుకొని రావొద్దు. తన తప్పు ఉంటే దాన్నీ నెమ్మదిగా వివరించాలి. ఎలా నడుచుకోఆలో చెప్పాలి. అప్పుడే బలమైన వ్యక్తిత్వం వారి సొంతమవుతుంది.

▸ ప్రవర్తన నేర్పించాలి. కొందరు పిల్లలే సహజంగా బిడియంతో ఉంటారు. వీళ్ల తీరు వల్లా మిగతావాళ్లు కలుపుకోరు. దీన్నీ మార్చాలి. మిగతావారితో కలిసేలా చూడాలి. అవసరమైతే మీరే చొరవ తీసుకొని కొన్ని రోజులు వెంట ఉంటే.. తర్వాతర్వాత వాళ్లే నలుగురిలో కలుస్తారు. ❑



# లక్ష్మీస్వరూపం

శ్రావణ శుక్రవారం లక్ష్మి అంటే ధనం, పొలం లాంటివే కాదు శుభప్రదమైన ప్రతిదీ సంపదే. పూజలూ వ్రతాలూ చేయడం, ఇల్లూ వాకిలీ చక్కబెట్టడం, ఇంటిల్లిపాదినీ ఆదరించి అక్కున చేర్చుకోవడం ద్వారా ప్రతి మహిళా ఇంటికి శుభం కలగాలనే ఆశిస్తుంది. అందుకే ఆమెను వరప్రసాదం, లక్ష్మీస్వరూపంగా చెబుతారు. ఇంటికి ఐశ్వర్యం ఇల్లాలే. ఇల్లు చక్కదిద్దడంలో, ఇంటికొచ్చిన అతితులను ఆదరించడంలో, కుటుంబ ప్రేమలో, వంశవృద్ధిలో, పిల్లలకు ప్రేమానురాగాలు పంచడంలో స్త్రీలకు స్త్రీలే సాటి. అని పెద్ద ఊరికే అనలేదు. కుటుంబ సంక్షేమంలో కుల,మతాల ప్రసక్తి లేదు. ఇల్లాలికే పెద్ద పీట. అందుకే ఇల్లాలిని జీవనజ్యోతి అంటారు. ఏదైనా సాధించగలమనే చొరవ, తెగువ, ఉత్సాహం.. లాంటివన్నీ లక్ష్మీ కటాక్షమే. ఆ సంపదలను కుటుంబానికి పంచేది ఇంటి ఇల్లాలు. అందుకే కుటుంబ హారానికి స్త్రీ సూత్రం. అన్నారు. సూత్రం లేకుంటే హారం అస్తవ్యస్తమే మరి. సీతను రాముడికి అప్పజెబుతూ జనకమహారాజు, శకుంతలనుఅత్తవారింటికి పంపుతై కణ్వమహర్షి, అభిమన్యుడితో పెళ్లి ప్రస్తావనలో ఉత్తర గురించి విరాట మహారాజు.. వారి వ్యక్తిత్వాలను ప్రశంసించారు. భీష్మక మహారాజుకు ఐదుగురు మగబిడ్డలున్నా కలగని ఆనందం రుక్మిణి పుట్టినప్పుడు ప్రదర్శించాడు. తూర్పు కొండల్లో చంద్రోదయం అయినట్లుగా మనసులో పొంగిపోయాడట. ఇలా ఆడపిల్ల పట్ల వాత్సల్యాన్ని, గౌరవాన్ని చూపిస్తూ లక్ష్మీస్వరూపంగా భావించడం అనాదిగా ఉన్నది. సంపదలు సమకూర్చేది లక్ష్మి. ఆ దేవిని ప్రసన్నం చేసుకునే పూజే వరలక్ష్మి వ్రతం. సంపదంటే ధనురాశులే కాదు. ఆపదలో ధైర్యం, కష్టాల్లో ఓర్పు, ఆవేశంలో మృదుభాషణం, నలుగురితో మాట్లాడేతీరు, కార్యసాధనలో నేర్పు కూడా. ఆయా సందర్భాల్లో అవసరమైన తెగువ, ధైర్యం, జీవితం మీద అనురక్తి కూడా సిరులే. అవి చిరకాలం నిలవాలని, సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కోరు కోవడమే దీని ఉద్దేశం.



ఆధ్యాత్మికం

# వన్డే ప్రపంచకప్‌కు మరో నాలుగు లక్షల టికెట్లు

### క్రికెట్ ఫ్యాన్స్‌కు బిసిసిఐ గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లనుమైదానంలో వీక్షించాలనుకునే ఫ్యాన్స్‌కు మలిదశలో నాలుగు లక్షల టికెట్లను విక్రయించనున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. ఫ్యాన్స్ ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్‌చేసుకునేందుకు గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రపంచకప్ టికెట్లకు డిమాండ్ ఎక్కువగా ఉందని బిసిసిఐ తన ప్రకటనలో వివరించింది. పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా మరో నాలుగు లక్షల టికెట్లను విక్రయించనున్నట్లుప్రకటించింది. బుక్‌మైషోద్వారా ఆన్‌లైన్‌లో వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌ల టికెట్లను బుక్‌చేసుకోవచ్చు. తాజాగా బిసిసిఐ విడుదలచేసిన నాలుగు లక్షల టికెట్లు ఈనెల 8వ తేదీ అంటేశుక్రవారం రాత్రినుంచి అందుబాటులో ఉంటాయి. ఇందులో అన్ని మ్యాచ్‌ల టికెట్లు కూడా ఉంటాయి. రెండోదశ టికెట్‌బుకింగ్‌మాత్రమే. ఈ ప్రక్రియ ముగిసాక మూడోదశ టికెట్ బుకింగ్‌కూడా ఉంది. అది ఎప్పుడనేది త్వరలోనే తెలియజేస్తామని బిసిసిఐ తెలిపింది. టికెట్లు కావాలనుకునేవారు వెబ్‌సైట్‌లోకి వెళ్లి కొనుగోలుచేయాలి. అయితే ఈ టికెట్ల అమ్మకం తీరుపై ఫ్యాన్స్ అసహనంతో ఉన్నారు. భారత్ పాక్ టిక్కెట్ ధరలు రూ.57 లక్షలుగా ఉందని సోషల్‌మీడియాలో ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నారు. ఈబారీ రేట్లతో మ్యాచ్ ఎలా చూస్తారని ప్రశ్నిస్తున్నారు. దీనితో మ్యాచ్‌లు నిర్వహిస్తున్నత్న రాష్ట్రాల సంఘాలతో బిసిసిఐ సమావేశం అయింది. అందువల్లనే నాలుగు లక్షల టికెట్లు అమ్మకానికి ఉంచుతున్నట్లు ప్రకటించింది. అక్టోబరు ఐదవ తేదీ వన్డే ప్రపంచకప్ ప్రారంభం అవుతుంది. న్యూజిలాండ్, ఇంగ్లండ్‌మధ్య తొలి మ్యాచ్‌జరగనుంది. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌లో భారత జట్టు తన ప్రస్థానాన్ని ప్రారంభించనుంది. అక్టోబరు 14న భారత్ పాక్‌పోరు జరగనుంది. మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్‌నవంబరు 19వ తేదీ అహ్మదాబాద్‌లోని మోడీస్టేడియంలోజరుగుతుంది.







## అల్కరాజ్ మ్యాచ్‌లోప్రేక్షకుడిగా ఎంఎస్‌ధోనీ

**న్యూయార్క్:** గ్రాండ్‌స్లామ్ టోర్నీ యుఎస్ ఓపెన్‌లో టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ సందడిచేసాడు. వరల్డ్‌నంబర్‌వన్ కార్లోస్ అల్కరాజ్ క్వార్టర్‌ఫైనల్‌మ్యాచ్‌కు ధోనీ తన స్నేహితులతోకలిసి హాజరయ్యాడు. ఓసాధారణ ప్రేక్షకుడిగా మ్యాచ్‌ను వీక్షించాడు. ఆటమధ్యలో అల్కరాజ్ కాసేపు విశ్రాంతి తీసుకుని డ్రింక్స్ తాగుతుండగా ఆతని వెనుకవైపు ప్రేక్షకుల సీట్లలోకూర్చుని ఉన్న ధోనీ తన ఫ్రెండ్స్‌తో ముచ్చటిస్తూ కనిపించాడు. కాగాగురువారం జరిగినపురుషుల క్వార్టర్‌ఫైనల్‌లో టాప్‌సీడ్ అల్కలరాజ్ 6-3, 6-2, 6-4 తేడాతో 12వ సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌ను ఓడించాడు. ఈ విజయంతో సెమీఫైనల్‌లోకి వెళ్లాడు. 2.30 గంటలపాటుజరిగిన ఈపోరులో అల్కరాజ్ ఆరంభంనుంచే ఆధిపత్యం చెలాయించాడు. గత ఏడాది యుఎస్ ఓపెన్ టైటిల్ గెలిచిన అల్కరాజ్ ఈసారి అదేజోరును కొనసాగిస్తున్నాడు. అయితే ఈసారి ఆతనికి నొవాక్ జకోవిచ్‌నుంచి గట్టిపోటీ ఎదురవుతుంది. వ్యాక్సిన్ వేయించుకోని కారణంగా గత ఏడాది నొవాక్ జకోవిచ్‌ను ఈటోర్నీ ఆడేందుకు అనుమలతించలేదు. దానితో అల్కరాజ్ ఛాంపియన్‌గా వచ్చాడు. సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్‌కూడా సెమీఫైనల్‌చేరాడు. పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో జకోవిచ్ 2.35 గంటల్లో 6-1, 6-4,6-4తో తొమ్మిదో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ అమెరికా ఆటగాడిపై గెలిచాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన దోనీ ఐపిఎల్‌మాత్రమే ఆడుతున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్ సారథిగా కొనసాగుతున్నాడు. ఐపిఎల్ 2023లో చెన్నయి సూపర్‌కింగ్స్‌ను విజేతగా నిలిపాడు. అనంతరం మోకాలికి శస్త్రచికిత్సచేయించుకుని కోలుకున్నాడు. ప్రస్తుతం తన ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో ఖాళీ సమయం ఎంజాయ్‌చేస్తున్నాడు.

## కాంస్యంతోనే టేబుల్ టెన్నిస్ టీమ్ సరి!

**ప్యాంగ్‌చియాంగ్(కొరియా):** ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల జట్టు కాంస్యంతో సరిపెట్టుకుంది. సెమీఫైనల్‌పోరులో తడబడిన భారత పురుషులజట్టు చైనీస్ తైపీ టీమ్‌చేతిలో ఓటమి పాలయింది. దీనితో మూడోస్థానానికే భారత జట్టు పరిమితం అయింది. మంచి స్టార్లు ఉన్నప్పటికీ యంగ్‌ప్లేయర్‌లకు కూడా ఈసారి టేబుల్‌టెన్నిస్ టీమ్‌లో చోటు లభించింది. దీనితో అంచనాలుకూడా పెరిగాయి. టీమ్‌లో శరత్‌కమల్, హర్మీద్‌దేశాయి, సాథియాన్ జ్ఞానశేఖరన్‌ముగ్గురూ ఓడిపోవడంతో చైనీస్ తైపీచేతిలో 3-0తో భారత జట్టు ఓటమి చవిచూసింది.

రెండు సెమీఫైనల్ మ్యాచ్‌ల్లో ఓడిన జట్లకు కాంస్య పతకాలను అందించారు. ఈమ్యాచ్‌లో కామన్‌వెల్త్‌గేమ్స్ ఛాంపియన్ శరత్‌కమల్ తొలిగేమ్ ఆడాడు. కానీచ ఐనా ప్లేయర్ చాంగ్‌చియువాన్‌చేతిలో 3-0తేడాతో శరత్ ఓడిపోయాడు. రెండోగేమ్‌లో సాథియాన్ జ్ఞానశేఖరన్‌కూడా అదే స్కోరు తేడాతో ఓడిపోయాడు. టోక్యో ఒలింపిక్స్ డబుల్స్‌లో కాంస్యం నెగ్గిన లిన్‌యూన్‌జూ ఓడించాడు. ఇక మూడో గేమ్‌లో హర్మీత్‌దేశాయి గట్టిపోటీ ఇచ్చినా కవాఓచెంగ్‌జూపై హర్మీత్ గెలవలేకపోయాడు. 3-1తేడాతో ఓటమి చెఒందాడు. చివరకు కాంస్యపతకంతోనే భారత టిటీ టీమ్ సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

## పాకిస్థాన్‌లో అపూర్వ ఆదరణ

### బిసిసిఐ చీఫ్ రోజర్ బిన్నీ



**అమృత్‌సర్:** పాకిస్తాన్‌క్రికెట్‌బోర్డు ఆహ్వానంమేరకు ఆదేశ పర్యటనలో లభిం చిన అప్యాయత, స్నేహపూర్వక ఆదరణ తమకు ఆనందం కలిగించిం దని బిసిసిఐ చీఫ్ రోజర్‌బిన్నీ అన్నాడు. రెండుదేశాలమధ్య క్రికెట్ వార ధిగా నిలుస్తుందని బిసిసిఐ ఉపాధ్య క్షుడు రాజీవ్‌శుక్లా ఆశాభావం వ్యక్తం చేసారు. పిసిబి ఆహ్వానంమేరకు ఆసి యాకప్ మ్యాచ్‌లు చూసేందుకువెళ్లిన బిన్నీ శుక్లా బుధవారం ఆటారి వాఘా సరిహద్దు ద్వారా భారత్‌కు తిరిగి వచ్చారు. ఇద్దరు బిసిసపిఐ కార్యవర్గ సభ్యులు పాక్‌లోపర్యటించడం గత 17 ఏళ్లలో ఇదే మొదటిసారి. పాక్‌లో మంచి ఆతిథ్యం లభించింది. వాళ్లు మమ్మల్ని ఎంతో బాగాచూసుకున్నారు. క్రికెట్‌మ్యాచ్‌లు చూడటం, వివిధ విషయాలు చర్చించడమే ప్రధాన అజెండా. మొత్తంగా ఇదొక మంచి పర్యటన అని రోజర్‌బిన్నీ అన్నాడు. పిసిబి మమ్మల్ని చాలాబాగాచూసుకుంది. భద్రత దుర్భేధ్యంగా ఉంది. ఏర్పాట్లుకూడా చక్కగా ఉన్నాయని శుక్లా చెప్పాడు.

ఆట







# వన్డే ప్రపంచకప్‌కు నెదర్లాండ్స్ జట్టురెడీ

**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్ 2023 టోర్నీలో బరిలోకి దిగుతున్న నెదర్లాండ్స్ జట్టును ఆదేశక్రికెట్ బోర్డుప్రకటించింది. 15 మంది సభ్యులతోకూడిన జట్టు వివరాలు విడుదలచేసింది. మరో ఇద్దరు రిజర్వుప్లేయర్లుగా ఎంపికచేసింది. ఈజట్టులో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన అనిల్‌తేజ కూడా ఎంపికయ్యాడు. జట్టును వికెట్‌కీపర్‌కమ్ బ్యాటర్ స్కాట్ ఎడ్వర్డ్స్‌డచ్ నడిపిస్తున్నాడు. జింబాబ్వే వేదికగాజరిగిన ప్రపంచకప్‌క్వాలిఫయర్స్‌లో నెదర్లాండ్స్ సంచలన విజయంతో మెగా టోర్నీకి అర్హత సాధించింది. అర్హత సాధించాలంటే స్కాట్‌లాండ్‌తో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో మంచి ప్రదర్శన చూపించిన నెదర్లాండ్స్ సంచలన విజయంతో ప్రపంచకప్ బెర్త్‌ను సొంతంచేసుకుంది. ఈమ్యాచ్‌లోనే వెస్టిండీస్‌పై సెంచరీబాది జట్టు విజయంలో కీలకపాత్రపోషించాడు. ఈ విజయంతో నెదర్లాండ్స్ అర్హత సాధించగా తొలిసారి వెస్టిండీస్ ప్రపంచకప్ బెర్త్ సాధించుకోలేకపోయింది. నెదర్లాండ్స్ తమ తొలిమ్యాచ్‌ను హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా పాకిస్థాన్‌తో ఆడుతుంది. నవంబరు 11న బెంగళూరు వేదికగా భారత్‌తో నెదర్లాండ్స్ పోటీపడుతుంది. ఇక జట్టులో స్కాట్ ఎడ్వర్డ్స్, కొలిన్ అకెర్మాన్, షరీజ్ అహ్మద్, వెస్లీ బారెసి, లోగాన్ వాన్‌బీక్,ఆర్యన్‌దత్, ఎస్ఎ ఎంజెల్స్‌ట్రచ్, ర్యాన్‌క్లెయిన్, బాస్ డి లీడే, పాల్‌వాన్ మీకెరెన్, రోలోఫ్‌వాన్‌డెర్ మెర్వే, తేజ నిడమానూరు, మాక్స్ ఓ డాడ్, విక్రమ్‌సింగ్; సాకిబ్ జుల్ఫికర్‌లు ఉన్నారు.

## టీమిండియా హెడ్‌కోచ్‌పదవిపై ఆసక్తిలేదు!

### గుజరాత్ టైటాన్స్ కోచ్ ఆశిష్ నెహ్రా






**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో కోచ్‌గా ఎంట్రీ ఇచ్చిన టీమిండియా మాజీ పేసర్ ఆశిష్‌నెహ్రాతనకు హెడ్‌కోచ్‌పదవిపై ఆశల్లేవని ప్రకటించాడు. అరంగేట్రం సీజన్‌లోనే గుజరాత్‌టైటాన్స్‌ను విన్నర్‌గా నిలిపాడు.మలిప్రయత్నంలో కూడా నెహ్రా టీమ్ రన్నరప్‌గా నిలిచింది. నెహ్రూా కోచింగ్‌నైపుణ్యానికి ఫిదా అయిన హర్భజన్‌సింగ్ వంటి మాజీలు భవిష్యత్తులో టీమిండియా కోచింగ్ బాధ్యతలు ఇస్తే బావుటుందని అన్నా రు. ఇంగ్లండ్‌క్రికెట్ బోర్డు తరహాలోనే వేర్వేరు ఫార్మాట్లకు వేర్వేరు కోచ్‌లనునియమిస్తే ప్రయోజనకరమని సూచించారు. ఈక్రమంలో టీ20 ఫార్మాట్‌లో ద్రవిడ్‌కంటే ఎక్కువ అనుభవం ఉన్న నెహ్రాను పరిమిత ఓవర్లకోచ్‌గా నియమిం చాలని భజ్జీ గతంలో సూచించాడు. ఇపుడు వన్డే వరల్డ్‌కప్ తర్వాత టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌పదవీకాలం ముగుస్తుంది. ఈక్రమంలోనే నెహ్రాపేరు తెరపైకి వచ్చింది. అయితే నెహ్రా మాత్రం తన సన్నిహితులవద్ద తాను టీమిండియా హెడ్‌కోచ్‌పదవిపై ఆసక్తిగా లేనని చెప్పాడని తెలుస్తోంది. గుజరాత్ టైటాన్స్‌తో 2025వరకూ ఉన్న ఒప్పందం కారణంగా బిసిసిఐ పదవిని నెహ్రా తిరస్కరించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే వన్డే ప్రపంచకప్ తర్వాత ద్రవిడ్ పదవీకాలం ముగుస్తుంది. అయితే కోచ్‌గా ఆయన్నే కొనసాగిస్తారా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఈలోపు నెహ్రా పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది.

## ఐఫోన్ల వాడకంపై చైనా బ్యాన్!

**చైనా, సెప్టెంబరు 7:** చైనా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులు ఐఫోన్ల వాడకంపై పలు ఆంక్షలు విధించింది. ప్రభుత్వ ఉద్యోగులు ఆఫీస్ పనుల కోసం ఐఫోన్ వాడటంపై బ్యాన్ విధించింది. ఆఫీస్ పనుల కోసం ప్రభుత్వ ఉద్యోగులెవరూ ఐఫోన్లు వాడవద్దని ఆదేశాలు జారీచేసింది. ఐఫోన్లతో పాటు ఇతర విదేశీ బ్రాండ్లను ఆఫీస్ పనుల కోసం ఉపయోగించవద్దని, అంతే కాకుండా ఆఫీసులకు కూడా తీసుకురావొద్దంటూ నిషేధం అమల్లోకి తెచ్చింది. వచ్చే వారంలో ఆపిల్ ఈవెంట్ జరగనుంది. ఈ సందర్భంగా కొత్త ఐఫోన్లను విడుదల చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో చైనా ఆంక్షలు అమల్లోకి తీసుకురావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. భద్రతాపరమైన కారణాల వల్ల చైనా ఐఫోన్లపై ఆంక్షలు విధించినట్లు చెబుతున్నారు. అయితే అమెరికాతో జరుగుతున్న





వాణిజ్య యుద్ధంలో భాగంగానే చైనా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఇటీవల చైనాకు చెందిన టిక్‌టాక్, హవాయి ఫోన్లపై అమెరికా నిషేధం విధించింది. ఈ క్రమంలోనే ఐఫోన్ల వాడకంపై చైనా ఆంక్షలు విధిస్తున్నట్లు చెబుతున్నారు. చైనాలో ఆపిల్ ఐఫోన్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఇప్పుడు ఇలాంటి ఆంక్షలు విధించడం వల్ల ఐఫోన్ల వినియోగం తగ్గే అవకాశముందని, దీనివల్ల ఆపిల్ కంపెనీకి నష్టం జరుగుతుందని అంటున్నారు. ఇప్పటివరకు చైనా నిర్ణయంపై ఇంకా ఆపిల్ కంపెనీ స్పందించలేదు. మరికొంత మంది మాత్రం స్వదేశీ బ్రాండ్స్‌ను ప్రోత్సహించేందుకు చైనా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు.

## యుఎస్ ఉత్పత్తులపై అదనపు సుంకం ఎత్తివేత..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దాదాపు అరడజను అమెరికా ఉత్పత్తులపై భారత్ అదనపు సుంకాలను ఎత్తి వేసింది. వీటిలో శెనగలు, ఉలవలు, ఆపిల్స్, వాల్ నట్స్, బాదం ఉన్నాయి. 2019లో భారత ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై అమెరికా టారిఫ్‌లను పెంచింది. దీనికి బదులుగా పలు ఉత్పత్తులపై భారత్ కూడా అదనపు సుంకాలు విధించింది. వాటిలో కొన్నింటికి తాజాగా మినహాయింపునిచ్చింది. జి20 శిఖరాగ్ర సదస్సుకు అగ్రరాజ్య అధ్యక్షుడు బైడెన్ హాజరుకానున్న విషయం విదితమే. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఈ నేపథ్యంలో భారత్ తాజా నిర్ణయానికి ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాని మోడీ జూన్‌లో అమెరికా పర్యటనకు వెళ్లిన విషయం విదితమే. ఆ సమయంలో దాదాపు ఆరు అంశాల్లో నెలకొన్న వాణిజ్య వివాదాలను పరిష్కరించుకునేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి. అందులో తాజాగా రద్దు చేసిన అదనపు సుంకాల అంశం కూడా ఉంది. మరోవైపు అమెరికా బాదం, వాల్‌నట్స్, శెనగలు, ఉలవలు, ఆపిల్స్, వైద్య పరీక్షల రీఏజెంట్లు, బోరిక్ యాసిడ్‌పై విధించిన అదనపు సుంకాలను ఎత్తివేయనున్నామని జులైలో రాజ్యసభలో కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్ తెలిపారు. దీనివల్ల భారత్‌కు ఎలాంటి నష్టం ఉండబోదని స్పష్టం చేశారు. భారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2022-23లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సరుకుల వాణిజ్యం 128.8 బిలియన్ డాలర్లకు చేరింది.



## టిసిఎస్‌తో జెఎల్ఆర్ టైఅప్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశంలోని అతి పెద్ద సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ టిసిఎస్ జాగ్వార్ ల్యాండ్ రోవర్ (జెఎల్ఆర్) డిజిటల్ యూనిట్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. జాగ్వార్ ల్యాండ్ రోవర్ టాటా మోటార్స్ అనుబంధ సంస్థ. అయితే ఆటోమేకర్‌కు వ్యూహాత్మక సాంకేతిక నిర్మాణాన్ని రూపొందించేందుకు సహాయపడడంతో తాజా డీల్ దోహదపడుతుందని కంపెనీ వెల్లడించింది. దీనికి ముందు దశాబ్దకాలంగా టిసిఎస్ జెఎల్ఆర్ మధ్య దీర్ఘకాలిక రిలేషన్ ఉంది. లగ్జరీ కార్ల తయారీ సంస్థను ఆప్టిమైజ్ చేయడంతో పాటు దాని వృద్ధి ఎజెండాను కొనసాగించడంలో ప్రస్తుత డీల్ సహాయపడుతుంది. రానున్న ఐదేళ్ల కోసం రూ.8,300 కోట్ల కొత్త భాగస్వామ్య డీల్ జరిగినట్లు టిసిఎస్ స్టాక్ ఎక్చేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. కొత్త భాగస్వామ్యంలో భాగంగా టిసిఎస్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ అండ్ మెయింటెనెన్స్, ఎంటర్‌ప్రైజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్, క్లౌడ్ మైగ్రేషన్, సైబర్ సెక్యూరిటీ, డేటా సర్వీసెస్‌లో విస్తృత శ్రేణి సేవలను అందించనుంది. ప్రధాన ఐటి కార్యకలాపాలను మార్చడానికి కొత్త సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా సరఫరాదారులతో సినర్జీలు, ఆర్థిక వ్యవస్థలను మెరుగుపరచనుంది. తాజా భాగస్వామ్యం రాబోయే ఐదేళ్లలో జెఎల్ఆర్ కోసం గణనీయమైన పొదుపులను అందిస్తూ, భవిష్యత్తులో తిరిగి పెట్టుబడి పెట్టడానికి అవసరమైన ఉచిత నగదు ప్రవాహాన్ని అన్‌లాక్ చేస్తుందని తెలిపింది.

# వాణిజ్యం

## ఐదోరోజూ లాభాలే..

**ముంబై, సెప్టెంబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా లాభాల్లోనే ముగిసాయి. దీంతో వరుసగా ఐదు రోజులుగా లాభాలను పంచుకున్నట్లయింది. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ, దేశీయ సూచీలు రాణిస్తుండడం విశేషం. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం వరకు తీవ్ర ఒడుదుడుకుల మధ్య రాణించాయి. క్రమంగా కొనుగోళ్ల అండతో ఇంట్రాడే గరిష్టాల వద్ద సూచీలు ట్రేడింగ్‌ను ముగించాయి. చివరికి సెన్సెక్స్ 385.04 పాయింట్లు లాభపడి 66,265.56 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 116 పాయింట్లు పెరిగి 19,727.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.22 వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్



మహీంద్రా, ఎస్‌బిఐ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. భారీ ఆర్డర్ లభించిన నేపథ్యంలో రెస్పాన్సివ్ ఇండస్ట్రీస్ షేర్లు గురువారం 17శాతం పెరిగాయి. చివరికి రూ.298 వద్ద నిలిచింది. కొచ్చిన షిప్‌యార్డ్ 20శాతంపెరిగి రూ.1,146వద్ద అప్పర్‌సర్క్యూట్‌కి చేరి రికార్డు గరిష్టానికి చేరింది. టైగర్ లాజిస్టిక్స్‌కు భారత్ ఎర్త్ మూవర్స్ నుంచి భారీ ఆర్డర్ లభించింది. దీంతో కంపెనీ షేరు గురువారం 8.43 శాతం పెరిగి రూ.391.05 వద్ద నిలిచింది.జమ్మూకశ్మీర్‌లో పర్యాటక, వ్యవసాయ, చిరు వ్యాపారాలు పుంజుకుంటున్న నేపథ్యంలో జెఅండ్‌కె బ్యాంకు షేరు రాణిస్తోంది. గత నెల రోజుల వ్యవధిలో ఈ షేరు 47శాతం పెరిగింది.

## మళ్లీ ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** ఆధార్ వెబ్‌సైట్‌లో డాక్యుమెంట్ వివరాలను ఉచితంగా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును విశిష్ట గుర్తించి ప్రాధికారి సంస్థ (యుఐడిఎఐ) మరోసారి పొడిగించింది. సెప్టెంబరు 14తో ఈ గడువు ముగియాల్సి ఉండగా, మరో మూడు నెలలు గడువు పొడిగించింది. అంటే 2023 డిసెంబరు 14 వరకు ఉచితంగా ఆధార్ వివరాలను అప్‌డేట్ చేసుకోవచ్చు. గడువు తర్వాత ఆధార్ డాక్యుమెంట్లను అప్‌డేట్ చేసుకోవాలంటే ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. 'ఆధార్ పోర్టల్‌లో డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌డేట్ చేసుకొనేలా ప్రజలను ప్రోత్సహించే ఉద్దేశంతో గడువు పొడిగింపు నిర్ణయం తీసుకున్నాం. సెప్టెంబరు 14తో గడువు ముగియాల్సి ఉండగా, ప్రజల సానుకూల స్పందన వస్తుండడంతో గడువు పెంపు నిర్ణయం



తీసుకున్నాం. మైఆధార్ పోర్టల్ ద్వారా 2023 డిసెంబరు 14 వరకు డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు' అని యుఐడిఎఐ ఆఫీసు మెమోరాండంలోపేర్కొంది. ఆధార్‌ను వివరాలు నమోదు చేసుకోవడంలో భాగంగా పేరు, జెండర్, పుట్టిన తేదీ, అడ్రస్ వివరాలను నిర్దేశిత గడువు వరకు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. అలానే ఆధార్ తీసుకుని 10యేళ్లు పూర్తయిన వారూ తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేసుకోవాలని యుఐడిఎఐ సూచిస్తోంది. యుఐడిఎఐ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయినప్పుడు గడచిన పదేళ్లలో ఒక్కసారి కూడా వివరాలు అప్‌డేట్ చేయని వారు దీనిని వినియోగించుకోవాలని సూచిస్తోంది. ఐడెంటీప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్ డాక్యుమెంట్లను అప్‌లోడ్‌చేయాల్సి ఉంటుంది.

## తొలిరోజే ఇన్వెస్టర్లకు రెట్టింపు రిటర్నులు

**ముంబై, సెప్టెంబరు 7:** మార్కెట్లో ప్రతిరోజూ ఐపిఒల సందడి కనిపిస్తోంది. అదే విధంగా గురువారం లిస్టింగ్ ద్వారా స్టాక్ ఎక్చేంజీల్లోకి అడుగుపెట్టిన సిపిఎస్ పేపర్స్ అద్భుతమైన లిస్టింగ్‌ను నమోదు చేసింది. కంపెనీ ఒక్కో షేరును రూ.185 రేటుకు విక్రయించగా, 148 శాతం ప్రీమియంతో ఒక్కో షేరు రూ.450 చొప్పున లిస్ట్ అయ్యాయి. దీంతో స్టాక్ ఎస్ఎంఇ కంపెనీల ప్లాట్‌ఫారమ్ అయిన ఎన్ఎస్ఇ ఎమర్జ్‌లో జాబితా చేయబడింది. సిపిఎస్ పేపర్స్ అనేది స్త్రీ, పురుషులకు షేప్‌వేర్ తయారీ వ్యాపారంలో ఉంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.11.1 కోట్లను మార్కెట్ల నుంచి సమీకరించే ఉద్దేశ్యంతో వచ్చింది. ఆగస్టు 29 నుంచి 31 వరకు తెరవబడిన ఐపిఒ పూర్తిగా తాజా ఈక్విటీలను ఇష్యూ చేసింది. ఇందులో ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ లేదు. ఇన్వెస్టర్ల నుంచి బలమైన సబ్‌స్క్రిప్షన్ పొందడంతో సూపర్ ప్రీమియం రేటుకు మార్కెట్లో జాబితా చేయబడింది. ఐపిఒ మొత్తం 253.97 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఇది రిటైల్ విభాగంలో 301.03 సార్లు,





ఇతర విభాగంలో 198.17 సార్లు దరఖాస్తులను పొందింది. ఐపిఒ ద్వారా వచ్చిన ఆదాయాన్ని కంపెనీ తన రిజిస్టర్డ్ ఆఫీసులో ఐటి సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి, ప్రస్తుత తయారీ సౌకర్యానికి అవసరమైన ప్లాంట్ అండ్ మెషినరీ అప్‌గ్రేడ్ చేయడానికి వినియోగించాలని నిర్ణయించింది. వాణిజ్య వాహన కొనుగోలు, సోలార్ ఎనర్జీ సిస్టమ్ కొనుగోలు కోసం తీసుకున్న ఖర్చులు, రుణాలను కంపెనీ పూర్తిగా లేదా పాక్షికంగా తిరిగి చెల్లింపుకు ఈ మొత్తాన్ని వినియోగించనుంది.

## ఎల్‌అండ్‌టికి సౌదీ అరామ్‌కో భారీ ఆర్డర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** అతిపెద్దఇంజినీరింగ్, నిర్మాణ సంస్థ లార్సెన్ అండ్ టూబ్రో భారీ ఆర్డర్‌ను దక్కించుకుంది. సౌదీ అరామ్‌కో భాగస్వామ్యంలో గ్యాస్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కోసం కంపెనీ ఈ ఆర్డర్‌ను అందుకున్నట్లు పలు నివేదికలు వెల్లడించాయి. ఈ ఒప్పందం విలువ 2.9 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.24 వేల కోట్లు కావడం విశేషం. దీంతో పాటు గ్యాస్ కంప్రెషన్ యూనిట్ల నిర్మాణానికి కూడా మరో ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. దీని విలువ ఒక బిలియన్ డాలర్లు అంటే రూ.8,318 కోట్లు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఎల్‌అండ్‌టి సంస్థ గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంటుతో పాటు ప్రధాన ప్రాసెస్ యూనిట్లను నిర్మించనుంది. సౌదీ అరామ్‌కో ఆ దేశంలోని తూర్పు ప్రావిన్స్‌లో 110 బిలియన్ డాలర్ల విలువైన అతిపెద్ద జఫురా గ్యాస్ ప్రాజెక్టును చేపడుతున్న విషయం విదితమే. సౌదీ సున్నా ఉద్గారాల లక్ష్యాన్ని సాధించేందుకు ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే భారత్ నుంచి ఎల్‌అండ్‌టి సంస్థ రెండు ముఖ్యమైన యూనిట్ల నిర్మాణానికి ఆర్డర్లను పొందింది. ఈ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం 2025 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అతిపెద్ద గ్యాస్ ప్రాజెక్టు కోసం ఆర్డర్ పొందిన నేపథ్యంలో ఎల్‌అండ్‌టి షేరు ధర గురువారం ట్రేడింగ్‌లో 4.29శాతం మేర పెరిగి రూ.2,847 వద్దకు చేరింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.